




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 28-9-2025 పేజీలు : 23


# హద్దు దాటితే..

# తాట తీయండి

## రౌడీ అనేవాడు క్రమశిక్షణతో ఉంటే నగరంలో.. లేనిపక్షంలో జైల్లో ఉండాలి



- రౌడీషీటర్లు హద్దుమీరితే ఉపేక్షించేది లేదు
- అరాచక శక్తుల ఆగడాలకు చెక్ పెట్టేందుకు చర్యలు తీసుకోండి
- పాత నేరస్తులు, రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలి
- నగరంలో ప్రశాంత వాతావరణం నెలకొనాలి
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదు
- ప్రజల రక్షణ కోసం మనం పూర్తి బాధ్యత వహించాలి
- క్రైం రివ్యూలో పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలు

**క్రైం బ్యూరో, మేజర్ న్యూస్ :** విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ నేరస్తులకు చెక్ పెట్టేందుకు నడుం బిగించారు.ప్రశాంత నగరమైన విశాఖలో ఇక రౌడీల ఆగడాలు చెల్లవని హెచ్చరించారు.


మిగతా 2లో

# ప్రజల ప్రాణాలతో చెలగాటం!

## బేకరీ నిర్వాహకుల తీరుపై విమర్శలు

- అక్రమ వ్యాపార లావాదేవీలు ..?
- బేకరీ వ్యర్థాల వల్ల సమస్యలు
- కలుషితమవుతున్న మంచినీరు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు
- అధికారుల తీరుపై స్థానికుల మండిపాటు

2 లో



స్వీట్లు తయారీ కేంద్రం నుంచి పొగ విరజిమ్ముతున్న దృశ్యం,




శ్రీ బాలాజీ స్వీట్స్ బేకరీ

# సంతాన లక్ష్మి అవతారం



**విశాఖపట్నం, మేజర్ న్యూస్ :** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా శనివారం కనకమహాలక్ష్మి అమ్మవారు సంతాన లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలువు పూలతో అమ్మవారిని అలంకరించారు. ధైర్యలక్ష్మి అలంకరణలో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా కనకమహాలక్ష్మి అమ్మవారు ఆదివారం విజయలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ వర్గాలు తెలిపాయి.

# టిడిపి రెడ్ బుక్.. మాది డిజిటల్ బుక్..

**మేము సిద్ధం : వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు**



2 లో

## గిరిజన సహకార సంస్థకు జాతీయ స్థాయి గుర్తింపు




అరకు వ్యాలీ కాఫీకి, "ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్" విభాగంలో చేంజ్ మేకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు - లభించింది. కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని జీసీసీ వైస్ చైర్మన్ కల్పన కుమారి స్వీకరించారు.

6 లో

# హద్దు దాటితే తాట తీయండి

**(మొదటిపేజీ తరువాయి)** చట్టాన్ని ఎవరైనా చేతిలోకి తీసుకుంటే వారి తాట తీస్తామని పేర్కొన్నారు. విశాఖలో రోజురోజుకు పెరుగుతున్న క్రైమ్ రేటు పై ఆయన దృష్టి సారించారు. నేరాల నియంత్రణకు గట్టిగా కృషి చేయాలంటూ పోలీస్ అధికారులందరికీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.తాను సిపిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక అధికారిగా ఎన్నో సవాళ్లను ఆయన ఎదుర్కొన్నారు. ఉన్నత అధికారులు అలాగే రాజకీయ నేతలు ఒత్తిళ్లు ఎన్ని ఉన్నప్పటికీ కూడా విశాఖ పోలీసు శాఖలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. ఉత్తమ అధికారిగా అందరిచే ప్రశంసించబడ్డారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత ముందస్తుగా పోలీసు శాఖలో ప్రక్షాళన చేపట్టారు.వరుసగా పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ పోలీసు అధికారులకు నిద్ర లేకుండా చేశారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే వారిపై అలాగే అవినీతి అక్రమాలు పాల్పడేవారిపై శాఖా పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.పోలీస్ కమిషనర్ గా తన దూకుడు పెంచుతూ అటు నేరాల నియంత్రణకు కూడా గట్టి చర్యలు చేపట్టారు. విద్యా ఉపాధి కోసం ఇతర జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి విశాఖ నగరానికి భారీగా వలసలు పెరగడంతో ఇక్కడ క్రైమ్ రేట్ కూడా అంతకందుకు పెరుగుతూ వస్తూ ఉంది. ఇలా వలస వచ్చిన వారిలో కొంతమంది నేరస్తులు కూడా ఉన్నారు.వీరిలో కొందరు అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులు కూడా ఉన్నారు.వీరు స్థానిక నేరస్తులతో చేతులు కలిపి పలు నేరాలకు పాల్పడుతున్నారు. దారి దోపిడీలు, షాపుల లూటీ, ఇళ్ల దొంగతనాలు, వరుస నేరాలు పాల్పడుతున్న రౌడీ గ్యాంగులు అలాగే సైబర్ నేరస్తులు చేస్తున్న అరాచకాలు తిరిగిపోయాయి.పోలీసులు నిఘా పెట్టి కొందరు నేరస్తులను అదుపులోకి తీసుకుని వారిని జైల్లోకి పంపి స్తున్న సరే వారు బెయిల్ నుంచి బయటికి వచ్చిన తర్వాత మళ్లీ అవే నేరాలకు పాల్పడుతున్నారు.ఇందులో మైనర్లు చాలా మంది ఉన్నారు. డ్రగ్స్ అలాగే గంజాయి సేవిస్తూ ఆ మత్తులో పలు అరాచకాలకు పాల్పడుతున్నారు.పోలీసులు అంటే భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. అరెస్టు చేసిన సరే తిరిగి మళ్లీ తాము బయటకు వస్తామని



వారిలో బలంగా ఉండటంతో వరుస నేరాలు చేస్తున్నారు. సిపి ఐతే మాత్రం వరుసగా జరుగుతున్న నేరాలపై దృష్టి సారించారు. నేరస్తులకు చెక్ పెట్టేందుకు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు. హద్దు దాటినవారిని క్షమించకుండా కట కటాల వెనక్కి పంపిస్తున్నారు.ప్రజల భద్రతే ముఖ్యమైన భావించి సిపి తీసుకుంటున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి.ఒక పోలీస్ అధికారిగా మాత్రమే కాకుండా, సమాజం పట్ల బాధ్యతగల వ్యక్తిగా అలాగే మానవత్వం గల మనిషిగా, సేవా గుణము గల ఆదర్శ వ్యక్తిగా ముందుకు వెళుతూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. విశాఖ పోలీస్ శాఖలో తాను తీసుకొచ్చిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడంతో రెట్టించిన ఉత్సాహంతో ఆయన మరింత బాధ్యతతో పనిచేస్తూ వస్తున్నారు.అటు పోలీసులకు సంక్షేమం కోసం ఆలోచిస్తూ వారి కుటుంబాలకు మంచి జరగాలని ఆకాంక్షిస్తూ ఆ కుటుంబాలకు తాను ఎప్పుడూ అండగా ఉంటూ పోలీసులకు కూడా ఇష్టమైన అధికారిగా మారారు.అయితే విధులలో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ఎవరిని వదిలి పెట్టడం లేదు. ఎటువంటి అధికార అయినా సరే వారిపై చర్యలు తీసుకుంటు న్నారు. అదే విధంగా మరో పక్క నగరంలో వరుస నేరాలకు పాల్పడుతున్న చీడపురుగులను ఏరి వేయడా నికి సిద్ధమయ్యారు. ఈ విష యంలో రౌడీషీటర్ల అరాచకాలపై పోలీసు అధికారులకు క్లాస్ తీసుకున్నారు కూడా.క్రైం రివ్యూలో ఏసీపీ,సీఐలకు ఇందుకు సంబం ధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిత్యం నగరంలో కొట్లాటలు, తగాదాలు, హత్యాయత్నాలు పై ఫోకస్ పెట్టాలని సిపి పోలీసు అధికారులకు సూచించారు. రౌడీలు, రౌడీషీటర్లు క్రమశిక్షణతో ఉంటే నగరంలో ఉండాలి, హద్దుమీరితే జైల్లో ఉండాలి అంటూ స్పష్టం చేశారు.రోడ్లపై రౌడీ గ్యాంగ్‌లు హల్చల్ చేస్తే తాటతీయాలని గట్టిగా చెప్పారు. ప్రతి ఆదివారం రౌడీషీటర్ కౌన్సెలింగ్ రావాలసిందేనని తెలిపారు.వింటే మర్యాదగా మాట్లాడండి వినకపోతే పోలీసు మర్యాద చేయండని పోలీస్ అధికారులకు సూచిం చారు. ఇకపై రౌడీ షీటర్లు రాజకీయ నాయకుల రికామాండేషన్ లు అనుసరించే పని లేదని స్పష్టం చేశారు. నగరం విడిచి వెళ్లిన రౌడీషీటర్ల పై నిత్యం నగరంలో నిఘా పెట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. 16 ఏళ్ళు నిండాని వాడు రౌడీ గ్యాంగ్లో చేరి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. వారం గడువు లో రౌడీ షీటర్ అనేవాడు నగరంలో ఉండడానికి వీలు లేదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నగరంలో జరుగుతున్న వరుస నేర ఘటన ల పై ఆయన సీరియస్ అయ్యారు. అసాంఘిక శక్తులపై ప్రతి స్టేషన్ అధికారులు ఉక్కుపాదం మోపాలని సూచించారు. ఈసారి నేరం జరిగిన,రౌడీషీటర్ పేరు వినిపించిన ఎంతటివారైనా సస్పెన్షన్ వేటు తప్పదని చెప్పారు. అధికారుల్లో తీరు మారాలని, ప్రజలకు మనం ఉన్నామనే ధైర్యం ఎప్పుడు ఉండాలని తెలిపారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులు వెంటనే అయ్యేలా చూడాలని చెప్పారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు నిత్యం రోడ్ల పై విజిబులిటీ పోలీసింగ్ ప్రజల్లో కనిపించాలన్నారు. అవినీతి వద్దు ప్రజా సేవే

# ర్యాగింగ్, గంజాయి వద్దు .. చదివే ముద్దు

**● ఆంధ్రా మెడికల్ కళాశాలలో సీఐ జీడీ బాబు ఆధ్వర్యంలో యాంటీ - ర్యాగింగ్ అవగాహన సదస్సు ● 400 మంది విద్యార్థులతో ముఖాముఖి**
**● సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో విద్యార్థుల్లో పెరుగుతున్న అవగాహన**

**క్రైం బ్యూరో, మేజర్ న్యూస్ :** విశాఖ నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు శనివారం ఆంధ్ర మెడికల్ కాలేజ్ (ఏఎంసి)లో మెడికల్ స్టూడెంట్స్‌కు యాంటీ–ర్యాగింగ్ అవగాహన మరియు మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వన్ టౌన్ సీఐ జీడి బాబు ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ జీడి బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందుకు సాగుతూ మంచి భవిష్యత్తు సాధించాలన్నారు.ఎవరూ ర్యాగింగ్ వంటి అనుచిత చర్యలకు పాల్పడకూడదని,"ర్యాగింగ్ వద్దు – చదివే ముద్దు", "గంజాయి వద్దు – చదివే శ్రద్ధ" అనే నినాదాలతో విద్యార్థులకు ప్రోత్సహించారు. మత్తు పదార్థా లకు పూర్తిగా దూరంగా ఉండి, తల్లిదండ్రుల ఆశయాలను గౌరవిస్తూ సద్వ్యవహారంతో చదువుకోవాలని ఆయన సూచించారు. చదువుకునే ప్రతి విద్యార్థి దేశం గర్వపడే విధంగా ఏదైనా సాధించాలని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని మనం





నిరూపించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్ర మంలో సుమారు 400 మంది మెడికల్ విద్యార్థులు పాల్గొనగా, అనా టమీ విభాగం హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ కిషోర్, ఇతర అధ్యాపకులు హాజరై విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు.

**ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షలతో పాటు భవిష్యత్ శూన్యం: సీఐ జీడీ బాబు**

ర్యాగింగ్ పాల్పడితే ఎలాంటి శిక్షలు పడతాయో విద్యార్థులకు సీఐ జీడీబాబు తెలియజేశారు. ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షలు రూ.2.50 లక్షల వరకు జరిమానా విధిస్తారన్నారు. ర్యాగింగ్ చర్య తీవ్రతను బట్టి ఆరు నెలల నుంచి జీవితఖైదు వరకు కఠిన కారాగార శిక్ష ఉంటుందనీ, ర్యాగింగ్ పాల్పడిన సంబంధిత విద్యార్థి అడ్మిషన్ రద్దు చేసి కళాశాల నుంచి బహిష్కరిస్తారని తెలిపారు. రావలసిన ఉపకార వేతనా లను నిలిపివేస్తారనీ, మరే ఇతర కళాశాలలో చేరే అవకాశం ఉండదని వెల్లడించారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తారనీ, ఒక్క చిన్న తప్పుతో మీ భవిష్యత్తు అంధకారం మారుతుందని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

**● అక్రమ వ్యాపార లావాదేవీలు ..? ● శ్రీ బాలాజీ బేకరీ వ్యర్థాల వల్ల సమస్యలు ● కలుషితమవుతున్న మంచినీరు ● ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు ● అధికారుల తీరుపై స్థానికుల మండిపాటు**

**విశాఖసిటీ, మేజర్ న్యూస్ :** ధనార్జనే ధ్యేయంగా ఓ బేకరీ యజమాన్యం చేపడుతున్న చర్యల వల్ల ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బేకరీ కలుషిత వ్యర్థాల వలన స్థానికులు అనారోగ్యం బారిన పడుతున్నారు. వ్యర్థాల వల్ల భూ జల వనరులు కలుషితమై ప్రజల ప్రాణాల మీదకి తీసుకువస్తున్నాయి. ఈ బేకరీ యాజమాన్యం వ్యవహరిస్తున్న స్థానికులు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఏ అధికారి కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. బేకరీ యాజమాన్యం వద్ద అధికారులు లంచాలు తీసుకుంటూ వారికి వంత పాడుతున్నారు. బేకరీ నిర్వాహకులను కాపాడేందుకు స్థానిక అధికారులు తమ పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారు. అధికారుల తీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. బేకరీ యాజమాన్యం ఇచ్చే డబ్బుకు లొంగిపోయి వారు చేస్తున్న అక్రమ లావాదేవీలు పట్టించుకోకుండా వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉండటం పట్ల సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి. ఎవరైనా ఈ విషయంపై అధికారులను నిలదీస్తే అడిగిన మాకు సంబంధం లేని విషయంగా చెప్పి తప్పించుకుంటున్నారు. బేకరీ యజమానులను నిలదీస్తే మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు, మీ ఇష్టం వచ్చిన వాళ్ళ దగ్గరికి వెళ్లి చెప్పుకోండి, మాకు ఒరిగేదేమీ ఉండదు అంటూ తిరిగే సమాధానం చెబుతున్నారు. బేకరీ యాజమాన్యం స్థానికుల పట్ల దౌర్జన్యంగా వ్యవహరిస్తూ తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ వెళ్తుంది. ఈ క్రమంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి.అవినీతి పనులకు ఆ బేకరీ యాజమాన్యం పాల్పడుతూ వస్తుంది.

# టిడిపి రెడ్ బుక్.. మాది డిజిటల్ బుక్..

**మేము సిద్ధం : వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు**

**విశాఖసిటీ, మేజర్ న్యూస్ :**రాష్ట్రంలో రెడ్ బుక్ పేరుతో వైసీపీ కేడర్ ను వేధిస్తున్నారని, వీరికి అండగా నిలిచేందుకు డిజిటల్ బుక్ తీసుకొస్తున్నట్లు జగన్ మోహన్ రెడ్డి ఇటివలే వెల్లడించారు.కూటమి ప్రభుత్వంలో వేధింపులు, అన్యాయానికి గురవుతున్న వారు ఫిర్యాదు చేసేందుకు క్యూఆర్ కోడ్ తో పాటుగా ప్రత్యేకంగా ఫోన్ నెంబర్ కూడా కేటాయించారు.ఇక నుంచి పార్టీ కార్యకర్తలు ఎవరు ఇబ్బంది పడుతున్నా దీని ద్వారా పార్టీ నాయకత్వానికి సమాచారం ఇవ్వాలని జగన్ సూచించారు. కార్యకర్తలను వేధించిన వారిని వదిలిపెట్టేది లేదని జగన్ ఈ సందర్భంగా హెచ్చరించారు.డిజిటల్ బుక్ పై రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కార్యకర్తకు తెలిసే విధంగా చూడాలని కీలక నేతలకు ఇంచార్జ్ లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ ఆవిష్కరించారు.ప్రతి కార్యకర్తలకు వైసీపీ తోడుగా ఉంటుంది అని ప్రజల కోసం గొంతెత్తి పోరాడితే అక్రమ కేసులు పెడుతున్నారని,ఇక నుండి ఎవరైనా మిమ్మల్ని వేధిస్తే డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు.. వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు,తిప్పల దేవన్ రెడ్డి మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, మాజీ నగర మేయర్ శ్రీమతి గోలగాని హరి వెంకట కుమారి,రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ,రాష్ట్ర అనుబంధ విభాగల అధ్యక్షులు పెర్ల విజయ్ చంద్ర మాజీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు,జి.వి.ఎం.సి ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు జిల్లా పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు సునీల్ ,పెదాడ రమణి కుమారి, సనపల రవీంద్ర భరత్, బోని శివ రామకృష్ణ, బర్కత్ అలీ, పులగం కొండా రెడ్డి, సేనాపతి అప్పారావు, సకలభక్తుల ప్రసాద్ రావు, కర్రి రామి రెడ్డి, బోండా ఉమా మహేశ్వర రావు, మారుతీ ప్రసాద్, వాసుపల్లి యల్లాజీ, జీలకర్ర నాగేంద్ర, దేవరకొండ మార్కెండేయులు, నీలి రవి పార్టీ మాజీ చైర్మన్లు పిల్లా సుజాత సత్యనారాయణ, అల్లంపలి రాజు బాబు, మాజీ సి.ఎస్.సి సభ్యులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, కార్పొరేటర్ ఉమ్మడి స్వాతి, అనిల్ కుమార్ రాజు కటారి, సాధి పద్మ రెడ్డి, బిపిన్ కుమార్ జైన్,శశికల, రెయ్యి వెంకటరమణ, వార్డు అధ్యక్షులు ఉమ్మిడి కళ్యాణ్, మదుపడు రవికుమార్, అశోక్ కుమార్ రెడ్డి గుడ్ల, బిసెట్టి ప్రసాద్, గొండేసి శ్రీనివాస రెడ్డి, బొడ్డ గోవిందా,రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గం , డివిజన్ కమిటి సభ్యులు కె ఆర్ పాత్రుడు, పల్లా దుర్గారావు, ఎన్ ఎస్ సుబ్రహ్మణ్యం, ఉమ్మడి దాస్, భయ్యావరపు రాధ, జి వి డబ్ల్యు జోసెఫ్ (విక్టర్), పామేటి బాబ్జీ, రమణి రెడ్డి, శ్రీనివాస రెడ్డి పులగం, పలివెల ఈశ్వరి, విజయ్ భాస్కర్, కాళిదాసు రెడ్డి, మంచా నాగ మల్లేశ్వరి,బుడుమూరు.తిరుమలరావు, మౌలికా రెడ్డి, సీరట్ల శ్రీనివాస్, గర్భపు అనిల్ శర్మ, బంగారు భవానీ శంకర్, సంపంగి సురేష్ బాబు, కృష్ణ, సురేష్, కనక రత్నం, గేదల వెంకటలక్ష్మి, రత్నం, గాలి భీమారెడ్డి, ఎ సత్యనారాయణ, సత్యనారా యణ జక్కంపూడి, శరత్ చంద్ర తాళ్లూరి, మహ్మద్, సొంది సురేష్ కుమార్ ఎంవీ రమణ, రాజేష్, సరగడ వేణుగోపాల్ రెడ్డి, రమణ, బంగారి సత్య శంకర్, రాయుడు. సుబ్రహ్మణ్య రవి, నూకరాజు, బాదిరెడ్డి, మట్టా రాణి, గోవింద రాజు, మజ్జి జ్యోతి, ధన లక్ష్మి, బంగార్రాజు,రాధా కృష్ణ రెడ్డి, వల్లి శ్రీనివాసరావు, కోటానందప్రసాద్, ప్రదీప్ తదితరాలు పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ పోరాటం ఫలించింది

**- జర్నలిస్ట్ హెల్త్ కార్డు రెన్యువల్ కు నిధులు మంజూరు**

**- హర్షం వ్యక్తం చేసిన ఫెడరేషన్ సభ్యులు**



**అనకాపల్లి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** జర్నలిస్ట్ ల హెల్త్ కార్డులు రెన్యువల్ కు నిధులు మంజూరు జేసినట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రకటించడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హెల్త్ కార్డుల రెన్యువల్ కు నిధులు మంజూరు చేయాలంటూ జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్ ఆధ్వర్యంలో అనకాపల్లి జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎస్ఆర్ నిధులు విశాఖ జిల్లా కలెక్టర్ మంజూరు చేయడంతో ఫెడరేషన్ నాయకులు మరోసారి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించి మొత్తానికి నిధులు మంజూరు చేయించినందుకు అనకాపల్లి జర్నలిస్టులను ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్య పథకం రెన్యువల్ కొరకు మూడు లక్షల ఏభై ఐదు వేల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో సెప్టెంబర్ 2025 నెలలో రెన్యువల్ చేసుకున్న అక్రిడిటేషన్ స్లిప్ కలిగి ఉన్న జర్నలిస్ట్ లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో వారి వివరాలు అందజేసి హెల్త్ కార్డులు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఫెడరేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వం ద్వారా జీఎస్టీ మిగులు



**మునగపాక, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూపర్ , సూపర్ సేవింగ్స్ కార్యక్రమం మీద శనివారం మండల టిడిపి సమావేశం జరిగినది ఈ సమావేశంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 15 వేల వరకు జీఎస్టీ ఆదా అవుతుందని వ్యాపారులకు అమ్మకాలు పెరుగుతాయని వ్యవసాయ యంత్రాలపై 12 శాతం జీఎస్టీ తగ్గింపు బియ్యము గోధుమ పాలు కూరగాయలు పై జీరో జీఎస్టీ వరముగా జీఎస్టీ పై తగ్గింపు జిఎస్టి తగ్గించి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలనాత్మకమైన నిర్ణయాన్ని తీసుకోవడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని పెంటకోట విజయ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డొక్కా నాగభూషణం, కాంద్రేగుల శంకర్,పుల్లింగుల గోవిందా, సవి శ్రీనివాసరావు, దొడ్డి రమేష్,దాడి శ్రీను,మల్లవరపు నరసింగ రావు రాజాక మాలతి, వెంకట అప్పారావు, మల్ల సేసు, దాడి శివ, మొల్లి అప్పలరాజు, ఆడారి లక్ష్మణరావు, మద్దాల కృష్ణ,శెట్టి మహేష్,ఎదురు రాము, టెక్కలి పరశురాము, దాడి జగన్నాధ రావు,దొడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ రోజు లలితా త్రిపుర సుందరి అలంకరణతో అమ్మవారు దర్శనం



**కొయ్యూరు, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** దేవీ నవరాత్రులు సందర్భంగా ఆరవ రోజు "లలిత త్రిపుర సుందరి" అలంకారంతో కొయ్యూరు కొండపై వెలసిన దుర్గమ్మకు పలువురు కొయ్యూరు మహిళలు చీర సారేలతో శనివారం ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి చీరా సారేలను సమర్పించారు. బాల త్రిపుర సుందరి అలంకారంతో నవరాత్రులు ప్రారంభం నుండి అమ్మవారికి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూజ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మేడిపోయిన చక్రరావు ( చిన్న), అనిశెట్టి చిరంజీవి, మొట్టడం అశోక్, మేడిపోయిన సత్తిబాబు, అనిశెట్టి నాగేస్వరావు,మొట్టడం రాజశేఖర్, పలువురు భవాని భక్తులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.అలాగే 7వ రోజు ఆదివారం అమ్మవారు "మహా చండి దేవి" అలంకారంతో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హై స్కూల్ వద్ద భారి అన్న సమారాధన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు.

# తగ్గిన జిఎస్టి 2.0 పై అధికారుల ప్రచారం



**రావికమతం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జీఎస్టీ 2.0 పై మండల ప్రత్యేక అధికారి సుజాత ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రచారం చేశారు. తగ్గిన జీఎస్టీ టాక్స్ వివరాలు బ్రోచర్ ను దుకాణ యజమానులకు అందించారు. ధరల వ్యత్యాసాన్ని వినియోగదారులకు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి సుజాత సూచించారు. జీఎస్టీ 2.0 అమలులోకి వచ్చి ఐదు రోజులు గడిచిందని విధిగా తగ్గింపు ధరలు వినియోగదారులకు చేరాలని ఆమె దుకాణ యజమానులకు తెలిపారు. వినియోగదారులతో కూడా ఆమె మాట్లాడారు జీఎస్టీ లో తగ్గిన ధరలపై అవగాహన కల్పించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మహేష్, డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిసకారాదు

**- బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్**



**కొయ్యూరు, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** యువత చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిస కాకుండా సత్ప్రవర్తనతో ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని పెదమాకవరం గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సేవా పక్షోత్సవాల్లో భాగంగా శివకుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. 16 నుండి 25 సంవత్సరాల మధ్య యువత ఏ అలవాట్లను అలవర్చుకుంటారో వారి భవిష్యత్తు దానిపైనే ఆధారపడి ఉంటుందన్నారు. చెడు అలవాట్లకు వ్యసనాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల పట్ల గౌరవం భక్తి భావం పెద్దలపట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యువతను ఉత్తేజపరిచే విధంగా వారిలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు వాలీబాల్ కిట్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ మచ్చుల మంగాతల్లి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ధన్యంరాజు పద్మరాజు(నాని), ఆర్ఎస్ఎస్ ఖండ కార్యకారిణీ డివిడి ప్రసాద్, మాజీ సర్పంచ్ అప్పలకొండ తదితర పలువురు పాల్గొన్నారు.

# జిఎస్టి 2.0 పై జిల్లాలో ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** జి ఎస్ టి 2.0 వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు పై జిల్లాలో27 ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలను సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వ హిస్తున్నారు. జి ఎస్ టి లో భాగస్వామ్యమున్న 23 శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఆ శాఖకు నోడల్ అధికారిగా, మండల స్థాయిలో, జోనల్ స్థాయిలో నోడల్ అధికారులను జిల్లా అధికారులు నియమించారు. ప్రతి మండలంలో కమర్షియల్ టాక్స్ అధికారుల సహకారంతో ఎంపిడిఓ లు పూర్తి స్థాయిలో భాగ స్వాములు అవుతున్నారు. జీఎస్టీ తగ్గడం వల్ల ఎంత ఆదా అవుతుంది,ఎంత లబ్ది వస్తుంది అనే వాటిపై గ్రామ, వార్డు స్థాయి నుండి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వయం శక్తి సంఘాల మహిళలు డోర్ టు డోర్ కాంపెయిన్ చేస్తూ, జి ఎస్ టి తగ్గడం వల్ల రైతులకు ఎరువులు, ట్రాక్టర్ లు, పురుగు మందులు, వాటర్ పైపులు, మోటార్లు తదితర వాటిపై ఎంత ప్రయోజనం కలిగింది, టూత్ పేస్టులు, బ్రష్లు,నిత్యావసరాలు, వాహనాలు, మందులు, తదితర వాటిపై ఎంత లబ్ది వచ్చిందో అవగాహన కల్పిస్తున్నారు. గ్రామాల్లో సభలు, ఎగ్జిబిషన్లు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామస్తులను, గ్రామ పెద్దలను, నాయకులను భాగస్వాములు చేస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.




# నేటి నుంచి అఖిలభారత డ్వాక్రా బజార్

**- 244 స్టాల్స్‌లో ప్రముఖ ఉత్పత్తుల ప్రదర్శన - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, సెప్టెంబరు 27, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ స్వయం సహాయక సంఘాలు తాము రూపొందించే ఉత్పత్తుల ప్రదర్శనకు అఖిల భారత డ్వాక్రా బజార్ (సరస్) గొప్ప వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి, తద్వారా వారు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించే ఉద్దేశ్యంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరుగుతోందని అన్నారు. ఆదివారం నుంచి మనందరికీ అందుబాటులో, విజయనగరం పట్టణంలో ప్రారంభం కానున్న ఈ ప్రదర్శనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు . జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి తమ చాంబర్‌లో శనివారం మీడియాతో మాట్లాడారు. శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం, దసరా వేడుకలు, విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక మాన్సాస్ గ్రౌండ్లో ఈ నెల 28 నుంచి అక్టోబరు 8వరకు అఖిల భారత డ్వాక్రా బజార్ నిర్వహిస్తామని తెలిపారు. మొత్తం 244 స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ స్టాల్స్‌లో దేశంలో పేరుపొందిన డ్వాక్రా మహిళా సంఘాలు తయారు చేస్తున్న దేశీయంగా, అంతర్జాతీయంగా పేరుపొందిన హస్తకళలు, కలంకారీ, చేనేత ఉత్పత్తులు, వెదురు ఉత్పత్తులు, ఆర్టిఫిషియల్ నగలు, డ్రైఫ్రూట్స్, వివిధ రకాల తినుబండారాలు, పచ్చళ్లు, జ్యూట్‌బోర్డు ఉత్పత్తులు, నాబార్డ్, తెలంగాణా రాష్ట్ర ఉత్పత్తులైన పోచంపల్లి, గద్వాల్ వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఉంచి విక్రయిస్తారని తెలిపారు. మన రాష్ట్రం నుంచి 26 జిల్లాల్లోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణకు కేంద్ర ప్రభుత్వంతో పాటుగా నాబార్డ్, వివిధ సంస్థలు, ప్రభుత్వ శాఖలు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. సరస్‌లో భాగంగా ఈ నె 29 నుంచి అక్టోబరు 7 వరకు ప్రతిరోజూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. విజయనగరం ఉత్సవాల్లో భాగంగా గత ఏడాదిలాగే ఇదే ప్రదేశం వద్ద పుష్ప ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎగ్జిబిషన్ ను ఉచితంగా సందర్శించవచ్చునని, వివిధ రకాల ఆహార పదార్థాలతో ఫుడ్ కోర్టును కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# భూ రాబందులపై విజిలెన్స్ మెరుపు దాడి

**- అప్పలరాజు చెరువు ఆక్రమణపై కదిలిన యంత్రాంగం - ఆక్రమణదారునిపై క్రిమినల్ చర్యలకు వెనుకాడేదే లేదు**
**- చెరువులో మట్టిని తొలగించేందుకు రెవిన్యూ యంత్రాంగం కసరత్తు**



**భోగాపురం, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** భోగాపురం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న నారుపేట గ్రామమైన అప్పలరాజు చెరువు ఆక్రమణపై రెవెన్యూ, ఇరిగేషన్, విజిలెన్స్ మైన్స్ అధికారులు హుటాహుటిన ఆయా సంఘటన స్థలానికి చేరుకున్నారు. చెరువుకు సంబంధించి దస్త్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి చెరువు ఆక్రమణకు గురైనట్లు నివేదించారు. అయితే దీనికి సంబంధించి ఎవరైతే ఆక్రమణదారుడు ఉన్నాడో తమ ఎంక్వయిరీలో తేలినట్లయితే వారిపై క్రిమినల్ చర్యలకు వెనుకాడేదే లేదని సంబంధిత అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సుమారు రెండు ఎకరాల వరకు ఉండే ఈ చెరువు సగం మేర కప్పి కబ్జాకు పాల్పడడం నేరంగా భావించాలని, సుమారు రెండు మూడేళ్లగా చెరువును కప్పుకుంటూ వస్తున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఇప్పటికే రూ.కోట్ల విలువైన ఈ భూమికి సంబంధించి కొందరు వ్యక్తులు చేతులు మార్చే పనిలో ఉన్నట్లు రెవిన్యూ ఉన్నతాధికారులకు సమాచారం. ప్రస్తుతం జరిగిన పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి నివేదిస్తామని మైన్స్ విజిలెన్స్ రాయల్టీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. టెక్నీషియన్లు కె. పైడితల్లి, ఎం. సతీష్, ఆర్ ఐ వేణుగోపాలకృష్ణ, వీఆర్వో చిట్టిబాబు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి : నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 27: మేజర్ న్యూస్ :** నగరంలో పైడితల్లి అమ్మవారి జాతర నేపథ్యంలో నిర్దేశించిన పనులన్నీ నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. నగరంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సిబ్బందితో కలిసి శనివారం ఆయన పరిశీలించారు.

రామారాయుడు రోడ్డు ప్రాంతంలో పర్యటించి పెద్ద చెరువు చుట్టూ చేపడుతున్న సుందరీకరణ పనులను పర్యవేక్షించారు. ప్రధాన జంక్షన్ల వద్ద చేపట్టబోయే విద్యుదీకరణ, ఇతర అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. డివైడర్లకు రంగులు అద్దే కార్యక్రమం ఎంతవరకు వచ్చింది అని అడిగి తెలుసుకున్నారు. పాక్షిక మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ఈ పర్యటనలో ఈఈ పిఎస్ వివి ప్రసాద్, డీఈలు శ్రీనివాసరావు, రత్నాకర్, ఏఈ లు సుధాకర్, సూరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లకెన్నాళ్లకెన్నాళ్లకు..!

**- ఎట్టకేలకు నేడు ఏఎంసీ ప్రమాణ స్వీకారం - ప్రమాణ స్వీకారానికి మంత్రి కొండపల్లి దూరం..?**




**పూసపాటిరేగ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర కాలంలో పూసపాటి రేగ వ్యవసాయ కమిటీ నూతన పాలకవర్గం ఆదివారం కొలువు తీరనుంది. కూటమి కూటమి ప్రభుత్వం లో నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన తెదేపా జనసేన, పార్టీలకు చెందిన వారు ఏఎంసీ సారధి కోసం ఇరు పార్టీలకు చెందిన ఆశావాహులు గట్టిగానే పోటీ పడ్డారు. నియోజకవర్గంలో జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యే కావడంతో జనసేన పార్టీకి చెందిన పతివాడ శ్రీనివాసరావు పేరును ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సిఫార్సు చేసినప్పటికీ తెదేపా నాయకులు కాస్త బలంగానే అడ్డుకున్నారు. తర్వాత తెదేపా నాయకులు కూడా ఆశావాహులు అధికమంది పోటీ పడడంతో నూతన పాలకవర్గాన్ని నియమించేందుకు కూటమి ప్రభుత్వంకు తలనొప్పిగా మారింది. దీనితో రాష్ట్రంలో అన్ని జిల్లాలకు తొలి, మలి జాబితాలో పూసపాటి రాఘ వ్యవసాయ మార్కెట్ కమిటీని ప్రకటించక పోవడంతో కూ టమి ప్రభుత్వంలో ఉన్న ఇరువర్గాల్లోనూ టెన్షన్ మొదలైంది. నియోజకవర్గంలో ఆశావాహులు కూడా అధికం కావడంతో మొదట జనరల్ ఉన్న అధ్యక్ష పీఠాన్ని బీసీ కి మార్చారు. తర్వాత కూడా పోటీ ఏమాత్రం తగ్గకపోవడంతో బీసీ లో మహిళకు కేటాయించినట్లు ప్రభుత్వ జీవోలో పేర్కొన్నప్పటికీ కూటమికి చెందిన ఇరు పార్టీలకు చెందినవారు ఎవరు ప్రయత్నాలు వారు సాగిస్తూనే ఉన్నారు. మొదట జనసేన పార్టీకి చెందిన పతివాడ శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే లోకం నాగమధవి గట్టి ప్రయత్నాలనే సాగించినప్పటికీ, నూతన పాలకు వర్గం కు చెందిన డైరెక్టర్లను తెదేపాకు చెందినవారు ఇవ్వకపోవడంతో జనసేన కందుతున్నట్లు అయింది.

దీనితో కూటమి ప్రభుత్వం ఇరు పార్టీలో ఉన్న మనస్పర్థలను కాస్త తొలగించేందుకు ఐవీఆర్ఎస్ విధానం ద్వారా నెల్లిమర్ల మండలం దన్నాన్నపేట గ్రామానికి చెందిన గేదెల గాయత్రి పేరు ఖరారు కావడంతో సమస్త సర్దుమనిగినట్లు అయింది. అయినప్పటికీ ప్రమాణ స్వీకారం లో కూడా ఆలస్యం కావడంలో నియోజకవర్గంలో ఉన్న కోటమికి చెందిన తెదేపా జనసేన పార్టీల మధ్య అనైక్యత కారణంగా ఆయా పార్టీలకు చెందిన వారే చెబుతున్నారు. మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి జనసేనకు చెందిన ఎమ్మెల్యే తో పాటు తెదేపా ఆశాకరణం, జిల్లా మంత్రి అయిన కొండపల్లి శ్రీనివాస్ కూడా ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు నెల్లిమర్ల మండలానికి చెందిన తెదేపా నాయకులు గట్టి కృషి చేసినప్పటికీ అదే పార్టీలో కొంతమంది నాయకులు రాకుండా ఉండేందుకు కూడా ప్రయత్నాలు చేశారన్నది తెదేపాలో వర్గం ఆరోపిస్తుంది. ఆ బలమైన కారణం వల్లనే జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారానికి దూరమయ్యారన్న ప్రచారం కూడా హల్చల్ చేస్తోంది. ఏది ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వానికి చెందిన ఇరు పార్టీల నాయకులు ప్రమాణ స్వీకారానికి హాజరై పాలకవర్గానికి ఇటువంటి ఆశీస్సులు కల్పిస్తారో వేచి చూడాల్సిందే మరి.

# శర వేగంగా రాణి మల్లమ్మ దేవి పార్క్ అభివృద్ధి పనులు



**బొబ్బిలి, సెప్టెంబర్ 27: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణంలోని రాణి మల్లమ్మ దేవి పార్కు వద్ద అభివృద్ధి పనులు శర వేగంగా కొనసాగు తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు సూచనలతో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టారు. శనివారం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు ఏ.ఇ. కోటేశ్వరరావు, సతీష్ కుమార్ లు పనుల నాణ్యతను పరిశీలించారు. పార్కు బయట ఐ లవ్ బొబ్బిలి ముందు భాగంలో కాంక్రీట్ పనులు పూర్తి చేయబడుతున్నారు. పార్కును ఆధునిక సదుపాయాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు సోమవారం నాటికి పూర్తవుతాయని వారు అంచనా వేస్తున్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై సమాచారం ఇవ్వాలి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాలపై తనకు సమాచారం అందించాలని నెల్లిమర్ల ఎస్ఐ గణేష్ సూచించారు. మండలంలోని సారిపల్లి గ్రామంలో స్థానిక పెద్దలు, యువతతో శనివారం ఆయన సమావేశమయ్యారు. గంజాయి వినియోగం, మద్యపానం, బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టినట్లు చెప్పారు. గ్రామంలో వాటి కట్టడికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దలు సారిపల్లి బాబూరావు, మజ్జి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కనెక్టివిటీ తోనే అభివృద్ధి

: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు





**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించిన బెర్హాంపూర్ - సూరత్ (ఉద్నా) అమృత్ భారత్ రైలు ను శనివారం నాడు శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఆమదాలవలస రైల్వే స్టేషన్ కు చేరుకున్న కేంద్ర మంత్రికి రైల్వే డి.ఆర్.ఏం లలిత్ బొహ్రా, రైల్వే అధికారులు, స్థానిక కూటమి నాయకులు స్వాగతం పలికారు. అక్కడి నుండి ప్లాట్ఫామ్ పై ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. రైల్వే వ్యవస్థ సాధించిన అభివృద్ధిని డీ.ఆర్.ఏం, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వేదిక పై నుండి వివరించారు. అనంతరం మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. తాను నిన్నటి రోజున ప్రపంచానికి మరో వైపు ఉన్నానని.. ఈ అమృత్ భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమ ప్రాధాన్యత తెలిసి హుటాహుటిన బయలుదేరి ఇక్కడి కార్యక్రమంలో హాజరయ్యారని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇదే రోజున ఓ ప్రతిష్టాత్మక సభలో పాల్గొనే అవకాశం, కేరళలో మరో ఆహ్వానం ఉన్నా ఆమదాలవలస పై ఉన్న ఇష్టంతో ఇక్కడ హాజరయ్యానని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. భివృద్ధి జరగాలి అంటే ఆ ప్రాంతానికి కనెక్టివిటీ విశేషంగా ఉండాలని.. రైలు, రోడ్డు, జల రవాణా సదుపాయం ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతూ ఉన్నాయని అన్నారు. అతి త్వరలో శ్రీకాకుళం కూడా ఆ కోవలోకే చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమృత్ భారత్ రైలు.. దేశ రైల్వే రూపురేఖలు మార్చిందని అన్న రామ్మోహన్ నాయుడు.. శ్రీకాకుళం, పలాస లో రెండు హాల్ట్ లు ఇచ్చినట్టు తెలిపారు. ఇందుకు ప్రత్యేకంగా ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. గతంలో వందే భారత్ కూడా మూడు స్టాపులతో జిల్లాకు విశేషంగా ఉపయోగపడింది అని గుర్తు చేశారు. వందే భారత్ ప్రారంభించిన రోజునే జిల్లాకు అమృత్ భారత్ పై హామీ లభించిందని అన్నారు. విమానాల్లో ఉండే సదుపాయాలు అమృత్ భారత్ రైళ్లలో ఉన్నాయని స్పష్టం చేశారు. బెర్హాంపూర్, ఉద్నా అమృత్ భారత్ ద్వారా శ్రీకాకుళం లో రైతులకు, వ్యాపారస్థులకు, మహిళలకు విశేషంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రైలు కీలక నగరాలను కలుపుతూ వెళ్లడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ పదేళ్లలో జిల్లాలోని పదిహేడు రైల్వే స్టేషన్ లలో విశేషమైన అభివృద్ధి సాధించామని, శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ కూడా వృద్ధిలోకి తీసుకొచ్చామని అన్నారు. స్టేషన్లో. ప్లాట్ ఫామ్ సమస్యను కూడా పరిష్కరించామని అన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల లిస్టులో శ్రీకాకుళం కూడా ఉండటం.. ఈ స్టేషన్ కూడా త్వరలో కొత్త రూపు సంతరించుకుంటుందని అన్నారు. ఇంకోవైపు ఆమదాలవలస అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రవన్న విశేషంగా కృషి చేస్తున్నారని సంబోధించిన రామ్మోహన్ నాయుడు.. ఆమదాలవలస అభివృద్ధి ఆలోచనలను వివరించారు. చింతాడ నుండి ఆమదాలవలస కి కలిపే విధంగా వంద అడుగుల రహదారి ను నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. డైనమిక్ లీడర్ ఆమదాలవలస ఆముదాలవలస లో ఉన్నారని.. అవగాహనతో, మంచి ఆలోచనతో ఉన్న లీడర్ కూన రవికుమార్ అని స్పష్టం చేశారు. రైల్వే బోర్డు పై జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూనే ఉన్నామని, శ్రీకాకుళం నుండి రెండు రైళ్లు బయల్దేరే విధంగా ప్రణాళికలు రచిస్తూ ఉన్నామని అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇక్కడి నుండి హైదరాబాద్, తిరుపతి నగరాలను కలిపే విధంగా రైళ్లు తీసుకురావాలని నా ఆలోచన అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. చేసి తీరుతామన్న ధీమాను వ్యక్తం చేశారు. జిల్లాలో నౌపాడ, పలాస, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం రోడ్ స్టేషన్ లను అమృత్ భారత్ పథకం క్రిందికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. దేశంలో రైల్వే, విమానాయన రంగాలు పోటీ పడి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. విమానాల్లో ఉండే వసతులు రైళ్లలో వస్తూ ఉంటే.. రైళ్లు ఎక్కేంతగా ప్రజలు విమానాలు ఎక్కేలా రద్దీ కోసం తాను ప్రయత్నిస్తూ ఉన్నానని అన్నారు. ఇంతటి వృద్ధికి ప్రధాని మోదీ కారణం అని, ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదగడంలో మోదీ పాత్ర కీలకమైనది అని అన్నారు. ఈ పదకొండేళ్ల లో కీలక సంస్కరణలతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. సబ్బుల నుండి కార్ల వరకు జీఎస్టీ 2.0 ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందని అన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్నారని, వారి కృషికి కృతజ్ఞతలు తెలిపారు. అమృత్ భారత్ రైలు అందరూ ప్రమోట్ చెయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం అమృత్ భారత్ రైలును బోగీల్లో ఎక్కి పరిశీలించారు. రైలులో ప్రయాణిస్తున్న విద్యార్థులతో ముచ్చటించారు. రైలు ప్రత్యేకతలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్.డి.ఓ సాయి ప్రత్యూష, డిసిసిబి అధ్యక్షులు శివ్వల సూర్యనారాయణ, జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## పట్టణ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన..

- బ్రహ్మగుండం చెరువుపై ఎమ్మెల్యే ప్రశ్న
- సిక్స్ స్టెప్స్ వేలిడేషన్ సవరించాలని వినతి



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగర పరిధిలో చౌదరి సత్యనారాయణ కాలనీ, నీలమ్మ కాలనీ, బర్మాకాలనీ, బాయమ్మతోట, పెద్దరెల్లివీధి, పీఎన్ కాలనీ, నారాయణతిరుమల ప్రాంతం, దమ్మలవీధి, మంగువారితోట, నీవన్నాయుడుపేట, భ్కైరివానిపేట వంటి 15 ప్రాంతాల్లో తరాలు తరబడి నివసిస్తున్నారని, ఇక్కడ ఇళ్లకు సంబంధించి హౌస్ టాక్స్, వాటర్ టాక్స్, కరెంటు బిల్లులు కూడా చెల్లిస్తున్నా, ఇప్పటి వరకు వారికి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వనందున ఇంటిపై రుణం తీసుకోవడం కుదరడంలేదని, వీటిని ఇప్పించడం వల్ల ప్రభుత్వానికి అదనంగా ఆర్థిక భారం ఉండదు కాబట్టి రెవెన్యూమంత్రి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చేలా ఆదేశించాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. అసెంబ్లీ చివరి రోజు అయిన శనివారం శంకర్ నియోజకవర్గంలో దీర్ఘకాలంగా మిగిలిపోయిన సమస్యలపై రఘురామకృష్ణంరాజు ద్వారా రెవెన్యూమంత్రికి విన్నవించారు. సంక్షేమ పథకాలు అందుకోడానికి అర్హులను గుర్తించడంలో సిక్స్ స్టెప్స్ వాలిడేషన్‌ను అనుసరిస్తున్నామని, దీనివల్ల అర్హులు కూడా నష్టపోతున్నారని, గత ప్రభుత్వం సంక్షేమ పథకాల అర్హులను తగ్గించడం కోసం హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌ను సిక్స్ స్టెప్స్ పద్ధతిలో చేసిందని, దాన్ని సవరిస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. గార మండలం అంపోలులో ఒక మండల కేంద్రంలో ఉండాల్సిన సౌకర్యాలన్నీ ఉన్నాయని, గతంలో ఒక రైతుభరోసా కేంద్రాన్ని నిర్మిస్తున్నప్పుడు ప్రైవేటు వ్యక్తి కోర్టుకు వెళ్లారని, దీనికి కౌంటర్ వేసిన ప్రభుత్వం అది చెరువుగా నివేదించడం వల్ల అక్కడ నిర్మాణాలన్నీ తొలగించాలని కోర్టు ఆదేశించిందని, దీనిపై ప్రభుత్వం మరోసారి దృష్టి సారించాలని గొండు శంకర్ కోరారు. వాస్తవానికి సర్వే నెంబరు 534/1లో 16 ఎకరాల్లో ఉన్న బ్రహ్మగుండం చెరువు కింద ఆయకట్టు లేదని, స్వాతంత్ర్యానికి పూర్వమే ఇక్కడ చెరువు లేదని, అందుకే ఇక్కడ ఆర్ అండ్ బి రోడ్డు, పాఠశాల, హెల్త్ సెంటరు, కల్చరల్ వేదిక వంటి అనేక ప్రభుత్వ ఆస్తులున్నాయని, దీనికి ఆనించి 300 మంది ఇళ్లు కూడా నిర్మించుకున్నారని, ఇప్పుడు కోర్టు కూల్చేయమనడంతో వీరంతా రోడ్డున పడతారని గొండు శంకర్ స్పీకర్‌కు వివరించారు. ఇదే అంశం మీద గతంలో రెవెన్యూమంత్రి విశాఖపట్నం వచ్చినప్పుడు వినతిపత్రం సమర్పించామని, ఇప్పుడు స్పీకర్ ద్వారా సమస్యను విన్నవిస్తున్నామని, దీనికి సత్వర పరిష్కారం కోరుతున్నట్లు ఆయన సభలో ప్రస్తావించారు.

# షాపుల వద్ద ధరలతో ఉండే బ్యానర్ డిసిప్లే చేయాలి

- జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ జీఎస్టీ నోడల్ ఆఫీసర్ స్వప్న దేవి

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ధరలు తగ్గించేందుకు వ్యాపారస్తులు వాలంటీర్ గా ముందుకు రావాలని జీఎస్టీ డిప్యూటీ కమిషనర్, సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ నోడల్ అధికారి స్వప్నదేవి వ్యాపారస్తులను కోరారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ లో జీఎస్టీ ధరల తగ్గింపు పై వ్యాపారస్తులతో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్స్, మెడికల్, ఆటోమొబైల్స్, వ్యవసాయానికి సంబంధించి యంత్రాలు, ఎరువులు, ఎంఎస్ఎంఈలు, ప్యాకింగ్ మెటీరియల్, హెల్త్ ఇన్సూరెన్స్, తదితరమైనవి తగ్గడం వలన 8 వేల కోట్ల రూపాయలు ప్రజలకు మిగులుతుందన్నారు. ప్రజల వద్ద డబ్బులు ఉంటే మరింత వ్యాపారాలు జరుగుటకు అవకాశం ఉంటుందన్నారు. ధరలు తగ్గినపుడు మరిన్ని వస్తువులు కొనుగోలుకు అవకాశం ఉంటుందన్నారు. విదేశీ వస్తువుల మీద ఆధారపడకుండా స్వదేశీ వస్తువులను వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రజలను అవగాహన పరచడానికి షాపుల వద్ద పాత ధరలు, కొత్త ధరల రేట్లు ప్రదర్శించే బ్యానర్లను డిసిప్లే చేయాలన్నారు. ధరల తగ్గింపుకు ఎవరూ బలవంతం చేయని, ధరల తగ్గింపుకు వాలంటీర్ గా వ్యాపారస్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుండి ఇంటింటికీ సచివాలయం ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాలు వెళ్లి ప్రజలకు వివరిస్తారని చెప్పారు. వ్యాపారస్తులు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ నెల 22వ తేదీన షెడ్యూల్ ప్రారంభమైనదని, 25 నుంచి 29 వరకు జరిగే సేవింగ్స్ పై ఇంటింటికి వెళ్లి చెప్పడం, సెప్టెంబర్ 30 నుండి అక్టోబరు 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులు, అక్టోబరు 7 నుండి 13 వరకు విద్య, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్, తదితరమైనవి, అక్టోబర్ 14 నుండి 18 వరకు టూరిజం, సేవా రంగం, రెన్యూబుల్ ఎనర్జీ, ఆటో మొబైల్స్, తదితరమైనవి, అక్టోబరు 19న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దీపావళి వేడుకలతో ఒక గొప్ప ముగింపు కార్యక్రమం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను వివరించారు.



వ్యాపారస్తులకు ఉన్న అనుమానాలను జీఎస్టీ నోడల్ అధికారిని అడుగగా వ్యాపారస్తులకు ఉన్న అనుమానాలను ఆమె నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ జీఎస్టీ అధికారి చంద్రకళ, కాశీబుగ్గ, నరసన్నపేట, ఆమదాలవలస అసిస్టెంట్ జీఎస్టీ అధికారులు, బంగారం వ్యాపారస్తులు, రైస్ మిల్లర్స్, హొటళ్లు, కిరాణా, ఆటోమొబైల్స్, సిమెంటు, తదితరమైన వ్యాపారస్తులు.

# కల్వర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయండి

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

విశాఖ నగర పరిధిలో గల ఇసుక తోట పెట్రోల్ బంక్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన 3వ జోన్ 22వ వార్డు పరిధిలోని ఇసుకతోట జంక్షన్ ఐఓసీ పెట్రోల్ బంక్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ కమిషనర్ ఇసుకతోట పెట్రోల్ బంకు వద్ద నేషనల్ హైవే ప్రధాన రోడ్ లో అధికంగా ప్రజలు, వాహనాల రాకపోకలు ఉంటాయని, అక్కడ నిర్మిస్తున్నకల్వర్టు పనులు ఎందుకు మంద కొడిగా సాగుతున్నాయని ఆరా తీస్తూ, కల్వర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కార్యనిర్వాహక ఇంజినీరు గంగాధర్ ను ఆదేశించారు. నిర్మిస్తున్న కల్వర్టు పొడవు, వెడల్పు, లోతు పనులను స్వయంగా పరిశీలించారు. మురుగు నీరు సాఫీగా పోయే విధంగా, అలాగే వర్షాలు సంభవించినప్పుడు అడ్డంకులు ఏర్పడకుండా సాఫీగా నీరు పారే విధంగా ప్రణాళికాయుతంగా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కల్వర్టు నిర్మాణ పనుల పై పూర్తి



అవగాహన కలిగి నిత్య పర్యవేక్షణ జరపాలని సహాయక ఇంజనీరును ఆదేశించారు. ప్రమాదాలు జరుగకుండా ప్రజలు, వాహనదారుల అవగాహన కొరకు "జీవీఎంసీ వర్క్ ఇన్ ప్రోగ్రెస్" బోర్డులను కల్వర్టు పనుల నిర్మాణం వద్ద వెంటనే ఏర్పాటు చేయాలని కార్యనిర్వాక ఇంజనీర్ గంగాధర్ ను కమిషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు నాయుడు, సహాయక ఇంజనీరు, ఎమినిటీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఏఎం క్యాంపస్ లో ఎయిమ్స్ రీజినల్ కాన్ఫరెన్స్

**ఎన్ఈపి -2020: మేనేజ్ మెంట్ ఎడ్యుకేషన్లో మార్గదర్శకాలు**

**మధురవాడ, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఇండియన్ మేనేజ్ మెంట్ స్కూల్స్ అసోసియేషన్ (ఎయిమ్స్) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ తో కలిసి, ఎన్ఈపి -2020 పాత్ వేస్ ఫర్ మానేజ్మెంట్ ఎడ్యుకేషన్ అంశంపై రీజినల్ కాన్ఫరెన్సు 27 సెప్టెంబర్ 2025న విశాఖపట్నంలోని ఐఐఏఎమ్ బిజినెస్ స్కూల్లో విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రముఖ అకాడెమిషియన్లు, పరిశ్రమ నిపుణులు మరియు పాలసీ మేకర్లు పాల్గొని భారతదేశంలో మేనేజ్ మెంట్ ఎడ్యుకేషన్ భవిష్యత్తును తీర్చిదిద్దే నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ ఈ పి -2020) యొక్క మార్గదర్శక ప్రణాళికపై చర్చించారు. ప్రారంభ సదస్సు రీడ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డీన్.. సెక్రటరీ డా.ఎస్.పి. రవీంద్ర, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథులను స్వాగతించి, ఈ కార్యక్రమం నిర్వహణకు అవకాశం కల్పించినందుకు ఎయిమ్స్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్కు ధన్యవాదాలు తెలిపారు. రీడ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ జనరల్ మరియు మాజీ ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, కాన్ఫరెన్స్ ప్రాధాన్యాన్ని సంక్షిప్తంగా వివరించారు. ఎయిమ్స్ బోర్డు సభ్యులు ప్రొఫెసర్ పి. నారాయణరెడ్డి, తన ప్రారంభ ప్రసంగంలో విద్యలో విద్యార్థుల నుండి మేనేజ్ మెంట్



వరకు ప్రతి ఒక్కరూ ఎన్ ఈ పి -2020ను అమలు చేయడంలో బాధ్యత వహించాలనీ, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఐ ఐఎమ్ -విశాఖపట్నం డీన్ ప్రొఫెసర్ ఎం. విజయభాస్కర్ తన కీనోట్ అడ్రస్ లో ఎన్ ఈ పి-2020 ద్వారా మేనేజ్ మెంట్ ఎడ్యుకేషన్ భవిష్యత్తు ఎలా రూపు దిద్దుకుంటుందో లోతైన అవగాహన అందించారు. కాన్ఫరెన్స్ ఇన్నోవేటివ్, ఇన్క్లూజివ్, గ్లోబల్ ప్రాక్టీసెస్ ద్వారా భారతదేశంలో మేనేజ్ మెంట్ ఎడ్యుకేషన్ను మరింత బలోపేతం చేయాలనే నిర్ణయంతో ముగించారు.

# వ్రిందా లో అరుదైన శాస్త్ర చికిత్స విజయవంతం

**ఆరిలోవ, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** కోటి మందిలో ఒకరికి మాత్రమే వచ్చే అరుదైన వ్యాధికి వ్రిందా ఆసుపత్రిలో వైద్య నిపుణులు దిగ్విజయంగా శస్త్రచికిత్స నిర్వహించారు. సూడో మిక్సోమా పెరిటోనై అనే వ్యాధి తో బాధపడుతున్న వ్యక్తికి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వంశీధర్ పుట్రేవు వైద్య బృందం దాదాపు పది గంటలసేపు శ్రమించి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆరిలోవ హెల్త్ సిటీలో గల వ్రిందా ఆసుపత్రిలో శ్రీకాకుళం జిల్లా రాజాం చెందిన ఒక రోగి పొట్టలో జిగురు లాంటి ద్రవం చేరిందని ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం వచ్చారు. అయితే డాక్టర్లు పరిశీలించి పలు పరీక్షలు నిర్వహించి అపెండికక్స్ లో ట్యూమర్ ఉందని నిర్ధారించారు .దీనిని సూడో మిక్సోమా పెరిటోనై వ్యాధిగా డాక్టర్ వంశీ తెలిపారు.అయితే శస్త్ర చికిత్స చేసి ట్యూమర్ ని తొలగించాల్సిన అవస రం ఉందని తెలపడంతో అందుకు రోగి అంగీ కారం తెలియ జేశారు.దీనితో ఈ ఆపరేషన్ దాదా పు పది గంటలు చేయాల్సి వచ్చిందని, ఆపరేషన్ చేస్తున్న సమయంలో ఉదరములో హిపిక్ అనే పరికరం ద్వారా కిమోతెరిపిని ఇచ్చి శస్త్ర చికిత్స చేయడం జరిగిందని డా.వంశీ తెలిపారు. పేషెంట్




ప్రస్తుతం కోలుకోని ఆరోగ్యంగా ఉన్నారన్నారు. తొలిత డాక్టర్ అప్పలనాయుడు లాప్రోస్కోపి ద్వారా పరిశీలించగా సూడో మిక్సో మా పెరిటోనై అనే వ్యాధిగా గుర్తించినట్లు డాక్టర్ వంశీ పేర్కొన్నారు. వెంటనే ఎనస్తీషియా విభాగా ధిపతి డాక్టర్ హరికృష్ణ సహకారంతో వైద్య బృందం అరుదైన ఈ శస్త్ర చికిత్సను దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలియజేశారు.



# జీవీఎంసీలో దుర్గమ్మ భక్తులకు అన్న ప్రసాదం

**విశాఖపట్నం, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి దసరా నవరాత్రి మహోత్సవంలో భాగంగా జీవీఎంసీ ఉద్యోగుల సహకారంతో శనివారం జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, 3వ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్ ల చేతుల మీదుగా భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు మాట్లాడుతూ జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల సహకారంతో శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా మహోత్సవ కార్యక్రమాలు ప్రతీ ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగుల సహకారంతో భక్తులు అన్న ప్రసాదం అందించడం జరిగినదని, దుర్గమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని, దుర్గ అమ్మవారు అన్నివేళలా తమ భక్తులను కాపాడుతుందని, అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు ఉద్యోగులు స్వీకరించారు.

# గిరిజన సహకార సంస్థకు జాతీయ స్థాయి గుర్తింపు

**విశాఖ సిటీ, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** ముంబాయిలో శుక్రవారం నిర్వహించిన 2025 బిజినెస్ లైన్ చేంజ్ మేకర్ అవార్డ్స్ ఏడవ ఎడిషన్లో గిరిజన సహకార సంస్థ (జీసీసీ)కు చెందిన అరకు వ్యాలీ కాఫీకి, "ఫైనాన్షియల్ ట్రాన్స్ఫర్మేషన్" విభాగంలో చేంజ్ మేకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు - లభించింది. కేంద్ర పెట్రోలియం %డ% సహజ వాయు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని జీసీసీ వైస్ చైర్మన్ కల్పన కుమారి స్వీకరించారు. 1956లో స్థాపితమైన నాటినుంచి గిరిజనుల ఆర్థిక, సామాజిక అభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న జీసీసి 1970లలో అరకు వ్యాలీలో ప్రవేశపెట్టిన కాఫీ సాగు ద్వారా గిరిజనుల జీవనశైలిలో మార్పు తీసుకువచ్చింది. ఇది జీవనోపాధిని పెంచడముతో పాటుగా వ్యవసాయాన్ని స్థిరమైన, ఆదాయకరమైన వృత్తిగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కూడా పరిరక్షించింది. గత దశాబ్ద కాలంగా పాడేరు మరియు చింతపల్లి మండలాలలోని డివిజనల్ మేనేజర్లు కాఫీ సేకరణ సిబ్బంది రైతులతో నేరుగా పనిచేస్తూ ప్రాథమిక స్థాయిలోనే నాణ్యతను నిర్ధారించారు. జి.సి.సి. ప్రధాన కార్యాలయంలోని కాఫీ విభాగం సమన్వయం, మార్గదర్శనం, పర్యవేక్షణ ద్వారా ప్రతి దశలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడింది. సమిష్టి కృషి ఫలితంగా గిరిజన రైతులకు స్థిర ఆదాయం, గౌరవభరిత జీవితం, అంతర్జాతీయ గుర్తింపు లభించాయి. 2019లో జి ఐ ట్యాగ్ పొందిన తరువాత అరకు కాఫీకి ప్రీమియం అంతర్జాతీయ మార్కెట్లను తెరిచింది. ఈ బ్రాండ్ సేంద్రీయ స్వచ్ఛత, మధుర సువాసన, ప్రత్యేక రుచితో విశిష్టతను సంపాదించుకుంది. 2025 ఆగస్టు 9న పాడేరులో జరిగిన ఆదివాసీ దినోత్సవాల్లో, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు సమక్షంలో జీసీసీ, టాటా కన్జూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ద్వారా దేశంలో తొలిసారిగా "సేంద్రియ సాల్యూబుల్ కాఫీ ఉత్పత్తి ప్రారంభం కానుంది. మౌలిక వసతుల బలోపేతం కోసం, నర్సీపట్నం సమీపంలోని మాకవరపాలెం మండలం, శెట్టిపాలెం గ్రామంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుచేస్తోంది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12 ఎకరాల భూమిని కేటాయించి, రూ.10 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి మరియు మార్కెట్ వ్యాప్తిని పెంచుతుంది. జీసీసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారి మాట్లాడుతూ ఈ అవార్డు మన గిరిజన రైతులు, సిబ్బంది త్యాగం, అంకితభావానికి చిహ్నంమని కొనియాడారు. అరకు వ్యాలీ కాఫీ ఒక బ్రాండ్ మాత్రమే కాదు అది గిరిజనుల గౌరవానికి, భారతదేశ గర్వానికి ప్రతీక అన్నారు. గ్లోబల్ మార్కెట్లలో జి.సి.సి. అరకు వ్యాలీ కాఫీని విస్తరించడంలోను, మన రైతులకు మరింత గొప్ప పురోగతిని సులభతరం చేయడానికి ఎ.ఐ తో సహా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడం జరుగుతుందన్నారు. అరకు కాఫీ కార్యకలాపాలను విస్తరణ, సేంద్రియ ధ్రువీకరణకు స్వయంగా పర్యవేక్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, మార్గదర్శకత్వం, మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్ట్ హెల్త్ కార్డు రెన్యువల్ కు నిధులు మంజూరు

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** జర్నలిస్ట్ ల హెల్త్ కార్డులు రెన్యువల్ కు నిధులు మంజూరు జేసినట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. జర్నలిస్టు ల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్య పథకం రెన్యువల్ కొరకు మూడు లక్షల ఏభై ఐదు వేల రూపాయలు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. జిల్లా లో సెప్టెంబర్ 2025 నెలలో రెన్యువల్ చేసుకున్న అక్రిడిటేషన్ స్లిప్ కలిగి ఉన్న జర్నలిస్ట్ లు జిల్లా సమాచార పౌర సంబందాల అధికారి కార్యాలయం లో వారి వివరాలు అందజేసి హెల్త్ కార్డులు రెన్యువల్ చేసుకోవాలని తెలియజేసారు.

## విశాఖ సెంట్రల్ జైల్ ను సందర్శించిన అధికారులు

**ఆరిలోవ, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** విశాఖ సెంట్రల్ జైల్ లో శనివారం బోర్డు ఆఫ్ విజిటర్స్ సమావేశాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చెన్నంశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీయుత జిల్లా కలెక్టర్, జిల్లా ఎక్జిక్యుటివ్ మేజిస్ట్రేట్, డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ , జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, జిల్లా సాంఘిక సంక్షేమాదికారి, జిల్లా వ్యవసాయాధికార, జిల్లా ఉపాధికల్పనాధికారి, జిల్లా పారిశ్రామికాధికారి హాజరయ్యారు. అనంతరం స్వర్ణముఖి , ప్రాణహిత బ్లాక్, జనరల్ కిచెన్, జైలు లోపల ముద్దయిలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీయుత సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, కారాగార పర్యవేక్షనాధికారి, ఉప పర్యవేక్షనాధికారులు, జైలర్స్ పాల్గొన్నారు.



## డిఎస్సీ ఎంపిక అభ్యర్థుల నుండి అభ్యంతరాల స్వీకరణ

**విశాఖ సిటీ, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** ఇటీవలే ప్రభుత్వం నియామకం జరిపిన మెగా డి.ఎస్.సి- 2025 అభ్యర్థుల ఎంపికపై అభ్యర్థుల నుండి అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారులు ప్రకటనలో తెలిపారు. డి.ఎస్.సి- 2025 తుది ఎంపిక జాబితాలను ఈ నెల 15న విడుదల చేసి అధికారిక వెబసైట్లో ఉంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎంపిక జాబితాలో అభ్యర్థులకు ఎటువంటి ఫిర్యాదులు, అభ్యంతరాలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు నడుం బిగించింది. జిల్లా స్థాయి పోస్టుల ఎంపికకు సంబంధించి సంబంధిత జోనల్ ఆర్జేడి మరియు ఆ జోన్లోని ఇద్దరు జిల్లా విద్యా అధికారులుతో కూడిన జోనల్ కమిటీను జోన్ లేదా రాష్ట్ర స్థాయి పోస్టులకు సంబంధించి ముగ్గురు రాష్ట్ర స్థాయి అధికారులతో రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ రీడ్రెసల్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ జోనల్ స్థాయి మరియు రాష్ట్ర స్థాయి కమిటీలు 15 రోజులలో తమకు అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరిస్తారని ప్రకటన తెలిపింది. అభ్యర్థులు జోనల్ కమిటీ నిర్ణయంపై సంతృప్తి చెందనట్లయితే రాష్ట్ర స్థాయి కమిటీకి అప్పీల్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ అభ్యంతరాలను సమర్పించేందుకు సంబందిత జోన్ కమిటీ లేదా రాష్ట్ర స్థాయి కమిటీని సంప్రదించవచ్చున్నారు. ఒక వేల రాష్ట్ర స్తాయి కమిటీ తీర్పు పై కూడా అభ్యర్థి ఆసంతృప్తి ఉంటే తుది అప్పీల్ కోసం ఫైనల్ అప్పీలేట్ అథారిటీ (పాఠశాల విద్యా సంచాలకులు) వద్ద అర్జీ చేసుకోవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులను, అభ్యంతరాలను 30 రోజుల్లో పరిష్కరించడం జరుగుతుంది. ఫైనల్ అప్పీలేట్ అథారిటీ నిర్ణయం చివరి నిర్ణయంగా పరిగణించబడుతుంది.

మెగా డి.ఎస్.సి- 2025 అభ్యర్థులు తమ ఎంపికకు సంబంధించి ఏమైనా ఫిర్యాధులు,అభ్యంతరాలు ఉన్నట్లైతే 25 అక్టోబర్2025లోపు సంబందిత జోన్, రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ రీడ్రెసల్ కమిటీలకు సంప్రదించాలి. 25 అక్టోబర్, 2025 లోపు వచ్చిన ఫిర్యాదులను , అభ్యంతరాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందనీ తరువాత వచ్చిన ఫిర్యాధులను, అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొనబడవన్నారు.అభ్యర్థులు తమ ఫిర్యాదులు/ అభ్యంతరాల ప్రింటెడ్ హార్డ్ కాపీను సంబంధిత కమిటీకి పంపించాలి. అదే ఫిర్యాదులు ఈ- మెయిల్ ద్వారా సంబంధిత కమిటీకి పంపించవలసి ఉంటుంది.

## పోటీ పరీక్షల కోచింగ్ టెండర్లకు ఆహ్వానం

**విశాఖ సిటీ, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్ పోటీ పరీక్షల కోచింగ్ నిర్వహణకు ప్రముఖ కోచింగ్ సంస్థల నుండి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తూ శనివారం ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమం అక్టోబర్ 2025 నుండి తిరుపతి, విశాఖపట్నంలోని స్టడీ సర్కిళ్లలో ఎస్సీ ఐబీపీఎస్-ఆర్ఆర్బి, ఐబీపీఎస్ (పీవోస్, క్లర్కులు) మెయిన్స్/ టైర్-2 స్థాయి పరీక్షలకు ఉచిత కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు విశాఖపట్నం జిల్లా సమన్వయకర్త జి.గేస్ ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఎస్సీ- 80%, ఎస్టి-6%, బీసీ-10%, ఓసి-4%, పిడబ్ల్యూడి-3% కోచింగ్ సంస్థలు నిరూపిత ఫలితాల అనుభవం, ప్రామాణిక మెటీరియల్, క్రమబద్ధమైన మూల్యాంకన పద్ధతులను కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులు సంబంధిత పత్రాలు, రూ.50,000/- తిరిగి చెల్లించదగిన ఈఏండితో అక్టోబర్ 10 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని, అదే రోజు 5:15 గంటలకు టెండర్లు తెరవబడతాయన్నారు. వివరాలకు డైరెక్టర్, ఏపీ స్టడీ సర్కిల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవన్, అరండల్పేట, విజయవాడను సంప్రదించవచ్చని, మరిన్ని వివరాలకు 6303443409 నెంబర్ కు సంప్రదించవచ్చని తెలిపారు. టెండర్ ఫారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు లభ్యమవుతాయని ఆమె తెలియజేశారు.

# ప్రజల సౌకర్యార్థం మురుగు నీటి కాలువలు నిర్మించండి

**-తాగునీటి నాణ్యతా పరీక్షలు నిత్యం పరిశీలించండి**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** ప్రజల సౌకర్యార్థం మురుగునీటి కాలువల నిర్మాణం పనులు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 6వ జోన్ 70, 87 వార్డులలో పర్యటించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 70వ వార్డులోని టీ వి ఎన్ కాలనీ లో నాలుగు వీధులకు సంబంధించి కాలువలు లేక మురుగు నీరు పోయే మార్గం లేనందున ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. నాలుగు వీధులకు సంబంధించి మురుగు నీరు ఆ ప్రాంతంలో గల ఒక నివాసితుని ప్రైవేట్ స్థలము వద్ద అడ్డంకి ఏర్పడడం వలన నివాసితుల నివాసాల ముందు మురుగునీరు నిలిచిపోతుందని ,తద్వారా బోరు నీరు కలుషితమవుతుందని , దోమలు అధికంగా వృద్ధి చెంది అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా..., కమిషనర్ స్పందిస్తూ, మురుగు నీరు ప్రైవేట్ వ్యక్తి స్థలం మార్గం ద్వారా ప్రధాన కాలువకు వెళ్ళవలసిన అవసరం ఉన్నందున ఆ స్థలం గుండా వెంటనే కాలువ నిర్మాణం చేపట్టి ప్రధాన కాలువకు అనుసంధానం చేసి ఆ కాలనీలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మురుగునీరు సాఫీగా పారేలా కాలువ నిర్మాణం చేపట్టాలని జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. శేషాద్రి కి కమిషనర్ ఆదేశించారు. అలాగే ప్రైవేటు వ్యక్తి స్థలంలో కాలువ నిర్మాణం చేపడుతున్నందున ప్రత్యామ్నాయంగా ఆ స్థల యజమానికి ఇప్పటికే ప్రతిపాదించిన టిడిఆర్ జారీ ప్రక్రియకు సంబంధించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సిటీ ప్లానర్ మీనా కుమారికి కమిషనర్ ఆదేశించారు.

# కష్టపడే వారికి వైసీపీలో గుర్తింపు..

**- వాసుపల్లికి గజమాలతో సత్కరించిన సన్యాసిరావు**

**- అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై పవన్ స్పందించాలి**

**- మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్**



**విశాఖపట్నం, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే వారికి వైసీపీ అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే, దక్షణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. స్టేట్ బూత్ వింగ్ సెక్రెటరీ గా 38వార్డు మాజీ వార్డ్ ప్రెసిడెంట్ శంఖాబత్తుల సన్యాసిరావు నియమితులైన సందర్భంగా ఆసీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి ని కలిసి గజమాలతో సత్కరించారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒంటెద్దు పోకడితో రాక్షస పాలన చేస్తోందన్నారు. బాలకృష్ణ అసెంబ్లీలో అన్నయ్య చిరంజీవిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కనీసం పవన్ కళ్యాణ్ నోరు మెదపలేకపోయారన్నారు. నెత్తికి కళ్ళద్దాలు పెట్టుకొని షర్టు బటన్ తీసి రౌడీలా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినీ అవమానిస్తూ మాట్లాడిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే ప్రజలే బాలకృష్ణకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని గుర్తుంచుకోవాలన్నారు. సన్యాసిరావు మాట్లాడుతూ దక్షణ నియోజకవర్గ ప్రజలకు అండదండగా ఆపద్బాంధవుడిగా నిలిచిన తమ నేత వాసుపల్లి గణేష్ కుమార్ ప్రోత్సాహంలో పార్టీ పెద్దలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైసీపీ అధికారంలో తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో 38 వార్డ్ యూత్ ప్రెసిడెంట్ చేపల నూకరాజు (బుడ్డి), వార్డ్ మహిళా ప్రెసిడెంట్ సారిపిల్లి అరుణ, చిన్ని కృష్ణ,వల్లి శ్రీను, చేపల రాజు,సౌత్ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,వార్డ్ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ కోసం తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలోని బుచ్చిరాజుపేట, చందనాడ, డి.ఎల్.పురం, రాజయ్యపేట మరియు వేంపాడు గ్రామాలలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ వారు ప్రతిపాదించిన వార్షిక 8.2 మిలియన్ టన్నుల సామర్థ్యం గల నూతన సంఘటిత ఉక్కు కర్మాగారం స్థాపనకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం శనివారం చందనాడ రెవిన్యూ గ్రామ పరిధిలోని తుమ్మలపేట గ్రామంలో నిర్వహించారు. సభా ప్రాంతాన్ని అంతా కూడా అత్యంత రక్షణ వలయంగా మార్చి భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ చేయడం పట్ల పలు ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. స్వేచ్ఛగా ప్రజల మధ్య నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని బారికేడ్లు పెట్టీ , అడుగుకో పోలీసులు పెట్టి ప్రభుత్వం అనుకున్నదే చేయాలనే రీతిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయడంపై పలువురు నుండి భిన్న స్వరాలు వినిపించాయి.స్టీల్ ప్లాంట్ ఏర్పాటు విషయమై పర్యావరణ ప్రభావం గురించి ప్రజాభిప్రాయ సేకరణ నక్కపల్లి మండలంలోని ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామాల ప్రతినిధులు, పర్యావరణ స్వచ్ఛంద సంస్థలు, విద్యావేత్తలు, సాధారణ ప్రజలు ప్రాజెక్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో సంభవించే పర్యావరణ మార్పులు, ఈ ప్రాంతంపై ఉండే ప్రభావం గురించి



తమ అభిప్రాయాలు, సూచనలు మరియు అభ్యంతరాలు వ్యక్తపరిచారు. అదే సమయంలో, పర్యావరణ ప్రభావంతో పాటు ఉపాధి, నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ తదితర అంశాలను ప్రస్తావించారు. ప్రాజెక్టుకు సంబంధించిన పునరావాస చర్యల్లో భాగంగా, బోదుగల్లం గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పాటు పై ఇప్పటివరకు జరిగిన పురోగతిని ప్రజలకు తెలియజేస్తూ, ప్రజల సూచనలను తగు విధంగా పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగుతామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో, నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి రమణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎస్.నరసింహారావు, భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్ డి అనిత, నక్కపల్లి తహసిల్దార్ మూర్తి పాల్గొన్నారు.

### అమెరికాలో అంతర్జాతీయ విజిటర్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్

# ఏయూ ప్రొఫెసర్ ఎంపిక

**విశాఖపట్నం, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొఫెసర్ కు అరుదైన గౌరవం లభించింది. భారతదేశం నుంచి మాజీ ప్రధానుల తర్వాత ఒక ఆచార్యునికి ఈ తరహా గౌరవం దక్కడం ఇదే ప్రథమం. అమెరికా ప్రభుత్వం నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ఒకటైన ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్ (ఐవీఎల్పీ)లో పాల్గొనడానికి డా. బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ మేకా జేమ్స్ స్టీఫెన్ ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 18 వరకు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో జరగనున్న ఈ కార్యక్రమంలో భారతదేశం నుండి ఏకైక ప్రతినిధిగా ప్రొఫెసర్ స్టీఫెన్ పాల్గొంటున్నారు. కార్యక్రమంలో భాగంగా మూడు వారాల పాటు అమెరికాలోని వాషింగ్టన్ డి.సి, సాన్ డియోగో-కాలిఫోర్నియా, ఫీనిక్స్-ఆరిజోనా, నార్త్‌కరో లీనా రాష్ట్రాలను సందర్శించి యూనివర్సిటీ ఎంగేజ్‌మెట్ అనే అంశముతో కూడిన కార్యక్రమములలో పాల్గొంటారు. విభిన్న అంశాలపై నిర్వహించే కార్యక్రమాలు, సదస్సులలో పాల్గొని భారత దేశం తరపున ప్రత్యేక ప్రసంగాలు అందిస్తారు.అదే విధంగా వీరిని అమెరికా ప్రభుత్వ అతిధులుగా ఆహ్వానిస్తూ ప్రత్యేక వీసాను (జే - 1) సైతం అమెరికా ప్రభుత్వం మంజూరు చేసింది.



-ఏయూ నుంచి ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్‌కు అరుదైన గౌరవం




## ఖైదీలతో ముచ్చటించిన జిల్లా అదనపు జడ్జి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఖైదీలకు బెయిల్ కోసం లాయర్లను ఏర్పాటు చేయాలా లేదా మీరు ఏ లాయిర్లతో మాట్లాడారా అని జిల్లా 3వ అదనపు జడ్జి సి.హెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్ పాలకొండ సబ్ జైల్లో ఉన్న ఖైదీలతో మాట్లాడి అడిగారు. శనివారం పాలకొండ సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి కె.హరిబాబుతో కలసి పాలకొండ సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలతో మాట్లాడుతు ఇక్కడ మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా మీకు ప్రతి వారం డాక్టర్స్ వచ్చి వైద్య పరీక్షలు జరుపుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.. అనంతరం జైలు గదులు కిచెన్ స్టోర్ రూమ్స్ పరిశీలించారు ఈ కార్యక్రమం లో జైలు సూపరింటెండెంట్ బి జోగులు హెడ్ వార్డర్స్ రమణయ్య బి.విజయకుమార్ సిబ్బంది నాగరాజు, హేమసుందర్, సత్యారావు, పోలీస్ గార్డ్ రిప్పన్ రావు లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

### శంబర గ్రామంలో ఇళ్ల స్థలాల

## దరఖాస్తు పరిశీలించిన సబ్ కలెక్టర్



**మక్కువ, సెప్టెంబర్ 27, (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి శనివారం సందర్శించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన పలువురు ఇళ్ల స్థలాలు కొరకు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వాస్తవ పరిస్థితులను పునః పరిశీలించేందుకు సబ్ కలెక్టర్ శంబర గ్రామాన్ని సందర్శించి నేరుగా లబ్ధిదారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వెంట మక్కువ తహసిల్దార్ కె.భరత్ కుమార్ కూడా ఉన్నారు.

## పోషణ మా కార్యక్రమంలో పౌష్టికాహారం ప్రదర్శన



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** పోషణ మా కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం జరుగుతోందని... అదేవిధంగా గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అంద జేస్తున్న పౌష్టికాహారంగా విధిగా తీసుకోవాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెదగుడబ సెక్టార్ సూపర్వైజర్ పి.బంగారమ్మ అన్నారు.ఎనిమిదవ రాష్ట్రీయ సంపూర్ణ పోషణ మా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదగుడబ ఐసి డిఎస్ సెక్టార్ పరిధిలోని పెదగుడబ గ్రామంలో ఆయా గ్రామాల అంగన్వా డీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం పౌష్టికాహార ప్రదర్శన కార్యక్రమము ను నిర్వహించారు.ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.బంగారమ్మ పౌష్టికాహారం గురించి వివరించారు.అనంతరం జరిగిన సమా వేశంలో సూపర్వైజర్ పి బంగారమ్మ మాట్లాడుతూ పౌష్టికాహార నిర్వ హణపై మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మాలను నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో అంగన్వాడీ వర్కర్లు పెదగు డబ అంగన్వాడి వర్కర్ చింతాడ గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గొడామును తనిఖీ చేసిన కలెక్టర్






**పార్వతీపురం,సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** త్రైమాసిక తనిఖీలో భాగంగా ఈవిఎం గొడామును గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకరరెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం గొడాము భద్రతకు చేపడుతున్న చర్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. సీసీ కెమెరాల ద్వారా భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈవీఎం గొడాముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు ఉండాలని, ఈవీఎంలు, వీవీప్యాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గొడామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు రాజకీయ పక్షాల ప్రతినిధులకు తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు మాసాలకు (త్రైమాసిక) ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గొడామును పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈవీఎం గోడౌన్ వద్ద లాగ్ బుక్ లను పరిశీలించి, లాగ్ బుక్ లో అందరికీ అర్థమయ్యేలా వివరాలు నమోదు చేయాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను, భద్రతా సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, తహశీల్దార్ కె.సురేష్, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో ఆరోగ్య, ఎదుగుదల సమస్యలు సకాలంలో గుర్తించాలి

### ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్





**పార్వతీపురం రూరల్,సెప్టెంబర్27, మేజర్ న్యూస్ :** చిన్నారుల్లో ఆరోగ్యపరమైన ఎదుగుదల సమస్యలు సకాలంలో గుర్తించి చికిత్స అందించాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. మండలంలో గంగాపురం, కోరి, ఎమ్ఆర్ నగరం గ్రామాల్లో శనివారం సందర్శించారు. వైద్య సిబందితో కలిసి అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఆర్.బి.ఎస్.కె లో బాగంగా ప్రస్తుతం కొనసాగుతున్న పిల్లల హెల్త్ స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీసి పిల్లల్లో ఆరోగ్యపరమైన సమస్యలను ఖచ్చితంగా గుర్తించాలన్నారు. ఆన్లైన్ నమోదు తీరు పరిశీలించారు. పిల్లల ఎదుగుదల వివరాల రికార్డులు అంగన్వాడీ కేంద్రంలో పరిశీలించి,పిల్లల బరువు,ఎత్తు నివేదికలు ప్రతీ నెలా నమోదు అవుతున్న తీరు తనిఖీ చేశారు.అక్కడ పరికరాలతో పిల్లల బరువు,ఎత్తు గుర్తించి రికార్డులో గణాంకాలతో గమనించారు.నివేదికలు ఖచ్చితంగా గుర్తించాలని,పోషకాహార లోపం గుర్తించిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పిల్లల తల్లిదండ్రులను సమావేశపరిచి ఎప్పటికప్పుడు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో నిర్ధారణ పరీక్షలు,మందుల లభ్యతపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గంగాపురంలో హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్య,అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ చిన్నారుల ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలని, 4డిలు అయిన ఎదుగుదలలో ఆలస్యం, వైకల్యాలు, వ్యాధులు, పుట్టుకతో సంక్రమించే లోపాలు గుర్తిస్తే జిల్లా కేంద్రంలో ఉండే బాలల సత్వర చికిత్సా కేంద్రంలో(డిఈఐసి) చేర్చాలని, ఇందుకు ఆర్.బి.ఎస్.కె వాహనాన్ని సద్వినియోగం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డెమో సన్యాసి రావు, వైద్య సిబ్బంది భారతి,దుర్గమ్మ,దమయంతి,అంగన్వాడీ సిబ్బంది శ్రీదేవి, రవణమ్మ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 104 జిల్లా మేనేజర్ ఆకస్మిక తనిఖీ



సీతానగరం మండలం, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ : 104 వాహనం వైద్య సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని 104 జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణ అన్నారు. శనివారం వెంకటాపురం (కామాంధ్రవలస) గ్రామంలో జరుగుతున్న 104 వైద్య శిబిరాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు పలు వివరాలను అడిగి వాహనం లో అన్ని రికార్డులు, మందుల లభ్యతను పరిశీలించారు. వాహనాన్ని తనీఖీ చేసి, పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలందించాలని ప్రజలకు ఎటువంటి మందులు కొరత లేకుండా చూసుకోవాలని అలాగే వాహనాము కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి ఏదయినా మేజర్ ప్రాబ్లమ్స్ ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని. తీసుకుని వచ్చినట్లైతే, వెంటనే అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని, ఆదేశించారు. వారి పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , వైద్య సిబ్బంది,104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో కొలువు సాధించిన ఏజెన్సీ గిరిజన యువకుడు

### ఒకేసారి కానిస్టేబుల్, ఉపాధ్యాయ పరీక్షలో ఉత్తీర్ణత




**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 27(మేజర్ న్యూస్) :** మండలంలోని చెముడుగూడ పంచాయతీ, అడ్డంగూడ గ్రామానికి చెందిన గిరిజన యువకుడు ఆరిక వంశీ కిరణ్ ప్రభుత్వ ఉద్యోగాలలో కొలువుల జాతర సాధించాడు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన డి ఎస్ సి పరీక్షలను రాసి అర్హత సాధించాడు. గత నెలలో నిర్వహించిన సివిల్ కానిస్టేబుల్ పరీక్షలలో కూడా మంచి ప్రతిభ కనబరిచి ఎంపికయ్యాడు. వంశీ కిరణ్ ఒకే సమయంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామస్తులు అభినందించారు. అయితే డీఎస్సీ పరీక్ష ఉత్తీర్ణత కావడంతో ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నాడు. ఇటీవల విజయవాడలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చేతుల మీదుగా టీచర్ అపాయింట్మెంట్ ఆర్డర్ అందుకున్నాడు.

## అమ్మ అనుగ్రహంతో ఆధ్యాత్మిక సాయం



**భోగాపురం, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** ముల్లోకాలను ఏలే జగన్మాతను దర్శించుకోవడం గొప్ప భాగ్యమని, ఎక్కడైతే ఆధ్యాత్మికం ఉంటుందో అక్కడే దైవానుగ్రహం ఉంటుందని ఏఎంసి మాజీ డైరెక్టర్ శీరపు సత్యవతి అన్నారు. తన భర్త గురునాథ్‌తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం బాగుండడమే కాకుండా మన ప్రాంత ప్రజలు కూడా బాగుండాలనే ఆశతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి కోలాట బృందానికి కొత్త చీరలను అందజేసి భక్తి భావం చాటుకున్నారు.

## కొట్యాడలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



**లక్క వరపు కోట, సెప్టెంబర్27 (మేజర్ న్యూస్) :** మండలంలోని కొట్యాడ గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో శివాలయం ప్రాంగణంలో శ్రీ దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ నెల 22 నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభం కాగా ప్రతి రోజు అమ్మ వారికీ కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది అని కమిటీ సభ్యులు తెలిపారు కాగా శనివారం అమ్మ వారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ ఉత్సవాలు అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## బాడంగి సిహెచ్‌సిలో రక్త దాన శిబిరం




**బాడంగి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శనివారం రక్తదాన శిబిరం వైద్యుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ రక్తదాన శిబిరంలో సుమారు 76 మంది స్వయంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెర్లాం,రామభద్రపురం ఎస్ఐ లు, పాత్రికేయులు సత్యనారాయణ సైతం రక్తదానం చేశారు.

## నేటి నుంచి సామాజిక తనిఖీలు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** ఈనెల 28 నుంచి 19వ విడత సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎఓ సుదర్శన రావు వెల్లడించాడు. నెల్లిమర్ల మండలపరిషత్ కార్యాలయంలో శనివారం సామాజిక తనిఖీలపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 28 నుంచి అక్టోబర్ 15వ తేది వరకూ డిఆర్‌పిలు, ఆర్పీలు క్షేత్రస్థాయిలో ఆడిట్ చేస్తారని చెప్పారు. సామాజిక తనిఖీలు పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో ఏపీఓ రామారావు, డిఆర్పీలు, ఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆవు మాంసం విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

**నెల్లిమర్ల, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** ఆవు మాంసం విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ఏపీ గో సంరక్షణ సమైఖ్య రాష్ట్ర కార్యదర్శి కేదారిశెట్టి సత్యనారాయణ కోరారు. ఈమేరకు శనివారం నెల్లిమర్ల తహశీల్దార్ శ్రీకాంత్ కి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ విజయనగరం కంటోన్మెంట్ నుంచి ఆవు మాంసం తీసుకొచ్చి మండలంలోని గ్రామాలలో విక్రయిస్తున్నారని చెప్పారు. కంటోన్మెంట్ నుంచి తీసుకొచ్చి ఆవుమాంసం తీసుకొచ్చి కసాయి దళిత వాడల్లో విక్రయాలు చేస్తారని చెప్పారు. సారిపల్లి గ్రామం నుంచి పశువుల అక్రమ రవాణా చేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు. జీఓ నెంబరు 44 ప్రకారం జంతు సంక్షేమ కమిటీ సమావేశాలు ప్రతి మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించాల్సి ఉండగా రెండు సంవత్సరాలుగా సమావేశం నిర్వహించలేదన్నారు. సమావేశాలు ఏర్పాటు చేయని యెడల కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. వినతిపత్రం అందించిన వారిలో గో సంరక్షణ కమిటీ మండల అధ్యక్షురాలు బీమపల్లి



సంధ్యారాణి, కార్యదర్శి రేణుక, పొన్నూరు రమణమ్మ ఉన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యం





**బాడంగి, సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్) :** గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెక్టార్ సూపర్వైజర్లు పిలుపునిచ్చారు. శనివారం బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ ఆధ్వర్యంలో, డొంకిన వలస గ్రామం మరియు రేజేరు సెక్టార్ సూపర్వైజర్ ఎ. శ్రీదేవి ఆధ్వర్యంలో వాడాడ గ్రామ సచివాలయాల పరిధిలో "స్వస్త్ నారీ –ససక్త్ పరివార్" కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించగా, వాడాడ పీహెచ్సీ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిపించుకోవాలని సలహా ఇచ్చారు. ఈకార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇఎన్‌టి, కంటి, రక్తహీనత, మధుమేహం, దంత, ప్రసూతి సంబంధ పరీక్షలు నిర్వహించారు. అలాగే పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిలు సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు 10 రోజుల ఇంటర్న్ షిప్ కార్యక్రమం ప్రారంభం



**బాడంగి, సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్) :** బాడంగి జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 1 వరకు పదిరోజులపాటు వొకేషనల్ విద్యలో శిక్షణ అందించేందుకు ఇంటర్న్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతూ భవిష్యత్తు వృత్తి జీవితానికి అవసరమైన నైపుణ్యాలు అలవర్చుకునే అవకాశాన్ని పొందుతున్నారు. రిటైల్, సూపర్ మార్కెట్స్, సేల్స్, కస్టమర్ రిలేషన్ రంగంలో కె. వెంకటరమణ, ఎలక్ట్రానిక్స్ మరమ్మత్తులు (టీవీ, ఫ్యాన్స్, మిక్సీ, ఫ్రిజ్, ఎసి) రంగంలో గొంగాడ దినేష్, ఐటి విభాగంలో డిజిటల్ సేవలు, పౌరసేవలు, సచివాలయానికి సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్లపై శిక్షణను ఎస్. హసీనా అందిస్తున్నారు. రామభద్రపురం, బాడంగి పరిసర ప్రాంతాల్లోని సూపర్ మార్కెట్స్, షాపులు, కార్యాలయాల్లో ఈ ఇంటర్న్షిప్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ శనివారం ఓ సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ, "విద్యార్థులు పాఠశాల స్థాయి పాఠ్యాంశాలకు మించి పరిశ్రమలు, సేవా సంస్థలు, సాంకేతిక రంగాల్లో అనుభవం సొంతం చేసుకోవడం ద్వారా భవిష్యత్తు వృత్తి జీవితానికి అవసరమైన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల బాధ్యతా భావం అలవర్చుకుంటారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వొకేషనల్ శిక్షకులు వెంకటరమణ, దినేష్, హసీనా తో పాటు స్థానిక వ్యాపారవేత్తలు జి. శ్రీనివాసరావు, ఇ. సునీత, వై. బాలరాం, రామినాయుడు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వైభవంగా మృత్యుంజయ పాసుపతహోమం

**లక్క వరపు కోట, సెప్టెంబర్28 (మేజర్ న్యూస్) :** మండలం లో వివిధ గ్రామాలలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు కొట్యాడ ఎల్ కోట తలారి జమ్మదేవి పేట రంగా రాయ పురం గ్రామాలలో ఈ ఉత్సవాలను అమ్మ వారి పూజలను భక్తి శ్రద్ధ లతో నిర్వహిస్తున్నారు ఎల్ కోట గ్రామం లోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శ్రీ గురు బృందం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి వెంకటేశ్వర్ల దివ్యోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రము నిర్వహిస్తున్నారు ప్రతి రోజు అమ్మ వారికి ఆయా అవతారం ప్రకారం అలంకరణ పూజలు హోమం కుంకుమ పూజలు నిరాటంకముగా వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారం లో అమ్మ వారికి పూజలు నిర్వహించడం తో పాటు మృత్యుంజయ పాసు పత హోమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది సాయంత్రం శ్రీ హరి శర్మ మహిళల చే అమ్మ వారికీ సామూహిక కుంకుమ పూజలు చేయించి అమ్మ వారి అవతార విశేషాలు మృత్యుంజయ పాసు పత హోమం యొక్క విశిష్టను తెలిపారు అనంతరం ప్రసాద పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య



# సినీ నటుడు బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి



**బొబ్బిలి, సెప్టెంబర్ 27: మేజర్ న్యూస్ :** అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ శ్రీ చిరంజీవిని ఉద్దేశించి వ్యంగ్యంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. తనను తాను అతీత శక్తిగా భావించుకుంటూ నందమూరి బాలకృష్ణ గ మెగా కుటుంబంపై గతంలో కూడా అనేక సార్లు అవమానకరంగా మాట్లాడటం జరిగింది. వివాదాలకు దూరంగా ఉండే మా చిరంజీవి ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. అభిమానులుగా మేము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించాము. బాలకృష్ణ కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలైనప్పుడు అండగా నిలుచుంది. ఆయన కుటుంబం అధికారంలోకి రావడానికి అహర్నిశలూ కృషి చేసింది మెగా కుటుంబమే అన్న విజ్ఞత మరిచి, అధికార మదం తలకెక్కించుకున్న బాలకృష్ణ నేడు చట్టసభల్లో సైతం చిరంజీవి ప్రతిష్టను దిగజార్చేవిధంగా మాట్లాడేందుకు తెగించారు. ఈ వ్యాఖ్యలు మా దైవం చిరంజీవి గారిని సైతం బాధించాయని ఆయన ప్రతిస్పందన ద్వారా అర్థమవుతోంది. మరోసారి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే మెగా అభిమానుల తీవ్ర ఆగ్రహాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంటుందని విన్నవిస్తున్నాం. చిరంజీవి అభిమానులుగా మేము సైతం బాలకృష్ణ వైఖరిని, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే బాలకృష్ణ స్పందించి, బహిరంగ క్షమాపణలు తెలపాలని డిమాండ్ చేస్తున్నాం.బొబ్బిలి టౌన్ వైడ్ మెగా ఫ్యామిలీ అభిమానులు తరుపున లంక రమేష్ జిల్లా చిరంజీవి యువత ప్రధాబున కార్యదర్శి,, బొబ్బిలి టౌన్ వైడ్ మెగా ఫ్యామిలీ అధ్యక్షులు బొబ్బిలి అఖిల భారత చిరంజీవి యువత పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని బాలకృష్ణని మెంటల్ ఆసుపత్రిలో చేర్చాలి



**చీపురుపల్లి సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** సినీ హీరో నందమూరి బాలకృష్ణ కు మతిస్థిమితం లేని కారణంగా మెంటల్ ఆసుపత్రిలో చేర్చాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. గత మూడురోజులు క్రితం శాసనసభలో హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ శాసన సభ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని వ్యక్తిగతంగా విమర్శలు చేస్తూ మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించు కునే విధంగా వాక్యలు వున్నాయని దీన్ని సమాజంలో వున్న ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. స్థానిక పార్టీ కార్యాలయం లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో జిల్లా వైసీపీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ మాట్లాడారు. చట్టసభలు అంటే రాజ్యాంగం లో ఒక గౌరవ ప్రధమైన స్థానం వుందని బాలకృష్ణ లాంటి వాళ్ళు చెడగొడుతున్నారన్నారు. గతంలో కూడా బాలకృష్ణ ఒక స్టేజి మీద మాట్లాడుతూ ఆడపిల్ల కనిపిస్తే ముద్దు అయినా పెట్టాలి, కన్ను అయినా కొట్టాలి అని మహిళా లోకాన్నే కించపరచే విధంగా మాట్లాడిన వ్యక్తికి శాసనసభ్యుడుగా అవకాశం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. అంతే కాకుండా తన ఇంట్లో సినీ నిర్మాత బెల్లం కొండ సురేష్ పై గన్ తో కాల్పులు జరిపిన నేరంలో తప్పించుకోవడానికి మతిస్థిమితం లేదని వైద్యుల ధృవపత్రం సంపాదించి జైలుకు వెళ్లకుండాతప్పించుకున్నాడన్నారు. ఇటువంటి వారిని సభ్య సమాజం లో తిరగనిస్తే ప్రమాదం కనుక అతనికి గతంలో మెంటల్ సర్టిఫికెట్ వుంది కనుక మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే చట్టసభల్లో ఇలా ఎవరిమీద అయినా ఆన్ పార్లమెంటరీ వర్డ్ మాట్లాడితే వారి మీద తగిన చర్యలు తీసికోవాలని, రాజ్యాంగ విలువలు కాపాడాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో వైసీపీ నాయకులు రెల్లి శివ, కోరుకొండ దాలయ్య, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, గవిడి కల్కి జీవన్, ఇప్పిలి తిరుమల, చిన్నరాము, ఎంపీటీసీ ఆదినారాయణ, సర్పంచ్ పోలరాజు, కర్ణపు ఆది, రమేష్ వెంకీ, నాగచైతన్య, సత్యం పాల్గొన్నారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అన్న సమారాధనలో సిరమ్మ



**విజయనగరం టౌన్,సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** విజయనగరం, నగర పాలక సంస్థ పరిధి లోని అశోక్ నగర్ లోని పైడితల్లి అమ్మవారు గుడిఎదురుగా జరుగుతున్న దుర్గా శరన్నావరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధన కార్యక్రమంనకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్. ఆర్.సీ.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. దుర్గా శరన్న వరాత్రి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో అక్కడికి చేరుకున్న సిరమ్మను ఉత్సవ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి , కండువా తో ఆమెను సత్కరించారు. అనంతరం ఆమె అక్కడకు వచ్చిన భక్తులకు స్వయంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పుష్కర శర్మ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ దుర్గా దేవి అనంతమైన శక్తీ గల అమ్మవారని ఆమెను భక్తి శ్రద్దలతో కొలిస్తే మంచి ఫలితాలుంటాయని అన్నారు . విజయనగరం జిల్లా వాసులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని ఆమె అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, దుర్గాదేవి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లచ్చింపేటలో ఘనంగా అంబలం పూజ

**లక్కవరపుకోట సెప్టెంబర్28 (మేజర్ న్యూస్) :** మండలంలోని లచ్చంపేట గ్రామంలో గల శ్రీ సాయి భవాని పీఠంలో శనివారం వేద పండితులు నేతేటి మధు కుమార్ శర్మ ఆధ్వర్యంలోశ్రీ దుర్గా దేవి అంబలం పూజ శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి భవానీ మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సుమారు 2 వేల మంది భవాని లు ఈ పూజలో పాల్గొని దుర్గమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి భజనలు అమ్మ వారి కీర్తనలతోఅమ్మ ను కీర్తిస్తూ పర్వశించి పోయారు ఈ సందర్భంగా లచ్చం పేట గ్రామం లోని ప్రజలు పిల్లలు పెద్దలు కూడా ఈ పూజలోఅది సంఖ్య లో పాల్గొన్నారు విచ్చేసిన అందరికి బిక్ష ను మధు కుమార్ శర్మ బృందం ఏర్పాటు చేశారు.



# శ్రీ దాడితల్లి గుడిలో ఆరవ రోజు దేవి నవరాత్రి ఉత్సవాలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 27: మేజర్ న్యూస్ :** బొబ్బిలి శ్రీ దాడి తల్లి ఆలయం లో శనివారం ఆరవ రోజు దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారం లో అమ్మవారికి పూజలు అర్చకులు పిండిప్రోలు మణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

# మహిళల ఆరగ్యోంకు ప్రభుత్వం పెద్దపీట



**రామభద్రపురం, సెప్టెంబరు 27 మేజర్ న్యూస్ :** మహిళల ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పీహెచ్సీ వైద్యాధికారి దిలీప కుమార్ అన్నారు. మండల కేం ద్రంలో స్వస్థరీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు పాత్ర చాలా కీలకమని, వారు బాగుంటేనే కుటుంబం అంతా బాగుంటుందన్నారు. ముఖ్యంగా మహిళలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన మహిళల కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో మహిళలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై విస్తృత ప్రచారం చేయాలి



**విజయనగరం కార్పొ రేషన్ సెప్టెంబర్ 27: మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీలో మార్పుల వల్ల ప్రజలకు చేకూరిన లాభాల గురించి విస్తృ తంగా ప్రచారం చేయా లని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య చెప్పారు. శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రిసార్ట్స్ పర్సన్స్, వీఆర్వోలు, సచివాలయ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పేరిట అక్టోబర్ 19 వరకు నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా జీఎస్టీ తగ్గడం ద్వారా కలిగే లాభాలు గురించి అట్టడుగు స్థాయి ప్రజల వరకు తెలియజేయాలని,తద్వారా వారి కొనుగోలు శక్తిని పెంచాలని సూచించారు. గతంలో 28%, 18%, 12% ఉన్న జీఎస్టీ రేట్లు ఇప్పుడు 5% లేదా 0%కి తగ్గిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సుమారు 923 వస్తువులపై ఐదు శాతం లేదా జీరో శాతం జీఎస్టీ మాత్రమే ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఓ పెంటపాటి సీతారామమూర్తి, టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి పూజలు



**రామభద్రపురం, సెప్టెంబరు 27 (మేజర్. న్యూస్) :** మండలలో కొత్తరేగ సాయినగర్‌లో ఉన్న దుర్గాదేవి ఆలయంలో అరికతోట బూసయవలస శనివారం అమ్మా లలితాత్రిపురసుందరి.అవతారం అమ్మా విశేష పూజలు నిర్వహిం చారు. అమ్మవారిని అలంకరిం చడం తోపాటు కుంకుమ పూజలు కూడా చేపట్టారు. ఆలయ పూజారి బాదంపూడి విశ్వేశ్వరశర్మ ఆధ్వర్యం లో మహిళా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయపూర్ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో గరివిడి వాసి మృతి



**చీపురుపల్లి సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** చత్తీస్గడ్ రాష్ట్రం రాయపూర్‌లో గోదావరి స్టీల్ ప్లాంట్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర ప్రమాదంలో గరివిడి పట్టణానికి చెందిన కె.ప్రసన్న కుమార్ (45) మృతి చెందారు. మృతుడు ప్రసన్న కుమార్‌కు భార్య భవాని, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటన పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం తెలియడంతో గరివిడి పట్టణమంతా విషాద ఛాయలు అలముకున్నాయి.

## పాముల వలసలో పశు వైద్య శిబిరం

– 250 పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు



**తెర్లాం, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాముల వలస లో జరిగిన పశు వైద్య శిబిరం శనివారం విజయ వంతం గా నిర్వహించారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ జె.నరేంద్ర కుమార్ అధ్వర్యంలో పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు నిర్వహించారు.అదే విధంగా నంద బలగ గ్రామంలో కూడా పశువైద్య శిబిరం నిర్వహించి టీకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరం ద్వారా మీ పాడి పశువులకు సంక్రమించే వ్యాధుల నివారణ కు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పాటు ఆయా గ్రామాల సర్పంచులు గులిపల్లి శ్రీనివాస రావు సర్పంచ్ ప్రతినిధి చప్ప ఈశ్వర రావు టిడిపి తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి అమరపు సురేష్ నంద బలగ ఎం.పి.టి.సి. అక్కేన నూకం నాయుడు ఆయా గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

# పట్టాలెక్కిన అమృత్ భారత్ రైలు

– జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, సెప్టెంబర్ 27: మేజర్ న్యూస్ :** అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ను శనివారం మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్, రైల్వే డివిజనల్ కమర్షియల్ సీనియర్ మేనేజర్ కె. పవన్ కుమార్ ప్రారంభించారు. ముందుగా రంభోత్స కార్యక్రమంలో రైల్వే అధికారుల ఆహ్వానం మేరకు పాల్గొన్న పట్టపణ మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్ బాబు ను దుస్సాలువతో రైల్వే అధికారులు సత్కరించి సన్మానించారు. ఈ నూతన ఎక్స్ ప్రెస్ రైలు

బ్రహ్మపుర– ఉద్నా మద్య నడిచే ఈ రైలు బరంపురం నుంచి పలాస మీదుగా విజయనగరం చేరుకొని, అక్కడ నుంచి బొబ్బిలి మీదుగా సూరత్ చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు.ఈ రైలు ను శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్చువలుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు ఒడిసా, ఛత్తీస్ గడ్, మహారాష్ట్ర, గుజరాత్ తదితర పట్టణాలు మీదుగా ఈ రైలు రాక పోకలు జరుగుతాయని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు మాట్లాడుతూ బొబ్బిలి రైల్వే స్టేషన్ లో ఈ నూతన ఎక్స్ ప్రెస్ ఆగడం ఎంతో సంతోషంగా ఉందని, దీనికి బొబ్బిలి ప్రజల తరపున రైల్వే అధికారులు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ రైల్వే స్టేషన్ లో మరిన్ని ఎక్స్ ప్రెస్ రైలు నడపాలని, మరిన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో దుర్గాదేవి



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలం లోని పలు గ్రామాల్లో దుర్గమ్మ తల్లిని వివిధ రూపాల్లో కొలుస్తూ ఆధ్యాత్మిక చింతనతో భక్తులు పునీతమవుతూనే ఉన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆరువ రోజైన శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో దర్శనం ఇవ్వడంతో గ్రామాల్లో భవానీ పీఠాలు దుర్గమ్మ వేద ఘోషతో మార్మోగాయి. పూసపాటిరేగ హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ ప్రాంగణంలో భవానీ పీఠం ఆధ్వర్యంలో దుర్గమ్మ తల్లిని శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్యాస్ ఏజెన్సీ యజమాని, భాజపా నియోజకవర్గ ఇన్చార్జి అయిన బూర్ల శ్రీధర్ ఆధ్వర్యంలో భవాని భక్తులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమం తో పాటు కుంకుమ పూజలు, దేవి ఖడ్గమాల, లలిత సహస్రనామాల పారాయణాన్ని నిర్వహించారు. పూసపాటి రేగ దుర్గాదేవి ఆలయంలో దుర్గాదేవి అమ్మవారికి శ్రీ లలితా దేవి అమ్మవారి రూపంలో దర్శనం ఇవ్వగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పేరాపురంలో భవాని పీఠం ఆధ్వర్యంలో భవానీ భక్తులు శ్రీ లలిత దేవి రూపంలో ఉన్న దుర్గమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించి నిజరూప దర్శనాన్ని అందించారు.

అమ్మవారికి లలితా సహస్రనామ కుంకుమ పూజలతో పాటు లలితా సహస్రనామాల పారాయణాన్ని కూడా భవానీ భక్తులు నిర్వహించారు. కుమిలి ద్వాదశ దేవాలయంలో ఉన్న కాళికాదేవి అమ్మవారికి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదరావు కామేశ్వరి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి శుద్ధోతిక స్నానంతో పాటు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలతో పాటు లోక శాంతిని కోరుతూ ప్రత్యేక హోమాలను నిర్వహించారు. కొప్పెర్లలో భవానీ పీఠం ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజలతో పాటు లలితా సహస్రనామాల పారాయణాన్ని భక్తులు నిర్వహించారు.

## పారాది గ్రామంలో పోషణ్ మహా కార్యక్రమం: పాల్గొన్న పిఓ విజయలక్ష్మి





**బొబ్బిలి, సెప్టెంబర్ 27 :** మండలంలోని పారాది గ్రామంలో శనివారం పోషన్ మహా కార్య క్రమం నిర్వహిం చారు. ఇందులో భాగంగా పారాది లో జరిగిన కార్యక్రమంలో సిడిపిఓ జై విజయలక్ష్మి మాట్లాడుతూ బ్రెస్ట్ కెన్సర్ ప్రారంభ దశలో గుర్తిచటం జరుగుతుందని చెప్పారు. సెల్ఫ్ చెకింగ్ చేసుకునే విధానం డౌట్ ఉంటే ఆరోగ్య సిబంది కి తెలియపరచాలి అని చెప్పటం జరిగినది. పోషకాహర కిట్ లో గర్భిణీ పిల్లలుకి ఇస్తున్నా ఐటమ్స్ వాళ్లకు ఇష్టమైన విధంగా వంటలు ఎలా చేసుకోవాలి అనేవిషయం స్టాల్ లో వంట పదార్ధాలు ప్రదర్శన చేసి చెప్పటం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నానేశ్వరి ధనుజయ్ గారు. మాజీ సర్పంచ్ అల్లాడ భాస్కర్ రావు గ్రామ పెద్దలు న్యూట్రిషన్ స్టాల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ భారద్వాజ్, సెక్టార్ సూపర్వైజర్ ఎం సుబ్బలక్ష్మి,హెల్త్ స్టాఫ్ అంగన్వాడి టీచర్స్, తల్లులు, పురుషులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...

**సీతానగరం సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై ఎం రాజేష్ అందించిన వివరాలు ప్రకారం మరిపి వలస గ్రామంలో సిరిపురపు రాము(54) రోడ్డు దాటుతుండగా పార్వతిపురం నుండి బొబ్బిలి వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో రోడ్డుపై పడిపోవడంతో తలకి చెయ్యికి దెబ్బలు తగిలాయి చికిత్స నిమిత్తం బొబ్బిలి హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు ఈ సంఘటనపై మృతుడు కుమార్తె సిరిపురపు రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గిరిజన వైటిసిలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి





పార్వతీపురం, సెప్టెంబర్,27, మేజర్ న్యూస్ : ఐటిడిఏ పరిధిలో గిరిజన వై టి సి లో గర్భిణీలు కోసం పనిచేస్తున్న సిబ్బంది ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్ జీతాలు విడుదల చేయాలనీ గిరిజన సంఘాలుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ గుమ్మ లక్ష్యం పురం సాలూరు వైటీసీలో గిరిజన గర్భిణీలు కోసం ఏడు సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. కానీ వాళ్లకి అరకో కొరకు జీతాలు ఇచ్చి ఇప్పటివరకు పని చేయించుకున్నారు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మీరు ఇక నుండి గిరిజన గర్భిణీ కోసం సేవలు చేయవలసిన అవసరము లేదని తెలియజేసియున్నారు.మేము మా గిరిజన గర్భిణీలు కోసం ఏడు సంవత్సరాల నుండి ఎటువంటి ప్రతిఫలము ఆశించకుండా మా జీతాలు ఎప్పుడు వేసిన మేము ఉన్నామంటూ మా గిరిజనులకు సేవ చేసుకుంటామంటూ ఇప్పటి వరకు పని చేసి ఉన్నారు.కానీ ఈ గిరిజన వైటీసీలో గర్భిణీలు కోసము మా ప్రాణాలు లెక్కచేయకుండా కరోనాతో పోరాటం చేసి గిరిజనుల కోసం గిరిజన గర్భిణీల కోసం సేవలు అందించినందుకు ఇదే మాకు ప్రతిఫలం అని గిరిజన సంఘాలుగా మేము ప్రతిఘటిస్తున్నామన్నారు.గిరిజన గర్భిణీలు కోసము గిరిజన సంఘాలు అభిప్రాయాలు సలహాలు సూచనలు తీసుకున్నామన్నారు.గత పిఓ డాక్టర్ లక్ష్మీ షా ఆచరణలోనికి తెచ్చి ఒక గుర్తింపు వచ్చి నేషనల్ హెల్త్ మిషన్ వారు పరిశీలన చేసి నేషనల్ అవార్డు కూడా ప్రకటించిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము అలాగే అంబేద్కర్ పిఓ కూడా పూర్తిగా పరిశీలన చేసి గిరిజన గర్భిణీలకు సేవలు అందించాలని నియమించడం జరిగిందని తెలియజేస్తున్నామన్నారు.2018 నుండి 2025 వరకు ఇప్పటివరకు సేవలు కొనసాగిస్తున్నారు.ఇప్పుడు సడన్ గా మేము మా కుటుంబాలు పిల్లలు రోడ్లు పడే పరిస్థితులు ఏర్పడుతుంటాయి వాళ్లకి అర్థం కాని పరిస్థితి మా గిరిజనుల సంస్థ అయిన ప్రాజెక్ట్ అధికారి దృష్టి పెట్టి వాళ్లకి ఉద్యోగ భద్రత కల్పించి గిరిజన వై టి సి గర్భిణీ గృహ వసతి లో యధావిదంగా కొనసాగే విధంగా ఆలోచన చేయాలని కావున శ్రీయుత పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కి పలువురు గిరిజన సంఘాలుగా మేము కోరుతున్నమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఇంటికుప్పల రామకృష్ణారావు ట్రైబల్ రైట్స్ ఫోరం ( టి ఆర్ ఎఫ్ )జిల్లా అధ్యక్షులు, ఆరిక చంద్రశేఖర్ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు, పల్ల సురేష్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, దుక్క సీతారాం గిరిజన సంక్షేమ శ్రామిక సంఘం, రొబ్బా లోవరాజు ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, పాలక రంజిత్ గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి,బి. వి. రమణ, సంగం,గుమ్మలక్ష్మపురం ,సాలూరు గిరిజన గర్భిణీలు వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

# మిరాకిల్ కళశాలు అధ్యాపకులు అల్లు వెంకటేశ్వరరావుకు డాక్టరేట్



**భోగాపురం, సెప్టెంబర్ 27: మేజర్ న్యూస్ :** మండలంలోని భోగాపురం మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు అల్లు వెంకటేశ్వరరావుకు గీతం యూనివర్సిటీ పీహెచ్ డి ప్రధానం చేసింది. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ డిజిటల్ ఇమేజ్ ఫోరెన్సిక్స్ అనే అంశంపై పరిశోదన చేసినందుకు ఈ పట్టా అందుకోవడం శుభ పరిణామం అన్నారు. కళాశాల డీనన్ డాక్టర్ బెహర శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ మీడియా డిజిటల్ మీడియాలలో వచ్చే ఫోర్జరీ ఫోటోలను, వీడియోలను గుర్తించి వాటిని పర్యవేక్షించి తగు సూచనలు చేసే విధంగా పరిశోధన కొనసాగిం దని ప్రస్తుత సమాజానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, విభాగాధిపతులు వెంకటేశ్వరరావుని అభినందించారు.

## మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ హర్షనీయం

– ఎంఈవో–1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్) :** మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం చాలా హర్షణీయమని, రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి ఈ పోస్టుల భర్తీ ఎంతో దోహదం చేస్తుందని ఎంఈవో 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం అన్నారు. శని వారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో ఖాళీగా ఉన్న 15,941 ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీ పారదర్శకంగా నిర్వహించి, 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసి, ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. గత ఐదేళ్లుగా ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థుల కుటుంబాల్లో నారా లోకేష్ మెగా డీఎస్సీ ద్వారా వెలుగులు నింపారని సామల సింహాచలం అభివర్ణించారు. డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించుటలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావుల కృషి ప్రశంసనీయమని ఎంఇఓ–1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ బుక్కాలు పేర్కొన్నారు.

## పీఎం ఆవాస్ యోజన ఇంటి బిల్లులు మంజూరు చేయాలి

– శాసనసభ సమావేశాల్లో ఎమ్మెల్యే జగదీశ్వరి

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 27(మేజర్ న్యూస్) :** కురుపాం నియోజకవర్గంలోని 2014– 19 మధ్య కట్టిన 2767 ఎన్టీఆర్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇంటి బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అసెంబ్లీలో కోరారు. నాన్ షెడ్యూల్డ్ జాబితాలో ఉన్న దుడ్డుఖల్లు, టీకే జమ్మూ , పిటిమండ, గుమ్మడిగూడ పంచాయతీలను షెడ్యూల్డ్ ఏరియాలోకి మార్చాలని కోరారు. రేగిడి, వట్టిగెడ్డ, గుమ్మడి గెడ్డలను అనుసంధానం చేయాలన్నారు.



# ఆక్రమణ దారులకు సెక్షన్ సెవెన్ నోటీసులు జారీ

– మక్కువ తహాశీల్దార్ , కె భరత్ కుమార్ – ఆక్రమంగా నిర్మించిన షాపులకు విద్యుత్ కనెక్షన్లు కూడా మంజూరు చేసేశారు – మక్కువ గ్రామపంచాయతీ నుండి పోర్జీ సంతకాలతో దృవ పత్రాలు జారీ చేసినట్టు బోగట్టా.? – విద్యుత్ శాఖ కూడా ఆక్రమిత షాపులకు ఏకంగా మీటర్లు ఏర్పాటు చేసిన వైనం – జగనన్న కాలనీ సమీప బడ్డీలకు విద్యుత్ కనెక్షన్ లపై తహాశీల్దార్ విస్మయం.! –ఆక్రమణ షాపులకు విద్యుత్ కనెక్షన్లుపై దర్యాప్తు కు పలువురు డిమాండ్







మక్కువ, సెప్టెంబర్ 27, (మేజర్ న్యూస్) : ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని షాపులు నిర్మించడంతో మక్కువ మండల తాహీశీల్దార్ కె భరత్ కుమార్ శనివారం తమ సిబ్బందితో పరిశీలించారు. ముందుగా జగనన్న కాలనీ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డును అనుసరించి నిర్మించిన షాపులను ఆయన పరిశీలించారు. తదుపరి చెముడు రోడ్డులో ఆర్ అండ్ బి రోడ్డును, ప్రభుత్వ చెరువును (వెంకట బైరసాగరం) ఆక్రమించి నిర్మించిన షాపుల నిర్మాణాలను ఆయన తన సిబ్బందితో పరిశీలించారు. భైర సాగరం ప్రాంతంలో ఏర్పాటుచేసిన ప్రతి షాప్‌కి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడాన్ని ఆయన పరిశీలించారు. అంతేగాక ఇటీవల కాలంలో జగనన్న కాలనీలో నాలుగు షాపులు ఏర్పాటు చేయగా అందులో రెండు షాపులకు ఇప్పటికే విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడం విశేషం. ప్రభుత్వ స్థలములో అక్రమంగా షాపులు నిర్మించడమే గాక, సదరు షాపులకు ఏకంగా విద్యుత్ కనెక్షన్లే మంజూరు చేయడం, మీటర్ల సైతం షాపులకు ఏర్పాటు చేయడంపై తహాశీల్దార్ విస్మయం చెందారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ భూ అక్రమణ హక్కుల చట్టం 1905 ప్రకారం, సెక్షన్ ఏడు నోటీసులను ఆక్రమణదారులకు జారీచేనున్నమని ఈ సందర్భంగా తహాశీల్దార్ కె భరత్ కుమార్ తెలిపారు. నోటీసులు జారీ చేసిన తదుపరి గడువులోపు అక్రమ నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. భైరసాగరం ప్రదేశంలో అక్రమంగా నిర్మించిన షాపు నిర్వాహకులు రోడ్డుపై బోర్డులు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా, ప్రమాదాలు కూడా జరుగుతున్నా యని ఈ సందర్భంగా పలువురు తాహాసిల్దార్ కి తెలిపారు. సాధారణంగా అన్ని సక్రమంగా ఉన్న ఒక గృహానికి విద్యుత్ మీటర్ మంజూరు చేయడానికి ఇటు పంచాయతీ అధికారులు, ఇటు విద్యుత్ శాఖ ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తారు. అటువంటిది ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, అక్రమంగా రోడ్డుపై వరకు నిర్మించిన షాపులకు విద్యుత్ కనెక్షన్ మంజూరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ వ్యవహారంలో గ్రామపంచాయతీ తోపాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాత్ర ఉన్నట్టు వ్యవహారాన్ని బట్టి బహిర్గతమవుతుంది. అంతేకాకుండా విద్యుత్ కనెక్షన్ మంజూరుకు తొలి దశగా గ్రామపంచాయతీ నుండి దృవపత్రం మంజూరు చేయాల్సి ఉంది. అయితే అక్రమంగా నిర్మించిన షాపులకు గ్రామపంచాయతీ ఏవిధంగా ధ్రువ పత్రం మంజూరు చేసిందన్న దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పంచాయతీ ధ్రువపత్రం ఫోర్జరీ సంతకాలతో కొంత మంది సదరు షాపుల నిర్వాహలకు ఇచ్చినట్టు తెలియ వచ్చింది. ఇందుకుగాను వేలాది రూపాయలు చేతులు మారినట్టు తెలిసింది. ఈ వ్యవహారంలో ఇటు గ్రామ పంచాయతీ తోపాటు అటు విద్యుత్ శాఖ సిబ్బంది వేలాది రూపాయల ఆర్థించి, సదరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన షాపులకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసినట్టు బోగట్టా.! దీనిపై సంబంధిత శాఖల అధికారులు లోతుగా దర్యాప్తు సాగిస్తే.? మరిన్ని వాస్తవాలు వెలుగు చూడ గలవని పలువురు కోరుతున్నారు. జగనన్న కాలనీ సమీపంలో ఆర్అండ్‌బి రోడ్డును ఆక్రమించుకొని ఇప్పుడి ప్పుడే అక్రమంగా నిర్మిస్తున్న షాపులను నియంత్రించక పోతే రానున్న రోజుల్లో భైరసాగరం పరిస్థితి దాపురిస్తుం దని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యం లో అధికారి యంత్రం జోక్యం చేసుకొని , జగనన్న కాలనీ సమీపంలో నిర్మిస్తున్న అక్రమ షాపుల నిర్మాణా లపై తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉండగా.. కొంతమంది ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి , తదుపరి సదరు స్థలాలను లేదా నిర్మించిన షాపులనూ లక్షలాది రూపాయలకు విక్రయించుకోవడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. ఈ నేపథ్యంలోనే జగనన్న కాలనీ సమీపంలో కూడా కొంతమంది ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి , తదుపరి లక్షలాది రూపాయలకు అమ్మకాలు జరుపుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలియ వచ్చింది. ఈ అక్రమాల వ్యవహారంపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

# సూపర్ జిఎస్‌టి... సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

**– మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి – వచ్చే నెల 19వ తేదీ వరకు గ్రామాల్లో అవగాహన సదస్సులు**

**– జిఎస్టీతో కలిగే లబ్దిని ప్రజలకు వివరించనున్న అధికారులు**



గరుగుబిల్లి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్: జిఎస్‌టి తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి కలిగే లబ్ధిపై ప్రజలకు వివరించేందుకు వచ్చే నెల స 19 వరకు మండలంలో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించను న్నామని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. ఈమేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు అవగాహన సదస్సులను పగడ్బందీగా నిర్వహిం చేందుకు మండల స్థాయి అధికారుల ను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. జీఎస్‌టి 2.వ్ర కింద ప్రజలకు కలిగే ప్రయోజనాల అవగా హన కార్యక్రమాల నిర్వహణపై ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకులపై జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఏమేర లబ్ది చేకూరనుందో ప్రతీ కుటుంబానికి తెలియ జేయ నున్నామన్నారు. ఇందుకు ప్రభుత్వం నాలుగు వారాల పాటు ప్రతీ వారం ఒక నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించినట్లు చెప్పా రు. ఇందులో భాగంగా ఈనెల 29 వరకు ఇంటింటికీ సంక్షేమ ఫలాలు పేరుతో నిత్యావసర సరుకులు, మందులు, విద్య, స్టేషనరి, వస్త్రాలు, క్రీడా సామాగ్రి, రవాణా కొనుగోళ్ల ద్వారా కలిగే లబ్దిని గ్రామస్థాయిలో ఎస్. హెచ్. జి మహిళలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితర అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించ నున్నామన్నారు. అక్టోబర్ 7న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు వ్యాసరచన పేర్కొన్నారు. 10, 13న వ్యాపార వేత్తలతో సెమినార్లు, స్వదేశీ వస్తువులపై ప్రదర్శన, ద్విచక్ర వాహనాలతో ర్యాలీలు నిర్వహిం చనున్నామని పేర్కొన్నారు.

అక్టోబర్ 14న భవన నిర్మాణ సామాగ్రి, కాంట్రాక్టర్లకు కలిగే ప్రయోజనాలపై ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమా లు చేపట్టనున్న మన్నారు. 15న పర్యాటకం, ఆతిధ్యాలపై కలిగే లబ్ధిపై సాండ్ ఆర్ట్, వివిధ శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా పర్యాటకులకు అవగాహన కలిగిం చాలని చెప్పారు. 16న రవాణా, లాజిస్టిక్స్ రంగంలో కలిగే లబ్దిని రవాణా కంపెనీల ద్వారా చిన్న వాహనాలతో ర్యాలీలు, వీధుల్లో సభలు ఏర్పాటుచేయాలని సూచించారు. 17న బొమ్మలు, క్రీడా సామాగ్రి కొనుగోళ్లలో కలిగే ప్రయో జనాలపై ప్రదర్శనలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. అక్టోబర్ 18న ఇంధ నం, ఆటోమొబైల్ రంగాల్లో కలిగే లబ్ధిపై బైక్ ర్యాలీలు, పిఎం సూర్య ఘర్, కుసుమ్ పై ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 19వ తేదీన మండల స్థాయిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో పైడితల్లి వివరించారు. ఈ కార్యక్రమంను పగడ్బందీగా నిర్వ హించేందుకు ఎంపిడిఓతో పాటు మండల తహసిల్దార్ పి బాల, గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమల ప్రసాద్, ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, విద్యాశాఖ అధి కారి పి జోగారావు, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫక్రుద్దీన్, మండల వెలుగు ఏపిఎం పెద్దిరెడ్డి అప్పల నాయుడు తదితర శాఖల అధి కారుల ఆధ్వర్యంలో కార్యక్రమము ను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సమస్యల పరిస్కారం కోసం కృషి చేస్తా : కమిషనర్ రత్నరాజు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీలో లోపాలను సరిదిద్దుతున్నామని, త్వరలోనే పూర్తిస్థాయిలో సంతృప్తికరమైన సేవలందిస్తామని నగర కమిషనర్ రత్నారాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ ఆకుల మల్లేశ్వరి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. 17వ వార్డు కౌన్సిలరు దుప్పాడ పాపినాయుడు మాట్లాడుతూ ఇటీవల నగర పంచాయతీ అవినీతి, ఉద్యోగుల పనితీరుపై బహిరంగంగానే ఆరోపణలు విపిస్తున్నాయన్నారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ తన వద్దకు వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని, ఇంకా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తానని చెప్పారు. నగర పంచాయతీ ఏజెండా చదివి వినిపిస్తుండగా ఏజెండాలో అంశాలను తన దృష్టిలో లేకుండా పొందుపరుస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ ప్రతినిధి అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీనిపై కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, కౌన్సిలరు ప్రతినిధి కొంచాడ అరుణలు కలుగు చేసుకుని నగర పంచాయతీకి సంబంధించిన అంశాలను చైర్మన్‌తో చర్చించాలన్నారు. అనంతరం ఏజెండా చదివి వినిపిస్తుండగా కొన్ని పనులకు సంబంధించి నిధులు వ్యయం, ఇతర వివరాలు సరిగా లేకపోవడంపై కౌన్సిలర్లు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కమిషనర్ సరైనా రీతిలో వివరణ ఇవ్వకపోవడంతో కౌన్సిలర్లు సభను వెల్లిపోయారు. దీనిపై కమిషనర్‌తోపాటు నగర పంచాయతీ సిబ్బంది కలిసి కౌన్సిలర్లతో శాంతి చర్చలు జరిపారు. ఇక నుంచి ఇటువంటి తప్పిదాలను దొర్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సమావేశం సజావుగా సాగింది. దసరా ఉత్సవాలు సందర్భంగా ప్రత్యేకంగా శానిటేషన్ కోసం నిధులు కేటాయింపునకు తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుభాసూరు కాంతా రావు, కె. లక్ష్మీ, కె. రమణ, తుమల లక్ష్మణరావు, పల్లా బానుబాబు తదితరులున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న గోవిందనాయుడుకు పరామర్శ

పరామర్శించిన జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు...

గోవిందనాయుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జడ్పీ వైస్ చైర్మన్

వైకాపా కన్వీనర్ అచ్యుత రావు,మాజీ సర్పంచ్ బలరాంనాయుడు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగూరు గ్రామానికి చెందిన అనారో గ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొంతు గోవింద నాయుడును ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూ జీనాయుడు, రావివలస గ్రామపం చాయతీ మాజీ సర్పంచ్ మరిశర్ల బలరామనాయుడులు శనివారం పరామర్శించారు. మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావుకు స్వయాన బావ అయినటువంటి బొంతు గోవింద నాయుడు గడిచిన కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో ప్రైవేటు ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న విషయ మును తెలుసుకున్న ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడుతో పాటు రావివలస గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బలరామునాయుడులు పరామర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొంతు గోవిందనాయుడు ఆరోగ్య పరిస్థితిని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావును అడిగి తెలుసుకున్నారు.

# గుమ్మలక్ష్మీ పురంలో ఓజీ సినిమా సంబరాలు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 27(మేజర్ న్యూస్) :** జనసేన అరకు పార్లమెంట్ కార్యదర్శి కొణిశ రాజా ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురం లో ఓజీ సినిమా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. అభిమానులు, యువత పటాసులు పేల్చి, కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు అధికారి అనిల్, కొనిస సుధీర్ బాబు, కె. మురళి, కె అనిల్, కోరాడ భార్గవ్,గుడ్ల మణి, సాయి, బి. మధు తదితరులు పాల్గొన్నారు.

# బాడంగిలో నూతన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన తెంటు







**బాడంగి, సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్) :** బాడంగి మండల కేంద్రానికి సమీపంలోని ఎరుకులపాకల గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, గజరాయిని వలస ఎంపీటీసీ పాలవలస గౌరు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి దంపతులు మరియు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కొత్త పెట్రోల్ బంక్‌ను శనివారం బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరు కుటుంబ సభ్యులు చైర్మన్ తెంటు లక్ష్మునాయుడుకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ప్రారంభోత్సవం అనంతరం బుడా చైర్మన్ మాట్లాడుతూ, బాడంగి మండలానికి సమీపంలో పెట్రోలు బంక్ లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఈ కొత్త పెట్రోల్ బంక్ ప్రారంభంతో ఆ లోటు తీరిందని పేర్కొన్నారు. పెట్రోల్ బంక్ దినదినాభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు, బాడంగి ఎస్సై జె. తారకేశ్వరరావు, తహసిల్దార్ కే వరప్రసాద్, పాల్తేరు పిఎస్ఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీ బొంతు త్రినాధనాయుడు, బాడంగి, గజరాయినివలస, తెంటువలస, మల్లంపేట, డొంకినవలస సర్పంచ్‌లు కండి రమేష్, ఎం. సత్యం, టీ. చిరంజీవిరావు, వి. పద్మావతి, వైస్ ప్రెసిడెంట్ కామునాయుడు, ఎంపీటీసీ యజ్జలలక్ష్మి, ఆవు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ, “బాడంగి మండలం తో పాటు బొబ్బిలి నియోజకవర్గంలోని అనేక గ్రామాల నుంచి అధికారులు, పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, ప్రజలు పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి హాజరై ఆశీస్సులు అందించడం మాకు గౌరవంగా ఉంది. వ్యాపారం అభివృద్ధి చెందాలని కోరుతూ ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు” తెలిపారు.

## శ్రీలలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు

### శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రులు సందర్భంగా ప్రత్యేక పూజలు



గరుగుబిల్లి, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్:మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీలలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వ హిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.అదే విధంగా మండల కేంద్రంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయంతో పాటు రావుపల్లి, నాగూరు, శివ్వాం, రావివలస, పెద్దూరు, తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి.మండల పరిధి లోని ఆయా గ్రామాల్లో శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## పాల ఉత్పత్తి పెంపునకు కార్యాచరణ ప్రణాళిక

### పశుసంవర్ధకశాఖ ఇన్‌ఛార్జ్ జేడీ డాక్టర్ దామోదరరావు వెల్లడి



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 27: మేజర్ న్యూస్ :** జిల్లాలో పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపు (ఎస్ హెచ్ జి)లకు డీఆర్ డీఏ ద్వారా పాడి పశువులను కొనుగోలు చేస్తామని పశు సంవర్ధక శాఖ ఇన్ ఛార్జ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నంబాళ్ల దామోదరరావు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా ఎస్ హెచ్ జి ల ద్వారా పాల ఉత్పత్తిని పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేస్తున్నామని శనివారం మేజర్ న్యూస్ ప్రతినిధికి తెలియజేశారు. పాడి పశువుల కొనుగోలు కోసం డీఆర్ డీఏ ద్వారా సబ్సిడీ లేని రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. గత ఏడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరంలో పాలు, మాంసం, గ్రుడ్లు ఉత్పత్తిలో 15 శాతం అదనంగా పెంచాలని లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. గత ఏడాది జిల్లాలో 3,187 మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తి జరగగా, ఈ ఏడాది 3,618 టన్నుల దిగుబడి పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మాంసాన్ని 1913 టన్నుల నుంచి 2062 మెట్రిక్ టన్నులకు, 232 కోట్ల నుంచి 370 కోట్లకు గ్రుడ్లు ఉత్పత్తిని పెంచాలని లక్ష్యంగా నిర్ణయించామని చెప్పారు. జిల్లాలో 10 నుంచి 50 సెంట్లు భూమి ఉన్న రైతుల పొలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాసం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని డాక్టర్ దామోదరరావు చెప్పారు .

# శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో పోలమాంబ దర్శనం

### – ఉత్సవమూర్తులకు ఊంజల సేవ – నేడు పోలమాంబకు సప్త ప్రాకార సేవ





**మక్కువ, సెప్టెంబర్ 27(మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , శంబర గ్రామంలో వేంచేసిన శ్రీ పోలమాంబ అమ్మవారు సరన్నవరాత్రి వేడుకల్లో భాగంగాఆరవ రోజు శనివారం నాడు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు శ్రీ పోలమాంబ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు అందించారు. చదురుకుడిలో అంగరంగ వైభోగంగా జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మండప పునః పూజ, లలితా సహస్రనామ స్తోత్రంలు, శ్రీ చక్ర మేరువుకు పంచామృతాభిషేకములు విశేషము గా నిర్వహించారు. సాయింత్రం అమ్మవారి ఉత్సవ మూర్తులకు ఊంజల సేవ వైభవంగా నిర్వహించారు.

అనంతరం విశేష హెూమములు జరిపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ సిబ్బంది ఉచిత ప్రసాదములు పంపిణీ చేశారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేపట్టారు. 7వ రోజు అయిన షష్టి ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు సప్త ప్రాకార సేవ జరుగునని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పోలమాంబ అమ్మవారికి ప్రీతికరమైన వివిధ రకాల పిండి వంటలు, వివిధ రకాల ఫల జాతులు, వివిధ రకాల స్వీట్లు, పంచామృతాలు వగైరాలతో ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ పోలమాంబ అమ్మవారి చదురు గుడి నుండి కావిడిలతో తీసుకొని వేదమంత్రోచ్చారణలతో, భక్తులు జై జై ద్వానాలు మధ్య ఊరేగింపుగా వనం గుడి అమ్మవారు వద్దకు చేరుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. తదుపరి వనం గుడి వద్ద ఏడు పర్యాయములు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి తదుపరి భక్తులు తెచ్చిన వివిధ రకాల పిండి వంటలు వగైరాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం జరుగుతుందన్నారు. తదుపరి ప్రసాదములను భక్తులకు వితరణ చేయుట జరుగునున్నట్టు వివరించారు. ఈ నేపథ్యంలో భక్తులు యావన్మంది ఆదివారం ఉదయం జరగనున్న సప్త ప్రాకార సేవకు తప్పనిసరిగా హాజరై ఊరేగింపులో పాల్గొని శ్రీ పోలమాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులు పాత్రులై అష్టైశ్వర్యంలు, ఆయురారోగ్యములు పొందవలసిందిగా ఆయన కోరుచున్నారు.

# మక్కువ – సాలూరు రోడ్డు వెంటనే పూర్తి చేయాలి

### – ఇద్దరు మంత్రులు మారిన రోడ్డు గతి మారలేదు – గత ఆరేళ్లగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న నాయకులకు పట్టదా..!
### – పవన్ కళ్యాణ్ హామీలు ఇచ్చి ఏడాది దాటుతున్న గిరిజన రోడ్లు పూర్తికాలేదు.? – మంత్రి సంధ్యారాణి జోక్యం చేసుకొని మక్కువ
### – సాలూరు రోడ్డు పనులు పూర్తి చేయాలి – సిఐటియు నాయకులు కొల్లి గంగు నాయుడు, ఎన్.వై.నాయుడు





**మక్కువ, సెప్టెంబర్ 27 (మేజర్ న్యూస్) :** మక్కువ నుండి బాగవలస మీదుగా వెళ్లే సాలూరు రోడ్డును వెంటనే పూర్తి చేయాలని శనివారం నాడు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మక్కువ మెయిన్ రోడ్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం , సిఐటియు జిల్లా నాయకులు కొల్లి గంగు నాయుడు , ఎన్ వై నాయుడు మాట్లాడుతూ.. సాలూరు నియోజకవర్గం పరిధిలోగల మక్కువ మండలం నుండి ఇద్దరు మంత్రులు మారినప్పటికీ సాలూరు రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదని విమర్శించారు. రోడ్డుపైన పూర్తి కాకపోవడంతో గత ఆరు సంవత్సరాలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో మక్కువ నుండి సాలూరు వెళ్లే ప్రజలంతా మామిడిపల్లి మీదుగా వెళ్ళవలసి వస్తుందని అన్నారు. సాలూరు మండలం తో పాటు మక్కువ మండలం లో ఉన్న అన్ని గ్రామాలకు ఈ రోడ్డు చాలా ఉపయోగకరమైనది. ప్రజల రాకపోకలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు పనులు పూర్తి కాకపోవడం దారుణమని వారి విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత ఏడాది దుగ్గేరు వచ్చినపుడు, దుగ్గేరు , సిరివర రోడ్డు పూర్తి చేస్తామని , మన్యం జిల్లాలో ఉన్న రోడ్లన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి సంవత్సరం దాటుతున్న ఇంతవరకు రోడ్ల పూర్తి కాలేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా మక్కువ నుండి భాగువలస మీదిగా వెళ్లే సాలూరు రోడ్డును మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని లేకపోతే ప్రజలందరినీ కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమానికి ముందు మక్కువ తాహాశీల్దార్ కి వినత పత్రము అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజా సంఘాల కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

### చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# దసరా సంబరాలు సందడి చేసిన చిన్నారులు



**లక్క వరపు కోట సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని తలారి గ్రామ కేంద్రం గా పని చేస్తున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కొట్యాడ తలారి గ్రాలలో సంస్థ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దసరా సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలు దసరా బాణాలు చేత బట్టి దసరా గేయాలు పాడుతూ దసరా ప్రత్యేకతను ప్రచారం చేసారు ప్రతి ఒక్కరికి దసరా శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు దసరా అంటే చెడు మీద మంచి గెలిచిన రోజు గా తెలిపే కదలను ప్రజలకు తెలియజేశారు ఈ సందర్భంగా గుమ్మడి శ్రీనివాసరావు మాట్లాడుతు ఇలాంటి పండగలు ఉత్సవాలకు భారతీయ సాంస్కృతి సంప్రదాయం లో ప్రత్యేకత ఇవ్వడం జరిగింది అని వాటిని ప్రజలకు గుర్తు చేయడం తో పాటు పిల్లలకు ఆయా పండగలు ఆచారాలు ఎలా వుంటాయో తెలిపేందుకు చేయూత సంస్థ ద్వారా ఓ చిరు ప్రయత్నం చేసినట్లు తెలిపారు.

# జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు

**- శాశ్వత భవనాలు ఏర్పాటు చేయండి**

**- శాసన సభ దృష్టికి పాతపట్నం ఎమ్మెల్యేగోవిందరావు.**



**కొత్తూరు, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం లో గల కొత్తూరు పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని శాసన సభ దృష్టికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తీసుకు వచ్చారు. సరైన వసతి సౌకర్యం లేనందువలన కక్షిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కొత్తూరు మండల కేంద్రం లో 2013 సంవత్సరం లో ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ సబ్ జడ్జి కోర్టు మండల పరిషత్ కార్యాలయం భవనాల లో ప్రారంభించారని నేటివరకు శాశ్వత భవనాలు లేక అందులో కోర్టు నడుస్తోందని ఆయన శాసన సభ లో వెల్లడించారు. ఒడిశా ఆంధ్ర సరిహద్దులో గల పాతపట్నం నియోజకవర్గ కేంద్రం లో 1966 సంవత్సరం లో ఆర్ అండ్ బి భవనంలో ప్రారంభించారని నేడు ఆభవనం సిదిలావస్థకు చేరుకొందని,రికార్డులు భద్రపరి చేందుకు,వీలు లేక పోవడం తో కోర్టు నిర్వహణ లో సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే శాసన సభ లో అన్నారు.కొత్తూరు , పాతపట్నం కోర్టులకు శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. మీద్వారా సంభంధిత మంత్రివర్యులు ఎప్పటి లోగా మంజూరు చేస్తారో సభ కు తెలియ జేయాలని కోరారు. త్వరలోనే శాశ్వత భవనాలునిర్మాణానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే ప్రశ్నకు సంభంధిత మంత్రి యన్ యండి ఫరూక్ సమాధానం ఇచ్చారు.

# సచివాలయం, అంగన్వాడీ చుట్టు



**కొత్తూరు, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లో గల సచివాలయం 2 , అంగన్వాడీ కేంద్రం చుట్టూ గల మొక్కలు పొదలను సర్పంచ్ పడాల కృష్ణవేణి ఆధ్వర్యంలో తొలగించారు. గత కొంత కాలం నుండి వాటిని తొలగించక పోవడం వల్ల సచివాలయం ఉద్యోగులు తో అంగన్వాడీ పిల్లలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈరెండు కార్యాలయా ల చుట్టూ పరిశుభ్రం చేయడంతో సచివాలయం , మరియు అంగన్వాడీ సిబ్బంది సర్పంచ్ కు అభినందనలు తెలియ జేశారు

# దుర్గగిరి శిలా శాసన పరిరక్షణకు హామీ..



**నరసన్నపేట, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం దీర్ఘాసి గ్రామంలోని 9వ శతాబ్దం నాటి శిలాశాసన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ ఏడి ఎల్ వెంకట మధు అన్నారు.ప్రపంచ పర్యటన దినోత్సవ ఉత్సవాన్ని శనివారం దుర్గగిరి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ యువజన సంఘ సభ్యులు శిలా శాసన రక్షణ కొరకు భవన నిర్మాణం చేయాలని, దుర్గమ్మ చెరువును సుందరంగా తీర్చిదిద్దాలని, చిల్డ్రన్స్ పార్క్ నిర్మించాలని, దుర్గమ్మ చెరువు ప్రాంతం నుండి కాలనీ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని,దుర్గమ్మ కొండా శిలాశాసన ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచాలని ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన మండల ప్రత్యేక అధికారి పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ కృష్ణ సుమంగళి మాట్లాడుతూ కాలనీ ప్రాంతం నుండి దుర్గమ్మ చెరువు వరకు విద్యుత్ దీపాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బైరి భాస్కరరావు, ఎం.వి. నాయుడు, ఎంపీడీవో రవికుమార్, డిటి ప్రసాదరావు, పర్యాటకశాఖ గైడ్లు అశోక్ కుమార్, మూర్తి, ఇతర ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ వితరణ




**నరసన్నపేట, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బాడీ బిల్డింగ్ లో బహుమతులు సాధించిన పాగోటి సతీష్ కు 15000 రూపాయల నగదు ప్రోత్సాహకం అందజేశారు. నవంబర్ 27 నుండి 29 వరకు తాయిలాండ్ లో జరగనున్న అంతర్జాతీయ స్థాయి పోటీలకు సతీష్ హాజరావుతున్నారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్ సదాశివుని క్రిష్ణ జన్మదినం పురస్కరించుకొని ఆయన గృహం వద్ద జరిగిన కార్యక్రమం లో పై ప్రోత్సాహకం సతీష్ తండ్రి పి వెంకటరమణ కు నగదు అందజేశారు.

కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు టి రత్నాజీ, కార్యదర్శి పి. రమేష్. కోశాధికారి కె రమేష్. జెడ్ సి రమణ సాహు, వూన్న రంగనాథ్, సదాశివుని క్రిష్ణ పలువురు లయన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా తోట సుధాకర్ ప్రసాద్ 24వ వర్ధంతి..



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో రెవెన్యూ టైగర్ కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ 24వ వర్ధంతి కార్యక్రమం స్థానిక రెవెన్యూ భవనం నందు ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్ర్యమంలో జిల్లా రెవెన్యూ సర్వీసుల సంఘం అధ్యక్షులు కె. శ్రీరాములు కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ రెవెన్యూ ఉద్యోగుల కొరకు చేసిన సేవలు రెవెన్యూ సంఘంలో ఆయన క్రియాశీలకంగా పోషించిన పాత్రను కొనియాడుతూ ఆయనకు ఘనమైన నివాళి అర్పించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి.వి.వి యన్.రాజు, ట్రెజరర్ మురళీధర్ నాయక్, ఉపాధ్యక్షులు డి. పద్మావతి, బి.గోపాల్, జాయింట్ సెక్రటరీ జి.రామలింగం, వీఆర్వో ల జిల్లా అధ్యక్షులు బి.రామజీ, సెక్రటరీ జి. డిల్లేశ్వరరావు, విఆర్ఏ ల జిల్లా అధ్యక్షులు జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ ప్రాంగణంలో శక్తి యాప్ అవగాహన



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో శనివారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని శక్తి టీం ఎ ఎస్ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు శక్తి యాప్ ఉపయోగాలను వివరించారు. యాప్ డౌన్లోడ్ చేయించారు. యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్ల పనితీరు వివరాలు, యాప్ సాంకేతిక పరిజ్ఞానాన్ని విసిదీకరించారు. ఆన్లైన్ మోసాలు, మహిళా బాలికా సంరక్షణ చట్టాల గురించి వివరించారు. ప్రయాణ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, అపరిచిత వ్యక్తుల పట్ల వ్యవహరించవలసిన తీరును ప్రయాణికులకు వివరించారు. సెల్ ఫోన్ కు వచ్చే అపరిచిత సందేశాలకు స్పందించవద్దని సూచించారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అకృత్యాలు,నేరాలను వివరించి జాగ్రత్తలు సూచించారు. శక్తి యాప్ తో మహిళలకు అన్నివేళలా రక్షణ ఉంటుందని ఏఎస్ఐ అరుణ్ కుమారి అన్నారు. టీం సభ్యులు పాల్గొన్నారు..

# శక్తి యాప్ తో మహిళలకు సంపూర్ణ రక్షణ



**సారవకోట, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం చిన్న కిట్టాలపాడు గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టెక్కలి డివిజన్ శక్తి టీం ఇన్చార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు శక్తి యాప్ పనితీరు, టోల్ ఫ్రీ నెంబర్లు వివరాలు తెలియజేశారు. శక్తియాప్ తో మహిళలకు సంపూర్ణ రక్షణ లభిస్తుందని, ప్రతి మహిళా చరవాణిలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలని టీం సభ్యులు వివరించారు. ఆన్లైన్ మోసాలు, ట్రాఫిక్ చట్టాలు, పోక్సో చట్టం, మహిళా బాలికా సంరక్షణ చట్టాల గురించి తెలియజేశారు. సెల్ ఫోన్ కి వస్తున్న అపరిచిత సందేశాలకు స్పందించవద్దని, సైబర్ నేరగాళ్లు ఓటిపిలు చెప్పమని అడిగితే స్పందించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిమ్ ఎస్.కె,ఎ. కరుణశ్రీ, శక్తి టీం సభ్యులు సీతమ్మ, సచివాలయ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స చేసి, పునర్జన్మను ఇవ్వండి



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో బేసిక్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ నిర్వహించగా, జిల్లా నలుమూలల నుండి 20 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెడ్ క్రాస్ ప్రథమ చికిత్స శిక్షకులు గొలివి.రమణ, ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వగా, శిక్షణలో భాగంగా హై బీపీ, గుండెపోటు, సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన, ఆపద సమయాల్లో గాయాలు కట్లు కట్టుట, పాముకాటు, తేలుకాటు, గుండెపోటు వచ్చిన వారికి ప్రథమ చికిత్స, కరెంట్ షాకు తగిలిన వారికి చికిత్స, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, ఫిట్స్ వచ్చిన వారికి ప్రథమ చికిత్స ఇటువంటి మరిన్ని అంశాలపై శిక్షణ అందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స నేర్చుకొని, ఆపదలో ఉన్నవారికి ప్రథమ చికిత్స చేసి పునర్జన్మ ఇవ్వాలని రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు బి.చిన్మయ్ రావు, ఏవో.నర్సింగరావు, మేనేజర్ గుణాకర్ రావు, పి.సుజాత ఇతరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి వ్యక్తి మృతి....

**నరసన్నపేట, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం కంబకాయ గ్రామానికి చెందిన కెల్ల రాజారావు (34) గడ్డి మందుతాగి మరణించినట్లు భార్య రామలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజారావు స్వగ్రామం చిగురువలస, సరుబుజ్జిలి మండలం వివాహ అనంతరము అత్తవారింటికి ఇల్లారికం వచ్చినట్లు సమాచారం. భార్య రామలక్ష్మి, ఇద్దరు కుమారులు జితేంద్ర, జయరాజు లతో కలిసి జీవిస్తున్నాడు. రాజారావు ఇంటి బాధ్యత మరిచి తిరుగుతుండడంతో భార్యాభర్తల మధ్య తరచూ చిన్న చిన్న తగాదాలు జరుగుతూ ఉండేవి.22 వ తేదీన రాజారావు భవానిమాల ధరించాడు. 26 ఉదయం సమయంలో భార్య భర్తల మధ్య గొడవ చెలరేగడంతో మనస్థాపం చెంది సాయంత్రం 7 గంటల సమయంలో గ్రామం దగ్గర్లో గల గెడ్డ వద్ద గడ్డి మందు తాగినట్లు కుటుంబ సభ్యులు భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే నరసన్నపేట గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా ప్రాథమిక వైద్యాన్ని అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. రిమ్స్ లో చికిత్స



పొందుతూ శనివారం ఉదయం చనిపోయినట్లు, భార్య రామలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఎస్సై సిహెచ్.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు..

# బాలకృష్ణ తక్షణమే క్షమాపణ చెప్పాలి

**ఆమదాలవలస, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** కోట్లాది మంది ప్రజలకు మంచి చేసి ప్రజా సేవకునిగా, ఆంధ్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి హిందూపురం ఎమ్మెల్యే , సినీనటుడు బాలకృష్ణ అసెంబ్లీ వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని ,దీనికి బాలకృష్ణ తక్షణమే క్షమాపణ చెప్పాలని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ ఆమదాలవలసలో తన కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన చట్ట సభలను గౌరవించాల్సిన భాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పట్ల బాలకృష్ణ బాధ్యతా రాహిత్యంగా మాట్లాడటం సభను అగౌరవపరచడమే అని పేర్కొన్నారు. చిరంజీవిని కామినేని శ్రీనివాస్ పొగిడితే బాలకృష్ణ ఉండలేకపోయాడని, సైకో బుద్ధులు, సైకో ఆలోచనలు బాలకృష్ణవే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీ నటులను తాడేపల్లికి పిలిచి జగన్ అవమానించాడని చెప్పడం అవాస్తవమన్నారు. సొంత అన్నలా చిరంజీవిని జగన్ చూసుకున్నారని, చిరంజీవిని చూసి బాలకృష్ణ ఓర్వలేకపోతున్నారని తెలిపారు. వైఎస్ జగన్ సినీ ఇండస్ట్రీ పట్ల స్పందించిన తీరును స్వయాన చిరంజీవి లేఖ రూపంలో తెలిపారన్నారు. వైఎస్ జగన్ , చిరంజీవి ఇద్దరూ ఎదుట వ్యక్తులను గౌరవించే వారని ,ఎవరికి తక్కువ చేసి మాట్లాడే స్వభావం వారికి లేదన్నారు. సభా పద్ధతులను ఉల్లంఘించి అనుచిత వాక్యలు చేసిన బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# కొత్తూరు లో మెగా రక్తదాన శిబిరం

**కొత్తూరు, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి జన్మదిన పక్షోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన కొత్తూరు మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, ఈ శిబిరంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. స్వస్థ్ నారీ సుశక్తి పరివార్ కార్యక్రమం క్రింద నిర్వహించిన మెగా రక్తదాన 25 మంది రక్తమిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్రాష్ట్రపతి అవార్డు గ్రహీత పింకీ చైతన్య, మండల కన్వీనర్ పొగిరి రవి , బీజేపీ జిల్లా కార్యదర్శి కెదమ యంతి, బీజేపీ సీనియర్ నేత వి ప్రసాదరావు, చోడవరపు బాలకృష్ణ పప్పల నారాయణరావు, ఇప్పిలి జానకిరామయ్య, చోడవరపు నరసింహామూర్తి,తదితరులు పాల్గొన్నారు.



# యాక్షన్ ప్లాన్ తో పారిశుధ్య పనులు మెరుగుపరుచుకోవాలి

**: జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్**

**పలాస, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** నెలవారి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని పారిశుధ్య పనులు మెరుగుపరుచుకోవాలని సిబ్బంది కి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్ సూచించారు.శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి తణిఖీపై వచ్చిన అసిస్టెంట్ కలెక్టర్ మొగిలిపాడు జంక్షన్, కాశీబుగ్గ సంతమైదానం,ఉదయపురం, ఏకాంభరిగుడి వీధి,ఆంధ్రాబ్యాంక్ రోడ్డు పరిసరాలను సందర్శించి శానిటేషన్ జరుగుతున్న తీరును పరిశీలించారు.మున్సిపాలిటీ సరహద్దు గ్రామాలైన ఉప్పరపేట,కాశీబుగ్గ డంపింగ్ యార్డును పరిశీలించారు.డంపింగ్ యార్డులో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ ను పరిశీలించి అంత ఎక్కువగా పేరుకుపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు.అదే విధంగా కాలువల్లో



పేరుకుపోయిన సిల్ట్ తీయించే పద్ధతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్.రామారావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# కోసమాలలో గ్యాప్ సర్టిఫికేషన్ పొలంబడి




**మెలియాపుట్టి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో ఇండి గాప్ సర్టిఫికేషన్ పొలంబడి కార్యక్రమం వ్యవసాయ అధికారులు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు మండేల రామారావు పాల్గొని రైతులకు సలహాలు సూచన చేశారు. ముఖ్యంగా ఈ పొలంబడి కార్యక్రమంలో రైతులకు శాస్త్ర సాంకేతిక వద్దనితోపాటుగా ఎరువులు యాజమాన్యం అలాగే సేంద్రియ ఎరువులు వాడకం, పురుగు మందులు తెగులు మందులు వినియోగం పైన అవగాహన కల్పించడం, క్షేత్రస్థాయిలో స్వల్పకేళికా దీర్ఘకాలిక ప్రయోగాలు ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రీయ పద్ధతి ద్వారా ద్రవ జీవామృతాలు తయారీ పొలంలో వాడుకునే విధానం గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. పొలంబడి కార్యక్రమంలో 30 మంది రైతులు 25 ఎకరాలు ఎంపిక చేసామన్నారు. 14 వారాలు పాటు జరిగే ఈ పొలంబడి కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తూ కోత సమయంలో వాళ్ళ దగ్గర ధాన్యము శాంపుల్ స్వీకరించి టెస్టింగ్ కి పంపించి పురుగు మందుల అవశేషాలు పరీక్ష జరిపి... పాసైన తదుపరి రైతులకు సర్టిఫికేషన్స్ ఇవ్వడం జరుగుతుంది అలాగే ఉద్యానం FPO ద్వారా కొనుగోలు చేయించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్. దాన కర్నుడు, గ్రామ వ్యవసాయ సహాయకుల క్రాంతి, ఉద్యానం ఎష్ఓ సీఈవో భాగ్యలక్ష్మి, ప్రకృతి వ్యవసాయం క్లస్టర్ ఇన్చార్జి జయలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయాల్లో చెంత మురికి నీరు, చీకట్ల చింత

నరసన్నపేట సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణం పరిధిలోని ముఖ్య ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయం, పోస్ట్ ఆఫీస్ ప్రధాన రహదారి మార్గంలో చిమ్మ చీకట్లు



అలుముకున్నాయి. గత పది రోజులుగా ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాలు వెలగక స్థానిక పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయానికి వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని శనివారం రాత్రి స్థానికులు వ్యాఖ్యానించారు. పాదచారులు రాత్రి సమయంలో ఈ రహదారిపై ప్రయాణం చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాములు, విషపు పురుగుల వల్ల ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. తహసిల్దార్ కార్యాలయం నుండి గాంధీనగర్ వైపు వెళ్లే సిమెంట్ రహదారి కంటే మురికి కాలువ నయమని స్థానికులు వ్యాఖ్యానించారు . ఈ రహదారిపై నీరు నిలిచి ఎల్లప్పుడు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఉపఖజానా కార్యాలయానికి వచ్చే విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల చెంత ఇలాంటి పరిస్థితి ఉండడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు చీకట్లు మరోవైపు రోడ్డుపై నిలిచిన మురికి నీరు ఉండడం గ్రామపంచాయతీ పనితీరుకు నిదర్శనం అని పలువురు వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది ఈ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

## భారతదేశాన్ని డెంగ్యూ రహితం చేస్తామని డాబర్ ఓడోమోస్ ప్రతిజ్ఞ



**విశాఖపట్నం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** డెంగ్యూ & మలేరియా నుండి ప్రభావవంతమైన నివారణపై అవగాహనను వ్యాప్తి చేస్తోంది భారతదేశాన్ని డెంగ్యూ రహితంగా మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఓడోమోస్ ఇండియా యొక్క అత్యంత ఇష్టపడే వ్యక్తిగత అప్లికేషన్ దోమల వికర్షక బ్రాండ్ అయిన డాబర్ విశాఖపట్నం ఈరోజు తన మెగా చొరవ చమేకింగ్ ఇండియా డెంగ్యూ రహితం ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ చొరవ కింద, ఓడోమోస్ దేశవ్యాప్తంగా ప్రజలను చేరుకుంటుంది, దోమల కాటు నివారణ గురించి వారికి అవగాహన కల్పిస్తుంది మరియు ఈ వర్షాకాలంలో డెంగ్యూ కలిగించే దోమల నుండి తమను తాము రక్షించుకోవడానికి ఓడోమోస్ దోమల వికర్షక క్రీముల నమూనాలను ఉచితంగా పంపిణీ చేస్తుంది. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా సంఘాలు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను కూడా కవర్ చేస్తుంది. ఈరోజు విశాఖపట్నంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాబర్, డెంగ్యూ కలిగించే దోమల నుండి ప్రభావవంతమైన నివారణ గురించి వారికి అవగాహన కల్పించడానికి రోజరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి 150 మందికి పైగా విద్యార్థుల మధ్య అవగాహన సెషన్ నిర్వహించింది. నగరంలోని ప్రముఖ వైద్య నిపుణుడు ఈ ప్రత్యేక అవగాహన సెషన్‌ను నిర్వహించారు.

## అరకులో ఇసుక నిలువపై తాసిల్దార్ ఉక్కు పాదం



**దుంబ్రిగుడ, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఎటువంటి అనుమతులు పొందకుండా ఇసుక నిలువలు చేసి విక్రయిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని దుంబ్రిగుడ మండల తాసిల్దార్ త్రివేణి అన్నారు. మండలంలోని అరకు సంత గ్రామంలోని ఓ ప్రాంతంలో ఇసుక నిల్వలు చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ శనివారం ఇసుక నిల్వ ప్రాంతాలను పరిశీలన సమీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అరకు సంత గ్రామములోని ఓ ప్రాంతంలో ఇసుక నిల్వ చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తాసిల్దార్ నిలువ ఇసుకపై ఆరా తీశారు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఇసుక అక్రమ నిల్వలను అరికట్టే యోచనలో దాడులు నిర్వహించిన తాసిల్దార్ నిలువ ఇసుకపై ప్రత్యేక విచారణ జరపాలని మండల గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు. తాసిల్దార్ స్థానిక విలేకరులకు ప్రకటనలో తెలిపారు. అక్రమ నిలువ ఇసుకను ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ భవన నిర్మాణాలకు వినియోగించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించినట్టు ఆమె పేర్కొన్నారు. ఏది ఏమైనపటికీ భవిష్యత్తులో అనుమతులు పొందకుండా ఇసుక నిల్వలు చేపడితే సహించేది లేదని ఈ నేపథ్యంలో రవాణా వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహన యజమానులపై శాఖపరమైన చర్యలు తీసుకోక తప్పదని తాసిల్దార్ చెప్పారు. అక్రమ ఇసుక నిలువ ఏడు యూనిట్లు ఉన్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, వీఆర్వో సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి ఆరోగ్య సేవలందించడమే లక్ష్యం

**: జిల్లా మేనేజర్ పొట్నూరు నరేష్**



**అరకులోయ, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఇంటింటికి ఆరోగ్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని భవ్య హెల్త్ సర్వీసెస్ అల్లూరి సీతారామరాజు జిల్లామేనేజర్ పొట్నూరు. నరేష్ తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా ప్రవేశపెట్టిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ ఎన్ ఎస్ పి ఎ) ప్రత్యేక వైద్య శిబిరాన్ని కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నిర్వహణ తీరుతెన్నులను అల్లూరి జిల్లా మేనేజర్ పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ముఖ్య ఉద్దేశంగా పెట్టుకొని విధులు నిర్వర్తిస్తున్నట్టు ఆయన చెప్పారు. 104 వాహనాల ద్వారా సుదూర ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు ప్రాథమిక వైద్య సేవలు అందించాలని నిర్ణయం తీసుకొని పనిచేస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రజలు ఏ సీజన్లో కూడా రోగాల బారిన పడకుండా ఉండేందుకుగాను అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకొని 104 సిబ్బందిని అప్రమత్తం చేసినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు 104 భవ్య హెల్త్ సర్వీసెస్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని జిల్లా మేనేజర్ పొట్నూరు. నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ వంజరపు. శివకుమార్, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ సమర్థి. రవికుమార్, కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కుమార్ రత్న, ఆరోగ్య పర్యవేక్షకురాలు (హెచ్ వి)శరభ. జానకి, పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**– కనకదుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పిటిసి సభ్యుడు బాలయ్య, దేవుడమ్మ దంపతులు**



**చింతపల్లి, సెప్టెంబర్, 27 మేజర్‌న్యూస్:** కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని రంగా సెంటర్ వద్ద కొలువు తీర్చిన కనకదుర్గమ్మ తల్లిని ఆయన శనివారం సతీసమేతంగా దర్శించు కున్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మకు ఆయన సతీమణి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు దేవుడమ్మతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారిని సతీసమేతంగా దర్శించు కోవడం సంతోషంగా ఉందన్నారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు నాయుడు పాల్గొన్నారు.

## పంచదామ క్షేత్రానికి పర్యాటక కేంద్రంగా గుర్తింపు




**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** శనివారం ప్రపంచ పర్యాయ పర్యాటక సందర్భంగా మండలంలో గల చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో నిర్మాణమైన పంచదామా క్షేత్రానికి పర్యాటక కేంద్రంగా గుర్తింపు లభించిందని టెక్కలి ఆర్డిఓ ఎం కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పంచుదామ క్షేత్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గంలో ఆధ్యాత్మికంగా మరియు. పర్యాటకులకు మానసిక ప్రశాంతత కోసం ఈ పంచదామాక్షేత్రం అన్ని హంగులతో నిర్మాణం జరిగిందని అందుకుగాను ఆలయ ధర్మకర్త ఉప్పాడ కనకరాజును ఆయన అభినందించారు. అయితే అంతకుముందు ఆయన ఆలయం మొత్తం తిరిగి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వచ్చే శివరాత్రి నాటికి ఈ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు గాను కలెక్టర్, రాష్ట్ర మంత్రితో చర్చించి అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అయితే గ్రామానికి వచ్చే ముందు రహదారి అస్తవ్యస్తంగా ఉందని దానిని మరమ్మత్తులు చేపట్టాలని అందుకు తమ వంతు కృషి చేయాలని ఆలయ ధర్మకర్త కనకరాజు ఆర్డీవోని కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి మరమ్మతుల చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏదైనా అభివృద్ధి చేయాలంటే అందరి సహకారము అవసరమని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్. ఆర్ అప్పలరాజు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి. కె. ఫణీంద్ర కుమార్. టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజ. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్. పూజారి సత్యనారాయణ. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**: మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు.**



**చింతపల్లి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి పంటకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి టి మధుసూదన్ రావు అన్నారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేతలు పీ జోగారావు, వెంకటేష్, మండల వ్యవ సాయ అధికారి తో కలసి కొమ్మంగి పంచాయతీ ముల్లుమెట్ట, బురిసింగి కొత్తూరు మరియు మడిగుంట గ్రామాలలో వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పంటకు అగ్గితెగులు, ఆకుముడుత పురుగు మరియు పోటాష్ పోషక లోపం వ్యాపించే అవకాశం ఉందన్నారు. అగ్గితెగులు సోకినట్లయితే ట్రైసైక్లేజోలు 0.6గ్రా/ లీ. నీటికీ (ఎకరానికి 120 గ్రా/200 లీ. నీటిలో కలిపి పిచికారీ చేయాలి ): ఆకుముడుత పురుగు నివారణకు గాను క్లోరైపైరిఫోస్ 2.5మీ. లీ /లి. నీటికీ (ఎకరానికి 500 మి. లి ) చేయాలన్నారు. ముదురు ఆకులు, ఎరుపు రంగుగా మారినట్లు గమనిస్తే పోటాష్ పోషక లోపంగా గుర్తించి ఎం ఓ పి (10–12Kg/ఎకరానికి ) వేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఎక్కువగా తెగులు వ్యాప్తి చెందకుండా యూరియా వాడకం తగ్గించుకోవలసింది గా రైతులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ విగ్నేష్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ రైలు పేద మధ్య తరగతి ప్రయాణికులకు వరం

**– కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,ఎమ్మెల్యే శిరీష కృషి ప్రశంసనీయం**

**– పలాస ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు**

**పలాస, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు పేద మధ్యతరగతి ప్రయాణికులకు ఒక వరం వంటిదని,కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ రైలు పలాస లో నిలుపుదల కు వారు పడిన శ్రమ ప్రశంసనీయమని పలాస ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు అన్నారు.అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సేవలను భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు.ఒడిస్సా బ్రహ్మపూర్ నుంచి ప్రారంభమైన అమృత్ భారత్ రైలును పలాస రైల్వే స్టేషన్ లో శనివారం రైల్వే అధికారులతో పాటు స్థానిక కూటమి నాయకులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ రైలులో 22 బోగీలు ఉంటాయని అందులో 12 స్లీపర్,ఎనిమిది జనరల్,రెండు లగేజ్ కోచ్ లు ఉంటాయని అన్నారు.ఈ రైలులో సీసీటీవీ కెమెరాలు,ప్రతి సీటు వద్ద మొబైల్ రీఛార్జింగ్ పాయింట్,సమాచార వ్యవస్థ,బయో వ్యాక్యూమ్ టాయిలెట్లు అలాగే సెన్సార్ కుళాయిలు వంటి సదుపాయాలు ఈ రైలుకు ప్రత్యేకతలు అని అన్నారు.సుదీర్ఘ ప్రయాణానికి అనుకూలమైన,సౌకర్యవంతమైన సీట్లు, ఎల్ఈడి లైట్ లు ఆధునిక డిజైన్లతో ఫ్యాన్లు అలాగే స్విచ్ లు కూడా ఉంటాయని అన్నారు. ఒకేసారి 1800 మంది వరకు ప్రయాణించే సౌకర్యము ఈ రైలులో ఉంటుందని అన్నారు.ఈ రైలు గరిష్టంగా 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందని అన్నారు. ఒడిస్సా లోని బ్రహ్మపూర్ నుంచి గుజరాత్ లోని సూరత్ కు సమీపంలో ఉన్న ఉద్నా రైల్వే స్టేషన్ల మధ్య ఈ రైలు నడుస్తుందని అన్నారు.పేద మధ్యతరగతి ప్రయాణికులకు మెరుగైన ప్రయాణం అందించే ఉద్దేశంతో అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ను భారతీయ రైల్వే నడుపుతోందని అన్నారు.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 11 రైళ్లు అందుబాటులోకి వచ్చాయని,అందులో కొన్ని రైళ్లు తెలుగు రాష్ట్రాల మీదగా ప్రయాణిస్తుండడం ఆనందదాయకమని అన్నారు.అమృత్ భారత్ రైలు బ్రహ్మపూర్ ఉద్నా మధ్య మొత్తం 12 స్టేషన్లలో ఆగుతుందని అందులో ఉత్తరాంధ్రకు చెందిన పలాస,విజయనగరం స్టేషన్లు ఉండడం గర్వకారణమని అన్నారు.కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలు లొడగల కామేశ్వర రావు, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, అంబటి కృష్ణమూర్తి,టంకాల రవిశంకర్ గుప్త, సవర రాంబాబు, బిజెపి నాయకులు పాలవలస వైకుంఠరావు,రామానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన తేనెటీగల ప్రాసెసింగ్ శిక్షణ తరగతులు..



**– తేనెటీగల ప్రాసెసింగ్ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి.**

**: హనీ మిషన్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం**

**చింతపల్లి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** తేనెటీగల ప్రాసెసింగ్ పై నిర్వహించిన శిక్షణ తరగతులు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని హనీ మిషన్ నోడల్ అధికారి సుబ్రమణ్యం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆత్మ నిర్భర్ భారత్ అనే కార్యక్రమం ద్వారా తేనె ప్రాసెసింగ్ యూనిట్ పై హనీ మిషన్ నోడల్ అధికారి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో చింతపల్లి మండలం లోని కప్పల - బెన్నవరం గ్రామంలో ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనైజే షన్ వద్ద నిర్వహించిన పది రోజుల శిక్షణా తరగతులు శనివారం తో ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుబ్రమణ్యం మాట్లాడుతూ తేనెటీగల ప్రాసెసింగ్ పై నిర్వహించిన శిక్షణ తరగ తులు ద్వారా తేనెటీగల పెంపకం, తేనె ఉత్పత్తి, మార్కె టింగ్ సదుపాయాలపై 20 మంది లబ్ధిదారులకు పది రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతో దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.మన్య ప్రాంతం లో ఇటువంటి శిక్షణ తరగతు లు నిర్వహించడం ఈ ప్రాంతీ యులకు ఎంతో ఉపయోగ కరం అన్నారు. సహజ సిద్ధంగా లభించే తేనె సేకరణలో గిరిజనులు పాత పద్ధతులను ఉపయోగించడం ద్వారా తేనెటీగలు కనుమరుగు అయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి శిక్షణల ద్వారా తేనెటీగల సంరక్షణ పట్ల కూడా గిరిజనులకు అవగాహన ఏర్పడు తుంద న్నారు. ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ (కె వి ఐ సి) ద్వారా ఉచితంగా అందిస్తున్న ఈ శిక్షణ తరగతు లను మొదట విడత ప్రారంభిం చిన శిక్షణ తరగతులను లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనై జేషన్ వద్ద, రెండవ విడత ప్రారంభించిన శిక్షణ తరగతు లను నేడు కప్పల బెన్నవరం గ్రామంలో ముగింపు కార్య క్రమం నిర్వహించడం జరిగిందన్నారు. లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనై జేషన్ సహకారంతో ప్రోగ్రాం అధికారి ఎం కిరణ్ కుమార్ పర్యవేక్షణలో శిక్షకుడు ఎల్.ఎన్.రెడ్డి పర్యవేక్షణలో 20 మంది గిరిజనులకు పది రోజుల పాటు ఇచ్చిన శిక్షణ తరగతులు నిర్వహించి నేడు ముగింపు కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. తేనెటీగల పెంపకంలోనూ, తేనె పరిశ్రమ నిర్వహణలో మెల కువలు నేర్పడం లోనూ కె వి ఐ సి ద్వారా అందించే ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని రెండు బృందాలుగా ఒక్కొక్క బృందంలో 20 మంది గిరిజ నులు పది రోజులపాటు శిక్షణ పొందారన్నారు. ఇటువంటి శిక్షణ తరగతులు తేనెటీగల పెంపకానికి, వాటి సంరక్షణకు, తేనె సేకరణకు గిరిజనులకు ఎంతగానో ఉపయోగ పడు తుందన్నారు.ఈ శిక్షణా కార్య క్రమంలో తేనే పెట్టెలు ఎలా పెంచాలి, తేనె ఎలా సేక రించాలి , దానిని ఏ విధంగా మార్కెటింగ్ చేసుకోవాలి అనే దానిపై 20 మంది చొప్పున రెండు గ్రూపులుగా విభజించి ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింద న్నారు. తేనె పెట్టెను లైవ్ ద్వారా తీసుకువచ్చి ఎంపికైన సభ్యులకు ప్రాక్టికల్ గా శిక్షణ ఇవ్వడం ద్వారా పది రోజుల పాటు అందించిన శిక్షణ కార్యక్రమంలో తేనెటీగల పెంపకం పై గిరిజనులు అనేక మెలకువలు నేర్చు కున్నా రన్నారు.ఈ సదవకాశాన్ని రెండు గ్రూపులుగా ఉన్న సుమారు 40 మంది లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోబోతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.. ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించు కునేందుకు లంబసింగి ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ వారు అందించిన సహకారం మరువ లేని దన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు ఎం కిరణ్ కుమార్, జి సత్యనారాయణ, అధిక సంఖ్యలో రైతులు, హనీ మిషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు

# "స్టాప్ డ్రగ్స్ - స్టార్ట్ స్పోర్ట్స్" పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పి

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఏఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపు మేరకు సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 5వరకు" స్టాప్ డ్రగ్స్ - స్టార్ట్ స్పోర్ట్స్ " నినాదంతో మత్తు పదార్ధాల నివారణ కోరుతూ చేపడుతున్న కార్యక్రమ వాల్ పోస్టర్ను శ్రీకాకుళం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కె. వి మహేశ్వర రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొన్న శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బొత్స సంతోష్ పాల్గొన్నారు.



# ఫైర్ ఎస్పైగా "సనపల" బాధ్యతలు స్వీకారం

**ఆమదాలవలస, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస అగ్నిమాపక కేంద్రం అధికారిగా సనపల శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకు కొత్తూరు అగ్నిమాపక కేంద్రంలో డ్రైవరు ఆప రేటర్ గా విధులు నిర్వహించేవారు. పదోన్నతిపై ఆమదాలవలస అగ్నిమాపక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణపై అవగాహన కల్పిస్తానని తెలిపారు. అలాగే ప్రమాదాల సంభవించే సమయంలో వ్యవహరించాల్సిన నియమ నిబంధనలను ప్రజలకు వివరించి చైతన్య పరుస్తానని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును సిబ్బంది అభినందించారు.



# ఐతం లో వైభవంగా దసరా సంబరాలు



**టెక్కలి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఐతం కళాశాలలో దసరా సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణంలో సందడి చేసింది.విద్యార్థులు విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.ముఖ్యంగా మాతృశక్తి రూపాలు, మహిషాసుర మర్ధిని, సత్యం - అసత్యంపై విజయం వంటి ఇతివృత్తాలతో ప్రదర్శించిన నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి.అదేవిధంగా ఉగ్రవాద నిర్మూలన,సైనికుల త్యాగం, దేశభక్తి అంశాలను ప్రతిబింబించే ప్రదర్శనలు హృదయాలను హత్తుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు,కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు మరియు అధ్యాపకులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు.డైరెక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ %-% "ఇలాంటి పండగ సమయాల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వారి సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు ధైర్యం,ఆత్మవిశ్వాసం, దేశభక్తిని పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు.ఈ పండగ కార్యక్రమానికి,కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సోఫాల విభాగంలో అడుగిడిన సెంచురీ మాట్రెసెస్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** భారతదేశంలో నిద్రవిషయంలో ప్రత్యేకత సాధించిన సెంచురీ మాట్రెసెస్ ఇప్పుడుకొత్తగా సెంచురీ సోఫాలతో బెడ్రూంల నుంచి లివింగ్ రూంలలోకికూడా ప్రవేశించింది. వీటిని కంపెనీ బ్రాండ్ అంబాసిడర్ పీవీసింధు హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఇన్నాళ్లూ పరుపులు, దిండ్లకే పరిమితమైన ఈ కంపెనీ ఇప్పుడు కంఫర్ట్ టెక్నాలజీలోకీఅడుగుపెట్టింది. భారతదేశంలో ఫర్నిచర్ మార్కెట్ శరవేగంగా విస్తరిస్తోంది. దీంతోసెంచురీ సంస్థ ఆధునిక డిజైన్లు, కంఫర్ట్ సైన్స్ రెండింటినీమిళితం చేసి ఒక విభిన్నమైన సౌకర్యాన్ని అందించాలని లక్ష్యంగాపెట్టుకుంది. లోపల స్మార్ట్, బయట సాఫ్ట్ అనే సరికొత్త హామీతోసెంచురీ సోఫాలు రంగప్రవేశం చేస్తున్నాయి. ఇందులో 3 సీటర్, 2 సీటర్, సింగిల్ సీటర్, ఇంకా పొడవైన యూనిట్లు కూడాఉన్నాయి. వేర్వేరు ధరల్లో ఇవి అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా సెంచురీ సోఫాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్మలానీ మాట్లాడుతూ, "గత 30 ఏళ్లుగా స్లీప్ కంఫర్ట్‌కుమారుపేరుగా, విశ్వసనీయమైన బ్రాండుగా సెంచురీ ఉంది. మాప్రయాణంలో సోఫాలకు విస్తరించడం మా ప్రయాణంలో చాలాసహజమైన పురోగతి. సోఫాలు అనేవి కేవలం ఫర్నిచర్ కాదు. అవి కుటుంబజీవితానికి, సమగ్ర ఆరోగ్యానికి కేంద్రస్థానం. ఇన్నాళ్లుగా కొన్ని కోట్ల కుటుంబాలకు మా పరుపులతో ఇచ్చినవిశ్వాసం, సౌకర్యం ఇప్పుడూ ఇస్తామని చెప్పడానికి గర్వంగాఉంది" అన్నారు.



# తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి



**మధురవాడ, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి అని విశాఖపట్నంలోని కొమ్మాది లో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎస్ ఎస్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఫెనోమ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాయిరెడ్డి నాంచారయ్య తమ మాతృమూర్తి సూర్యకాంతం స్మృతికి గుర్తుగా బాయిరెడ్డి ఫౌండేషన్, ఫెనోమ్ సంస్థల సిబ్బంది, విద్యార్థులు వెయ్యి పండ్ల జాతి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని కోరారు. జాతీయస్థాయిలో తల్లికి వందనం పేరుతో చాలామంది మొక్కలు నాటుతున్నారు అని పేర్కొన్నారు. ఇది మంచి సాంప్రదాయమని దీనిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితంగా జీవించాలన్నారు. మొక్కలు నాటడమే కాదు దాన్ని పెంచే బాధ్యత కూడా మనదే అని వివరించారు. పక్షులు గూళ్ళు పెట్టుకునే, ఔషధలు అందించే, పండ్లు కాయలు అందించే దేశీయ మొక్కలను విరివిగా పెంచాలని ఆయన కోరారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలనే ఆలోచనతో తమ విద్యాలయంలో కూడా కూరగాయలు పండిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫెనోమ్ సంస్థ ప్రతినిధి పిండి శ్రీనివాస్ మాట్లాడుతూ బాయిరెడ్డి ఫౌండేషన్ నుండి తాము శనివారం జామ, నిమ్మ, సపోటా, రామాఫలం, సీతాఫలం, మామిడి, పనస, కొబ్బరి తదితర మొక్కలు నాటామన్నారు. తమ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాంచారయ్య వాళ్ళ అమ్మ బాయిరెడ్డి సూర్యకాంతం జీవితంలో చాలా సేవలు అందించారని, ఆమె గుర్తు గా తమ ఎండి సైతం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ సెక్రటరీ జె.వి. రత్నం, జవహర్ నవోదయ విద్యాలయం సిబ్బంది, ఫెనోమ్ సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వస్త్ర సంచులు పంపిణీ చేశారు.

# స్టీల్ ప్లాంట్ నిర్వీర్యం కాకుండా కాపాడండి...




**ఉక్కు నగరం, గాజువాక, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఈఓఐ పేరుతో నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, యాజమాన్యం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మరియు స్టీల్ యాజమాన్యానికి తెలియజేయాలని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. శనివారం స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట ఈఓఐ, నక్కపల్లి మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు ప్రజాభిప్రాయ సేకరణకు వ్యతిరేకంగా మరియు ఆపరేషన్ మైన్స్ కేటాయించాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి జె అయోధ్యరామ్ మాట్లాడుతూ ప్యాకేజీ ప్రకటించాం అంటూ ప్రజలను మభ్యపెట్టి మరొకవైపు ఆపరేషన్ లో కాంట్రాక్ట్ జోక్యాన్ని అవకాశం కల్పిస్తూ 46 ఈఓఐ జారీ చేశారన్నారు. సెంటర్ మిషన్ 1,2 మీకు అప్పగిస్తాం, రోజుకు 18 వేల టన్నులు సెంటర్ మాకు ఇవ్వండి అని ఈఓఐ లో పేర్కొన్నారు దీని అర్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇది జరిగితే విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అన్న నినాదం మరుగునపడి విశాఖ ఉక్కు-కాంట్రాక్టర్ల హక్కుగా మారిపోతుందని ఆయన వివరించారు. కనుక ఈఓఐ ని తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని పార్లమెంటులో కేంద్రం ప్రకటించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని ఆయన కోరారు. స్టీల్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ సందర్శనకు విచ్చేసిన స్టీల్ కార్యదర్శి యంత్రాలు పాతబడినాయని, మరమ్మతులు చేపట్టలేదని అయినా మిగిలిన స్టీల్ ప్లాంట్ కంటే విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు మెరుగైన పనితీరు కనబరుస్తున్నారని ఆయన అన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## అక్టోబర్ 03 నుండి జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**విశాఖ సిటీ, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** 69 వ నేషనల్ స్కూల్ గేమ్స్ క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 03 నుండి 30 వరకు స్కూల్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ కుమార్ తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ క్యాలెండర్ అనుసరించి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రీ-షెడ్యూల్ ను డిఇఓ ఈ రోజు విడుదలచేశారు. 56 క్రీడలకు సంబంధించి పోటీలు 2025-26 విద్యా సంవత్సరంలో జరుగుతాయన్నారు. క్రీడల వివరాలు,అర్హత ప్రమాణాలు, పోటీల తేదీలు తెలిపారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో చదువుతున్న క్రీడాకారులు ఈ పోటీలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. పాఠశాల క్రీడల్లో పాల్గొనే విద్యార్థుల కోసం క్రింది వయస్సు వర్గాలుగా విభజించబడతారు. **అండర్-11** :3వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థి , విద్యార్థినులు స్కేటింగ్‌లో పాల్గొనే వారికి 01-01-2015 లేదా ఆ తరువాత జన్మించి ఉండాలి. **అండర్-14** : 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం వరకు చదువుతున్నవారై ఉండాలి. వీరు 01-01-2012 లేదా ఆ తరువాత జన్మించాలి. **అండర్-17** : 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం వరకు చదువుతున్నవారు. 01-01-2009 లేదా ఆ తరువాత జన్మించినవారై ఉండాలి. ఏడు క్రీడలు అనగా కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, చెస్,యోగా,బ్యాడ్మింటన్ లో మండల స్థాయి, డివిజనల్ స్థాయి మరియు జిల్లా స్థాయిలో జరుగుతాయని, మిగిలిన క్రీడలలో జిల్లా స్థాయిలో జరుతాయిని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ కుమార్ తెలిపారు.

# కనక దుర్గా దేవి ని దర్శించుకున్న పల్లా లావణ్య

**పెదగంట్యాడ, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** గాజువాక జోన్ లోని 75 వ వార్డు కండి పిల్లి వీధిలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రులు ఘనముగా జరుగుతున్నాయి. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శనివారం గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపి అద్యక్షులు పల్లా శ్రీనివాస రావు సతీమణి లావణ్య ఐదవ రోజు శ్రీ మహా లక్ష్మీ అవతారములో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితుల ఆశీర్వచనాలతో స్తానిక మహిళల స్వాగత సత్కారాలతో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమములో ఆమెతో పాటు 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి వెంకట రమణా రెడ్డి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ,స్తానిక తెలుగుదేశం నాయకులు కండి పిల్లి రమణ, దొమ్మేటి పెరుమాళ్, పెద్దాడ



సోము నాయుడు, కాకినాడ అప్పల రాజు, దొమ్మేటి సోము నాయుడు,పెద్దలు తమ్మయ్య రెడ్డి,చౌదరి,మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అవంతిలో ఘనంగా దసరా సంబరాలు



**భీమిలి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో దసరా సంబరాలు ఘనంగా నిర్వహించినారు. వివిధ విభాగాలు వారు దేవీపూజను ఘనంగా జరిపి, దుర్గమ్మవారిని దేదీప్యమానంగా పూలమాలలతో అలంకరించి, నైవేద్యములను సమర్పించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి వేషధారణ తోను అలాగే అచ్చమైన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లి విరిసేటట్లుగా వస్త్రాలను దరించి, నృత్యాలను చేసి విద్యార్థులు కేరింతలు చేశారు. కళాశాల ఆవరణలో దేవీ నవరాత్రుల సందర్భంగా రంగోలి, దాండియా, మెహందీ మరియు తెలుగు సాంప్రదాయ కట్టుబాట్లు వంటి కార్యక్రమాలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు దసరా నవరాత్రి ఉత్సవాలు యొక్క ప్రాముఖ్యతను వివరించి వాళ్ళలో సంస్కృతి గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ , ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. సరీఫ్ అలాగే వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గరుడాద్రి కొండపై శరన్నవరాత్రులు సందర్భంగా భక్తురాలు తులాభారం స్వామివారికి సమర్పించారు



**గాజువాక, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఈరోజు 74 వ వార్డు సిద్దేశ్వరం వాస్తవ్యులు గోరుసు రామలక్ష్మి వారి మనవడు పార్థవ రామ్ కు తులాభారం ముక్కు చెల్లించుకున్నారు అనంతరం వారి ఆర్థిక సహాయంతో వచ్చిన భక్తులకు సుమారు 5000 మందికి అన్న ప్రసాద వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. రామలక్ష్మి మాట్లాడుతూ మా కుమార్తె వివాహ సమయంలో స్వామి వారి వద్దకు వచ్చి వివాహం సక్రమంగా జరిపించి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పుట్టిన వారికి తలాభారం సమర్పించుకుంటానని కోరుతున్నాను స్వామివారిని వేడుకున్నాను అలాగే మనవడు పేరున స్వామివారికి తులాభారం సమర్పించాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు పల్లా చిన్న తల్లి, తిప్పల స్వాతి, పెంటకోట రాజు మరియు ఆలయ సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న దేవన్ రెడ్డి

**పెదగంట్యాడ, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** శ్రీ శ్రీ దేవి నవరాత్రి మహోత్సవ సందర్భంగా శనివారం సీతానగరం శివరామకృష్ణ ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్సార్సీపీ గాజువాక నియోజకవర్గ ఇన్చార్జి దేవన్ రెడ్డి పాల్గొని అన్న సమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులి రమణారెడ్డి, బుజ్జి, కమిటీ సభ్యులు కె వంశీకృష్ణ, శ్యాము, యువ, శంకర్, నక్క అప్పలరాజు, ఉదయ్,రవి,సతీషు, నాగేష్,ఎన్నాజీ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఈ నెల 29 ప్రత్యేక వైద్య శిబిరం

## నిపుణుల పర్యవేక్షణలో పిల్లలకు, స్త్రీలకు ఆరోగ్య సేవలు

### – జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హైమవతి



**అనకాపల్లి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎం.పి. సిఎం.రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డి.ఎం. హెచ్.ఓ. ఎం. హైమవతి, డి.సి. హెచ్.ఎస్. శ్రీనివాసరావు ఆద్వర్యంలో ఎన్.టి.ఆర్. ఆసుపత్రి, అనకాపల్లి ఎదురుగా ఉన్న డి.ఎ.సి. ఆవరణంలో ఈ నెల 29 అనగా సోమవారం ఉదయం 09:00 నుంచి సాయంత్రం 04:00 వరకు ఆరోగ్య సేవలు నిర్వహించబడును. ముఖ్యంగా పిల్లలకు, స్త్రీలకు ప్రత్యక శిభిరాలు స్పెషలిస్ట్ ల ద్వారా తనిఖీలు, రక్త పరిక్షలు, బి.పి., షుగర్ పరిక్షలు, ఎన్.సి.డి. స్క్రీనింగ్ అలాగే స్త్రీల గైనిక్ సమస్యలకు స్పెషలిస్ట్ ద్వారా తనిఖీలు చేయబడును. టి.బి.పరిక్షలు, సికెల్ సెల్ అనీమియా తనిఖీలు నిర్వహించబడును. కౌమార దశల బాలికలను కూడా తనిఖి నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా తేలియజేసారు. తనిఖీకి వచ్చిన వారు ఆధార్ కార్డు, ఆభా కార్డ్స్ ను తీసుకొని వస్తే త్వరితగతిన ఆరోగ్య సేవలు పొందాలని వివరించారు.

# నేషనల్ గేమ్స్‌లో తాటి పెల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



**మునగపాక, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థులు నేషనల్ ఫుట్ బాల్ గేమ్స్ కి ఎంపికయ్యారు, ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న, కే మనీషా, ఆర్ వాసవి, స్టేట్ మరియు నేషనల్ గేమ్ లో అనకాపల్లి, విశాఖపట్నం గేములు ఆడి ప్రతిభ కనబరిచారు, దీనికిగాను అక్టోబర్ 5న జరగబోయే జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో జరగబోయే నేషనల్ గేమ్స్ కి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిలు ఎంపీ కావడం పట్ల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, చైర్మన్ జోగు నాయుడు, తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం సోమవరం,ఆవరాజాం ఉమ్మడి సచివాలయం లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమములో భాగముగా మహిళల రక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమము సర్పంచులు చేతులు మీదగ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మాట్లాడితూ మహిళలకు నోట్ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గొంతు క్యాన్సర్ వివిధ వ్యాధులపై అవగాహన కల్పించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు వ్యాధులపై అవగాహన కల్పించి ఉచితంగా మందులు పంపిణీ ఈ కార్య క్రమములో ఉమ్మడి పంచాయితీల సర్పంచులు కోలా నాగమణి అప్పలరాజు, వియ్యపు నానాజీ,కోలా మహేష్ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు,కూటమి నాయకులు, వైద్య సిబ్బంది,మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# హెరిటేజ్ డైరీ పాడి రైతు కుటుంబానికి రెండు లక్షల పంపిణీ చేసిన మేనేజర్ కూండ్రపు శేషు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం రామన్నపాలెం గ్రామంలోహెరిటేజ్ డైరీ పాలు సరఫరా చేస్తున్నా రైతు గత మే నెలలో ధర్మ రెడ్డి శ్రీనివాసరావు రోడ్డు యాక్సిడెంట్ లో మరణించారు ఆ కుటుంబానికి హెరిటేజ్ డైరీ ఇటువంటి ప్రీమియం చెల్లించుకుంటానే ఆ కుటుంబానికి మేనేజర్ కూండ్రపు శేషు (200000) రెండు లక్షల రూపాయలు తన భార్య అయిన ధర్మ రెడ్డి నూక రత్నం నగదు పంపిణీ చేయడం జరిగింది హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతుకు హెరిటేజ్ డైరీ నుండి 50 వేలు నుంచి 5 లక్షల వరకు రుణాలు ఇవ్వబడును పాడి రైతు సహజ మరణానికి 50 వేల రూపాయలు ఇవ్వబడును హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని తెలిపారు అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు(200000 )లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు కార్యక్రమంలో పాల్గొని రైతులందరితో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో డి కిషోర్ డి అప్పలనాయుడు డి ఆర్ రాము ఆర్ డిచిన్న రాము డి రాము పి నర్సింగరావు డి రామనాయుడు మొదలైన రైతులు పాల్గొన్నారు.

# అన్న సమారాధనకు ఆర్థిక సాయం



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** స్థానిక ఎం వి ఆర్ కార్యాలయం శనివారం శ్రీ శక్తి పీఠం వారికి అనసమరాధన కార్యక్రమానికి 5000 రూపాయలు ఎం.వి.ఆర్ తనయుడు ముత్యాల రాజేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా సాయి గణపతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ విస్మరించిన వైద్య సిబ్బందిపై ఫిర్యాదు

## ఎంపీటీసీ సూర్యనారాయణ



**రావికమతం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో గుడ్డిప లో శనివారం నిర్వహించిన స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరానికి తనను ఆహ్వానించలేదని గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పరిధిలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సర్పంచ్ ను ఆహ్వానించి, తనకు కనీసం సమాచారం ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రోటోకాల్ పాటించని వైద్య సిబ్బందిపై జిల్లా కలెక్టర్ కు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# దుప్పితూరులో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్.**.మహిళలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని మాజీ సర్పంచ్ ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు అన్నారు. శనివారం దుప్పితూరులో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అంతకుముందు స్త్రీల ఆరోగ్యం పట్ల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు జరిపారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు,ఏఎన్ఎం,ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రులు

- శ్రీ బాలాజీ అలంకరణ లో కన్యకాపరమేశ్వరి అమ్మవారు
- మహిళా భక్తులచే కోటి కుంకుమార్చన
- బాలాలయంలో అమ్మవారికి భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం

**విశాఖపట్నం, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న 148 సంవత్సరాల చరిత్ర కలిగిన కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆరవవ రోజైన శనివారం అమ్మవారు శ్రీబాలాజీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయంలో తెల్లవారుఝామున మూలవిరాట్ కు పాలు, పెరుగు, గంధం, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యములు మరియు వివిధ రకాల పండ్ల రసములతో కలిసి మొత్తం108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా శ్రీబాలాజీ రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు శ్రీయుతులు పూసర్ల సురేష్ కుమార్, సుగ్గుశివ, కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. విశాఖ నగరం వన్ టౌన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణలో భాగంగా దేవాలయానికి సంబంధించిన ముఖద్వారం, ధ్వజస్తంభం, నవగ్రహ మండపం పూర్తిగా కోల్పోయిన సందర్భంలో దేవాలయం పునర్నిర్మించవలసి ఉంటుందని, ఆ కారణంగా బాలాలయం క్రొత్తగా నిర్మించి అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు, భక్తులచే స్వయంగా క్షిరాభిషేకం నిర్వహించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ప్రత్యక్షంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలతో పాటు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు ముందుగా నమోదు చేసుకున్న భక్తుల పేరిట



పూజాదికాలు నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. దేవాలయ మండపంలో ఆస్థాన పురోహితులు శ్రీ ఆర్ బి బి కుమార్ శర్మ గారి నేతృత్వంలో ఐదవరోజు సుమారు 350 మంది మహిళలచే ఉదయం మరియు సాయంత్రం విడతల వారీగా కోటి కుంకుమార్చన నిహించినట్లు తెలిపారు. దేవాలయ మహిళా కమిటి సభ్యులు కుంకుమపూజల నిర్వహణలో సేవలందించారని ఉత్సవ కమిటి చైర్మెన్ కంకటాల సతీష్ తెలిపారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన సంఘ కోశాధికారి శ్రీ దోమ వెంకట బాలాజీ కుమార్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన వాసవి కనకదుర్గాదేవికి ప్రత్యేక కుంకుమ పూజలు, హెూమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నాట్యదీపిక కూచిపూడి అకాడమీ వారి శ్రీమతి ఇంద్రాణి రెడ్డి వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమం కడురమ్యంగా నిర్వహించారు. ఆదివారం నాడు కన్యకాపరమేశ్వరి అమ్మవారుని త్రిశక్తిదేవి రూపంలో అలంకరణ జేస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

# వన్ టౌన్ లో సెల్ టవర్ రగడ..

- గతంలో పలుమార్లు టవర్ ఏర్పాటును అడ్డుకున్న ప్రజలు
- కార్పొరేటర్ అధ్యయన యాత్ర సమయంలో టవర్ ఏర్పాటు..
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహచారి



**విశాఖపట్నం, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** వన్ టౌన్ గోషా ఆసుపత్రి సమీపంలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు వివాదాస్పదమైంది. గత కొంతకాలంగా సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానిక ప్రజలు కూటమి శ్రేణులు అడ్డుకుంటూ వచ్చారు. ప్రధానంగా కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, ఆమె భర్త , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గోడి నరసింహ చారి ఆధ్వర్యంలో గత కొంతకాలంగా టవర్ నిర్మాణాన్ని అడ్డుకుంటూ వచ్చారు. అయితే ఇటీవల వారు జీవీఎంసీ చేపట్టిన అధ్యయన యాత్రకు వెళ్లారు. ఈ నేపథ్యంలోనే టవర్ నిర్మాణం చాలావరకు పూర్తి చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక 38వ వార్డు టిడిపి అధ్యక్షుడు మజ్జి త్రినాథ్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నాలుగు రోజుల క్రితం వెళ్లి పరిశీలించారు. అయితే అప్పటికే కొంత నిర్మాణం పూర్తి కావడంతో అక్కడితో ఆపివేసి వాటిని తొలగించాలని భవన యజమానికి సూచించారు. అయితే అందుకు అంగీకరించిన భవన యజమాని అ దిశగా తొలగించకపోవడంతో అధ్యయన యాత్ర నుంచి తిరిగి వచ్చిన గోడి నరసింహచారి ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టవర్ ఏర్పాటు చేసిన భవనం వద్దకు చేరుకొని ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు టవర్ నిర్మాణాలను తొలగించకపోవడం లో ఆంతర్యం ఏమిటంటూ మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇటువంటి టవర్లు నివాస ప్రాంతంలో ఉండడం ఏ మాత్రం తగదు అన్నారు. పక్కనే గోషా ఆసుపత్రి ఉందని, సెల్ఫోన్ టవర్ నుంచి వచ్చిన రేడియేషన్ ప్రభావం పసికందులపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో టవర్ ఏర్పాటు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం సెల్ టవర్ నిర్మాణం ఆపివేయాలని జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతి పత్రాన్ని కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహచారి సమర్పించారు. గత కొంతకాలంగా టవర్ నిర్మాణాన్ని అడ్డుకోవడం జరిగిందని... సదర్ బిల్డింగ్ ఓనర్ కూడా వారం రోజుల్లో తొలగిస్తామని చెప్పడం జరిగిందని.. అయితే రోజులు గడుస్తున్న ఆదిశగా ఎటువంటి తొలగింపు చేయకపోవడం కారణంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్టు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 38వ వార్డు అధ్యక్షుడు మజ్జి త్రినాథ్, జనసేన నాయకులు మంచి పల్లి సత్యనారాయణ, ధనాలకోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ ఆకస్మిక పర్యటన



**గాజువాక, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు లో జీవీఎంసీ ప్రధాన కమీషనర్ కేతన్ గార్గ్ శనివారం ఉదయం ఆకస్మికంగా పర్యటించారు. వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం తో కలిసి వార్డు శివారు సిద్దార్థ్ నగర్ లో ఉన్న 12%ఎశ్రీఌ% ట్రీట్మెంట్ ప్లాంట్ ని పరిశీలించారు. నీటి సుద్ది మరియు మంచి నీరు పంపిణి పై ఉన్న సమస్యలు పరిశీలించారు. మోటార్లు పనితీరు పై ఆరా తీశారు. పంపు హౌస్ అభివృద్ధి పనులు మరియు మరమ్మత్తులు కోసం అడిగి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాద్రి నాయుడు, ఈఈ వార్డ్స్ రాయల్ బాబు, ఈఈ వాటర్ సప్లై శ్రీనివాస్ రావు, డి ఈ శ్రీనివాసరావు, ఏ ఈ కేదర్నాధ్,ఏ ఈ మహాలక్ష్మి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గా దేవికి పట్టు వస్త్రాలు సమర్పణ



**విశాఖపట్నం, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ వారికి కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలను అందజేశారు. దుర్గ అమ్మవారి నవరాత్రి మహొత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారికి పట్టు వస్త్రాలను కనకమహాలక్ష్మి దేవస్థాన అధికారులు తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో కనకమహాలక్ష్మి దేవస్థానం ఈవో కే శోభారాణి, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలమలశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 9 వ వార్డు లో మహా అన్నదానం

**- ఇంచార్జ్ బుదుమూరి గోవింద్**



**ఆరిలోవ, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ, అన్న కాంటీన్ పక్కన దుర్గ దేవి అమ్మవారి నవరాత్రి మహొత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కుంకుమ పూజా లు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆహ్వానం మేరకు 9వ వార్డు టిడిపి ఇన్చార్ బుడుమూరి గోవింద్ పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. 100 మంది పైగా మహిళలు కుంకుమ పూజ లో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ఒమ్మి రాజు, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, సంతోష్,అనంత్, సురేష్, వినయ్, శంకర్, సూరిబాబు, చాగంటి లక్ష్మి, నక్కని శ్రీను, ముద్దాడ రాంబాబు, కిషోర్, మహేష్, మౌళి, నక్కని శివ, దిలీప్, దుర్గదేవి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక తెలుగు యువత కమిటీ ఏర్పాటు



**గాజువాక, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** తెలుగు యువత గాజువాక నియోజకవర్గ కమిటీ 18 మందితో ఏర్పాటైంది.ఈ మేరకు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు వివరాలు వెల్లడించారు.అధ్యక్షుడుగా మానాపురం గణపతిరావు,ప్రధాన కార్యదర్శిగా వియ్యపు నరేష్,ఉపాధ్యక్షులుగా తుంపాల రమేష్,టేకేటి అప్పలరాజు,కంచిపాటి అప్పలరాజు,సోంపల్లి లోకేష్ చౌదరితో పాటు మరో 12 మందికి కమిటీలో స్థానం కల్పించినట్లు తెలిపారు.పార్టీలో భాగమైన తెలుగు యువత సమర్ధవంతంగా పని చేస్తూ అందరికీ ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు.యువత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కమిటీ పనిచేస్తూ పార్టీలో ప్రత్యేక స్థానాన్ని పొందాలని కోరారు.రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు,సూచనలకు పనిచేస్తూ ముందుకు వెళతామని అధ్యక్షుడు గణపతిరావు తెలిపారు.వార్డుల వారీగా పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఈశ్వరరావు, మహేష్, భార్గవ్,సాయి వర్మ,నక్కా గంగరాజు,నాగేశ్వరరావు,సురేష్,ఆనంద్ స్వరూప్, వివేక్ చంద్ర,దయాకర్,మురళీ మోహన్ గుప్తా,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## అసెంట్ స్కూల్‌లో 16వ జాతీయ జూనియర్ చౌక్ బాల్ ఛాంపియన్‌షిప్ సందడి



**ఆనందపురం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆనందపురం అసెంట్ స్కూల్‌లో జరుగుతున్న 16వ జాతీయ జూనియర్ చౌక్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశం నలుమూలల నుంచి బాయ్స్ 16 టీంలు, గర్ల్స్ 10 టీంలు పాల్గొన్నాయి. ఆటగాళ్లకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఇండియన్ క్రికెటర్ కె.ఎస్. భరత్ హాజరై, ఇలాంటి మారుమూల ప్రాంతంలో జాతీయ స్థాయి టోర్నమెంట్ నిర్వహించినందుకు స్కూల్ యాజమాన్యాన్ని, కోచ్‌లను అభినందించారు. యువతకు ఇలాంటి క్రీడా అవకాశాలు ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు.స్కూల్ ప్రిన్సిపాల్ శంకర్రావు మాట్లాడుతూ లీగ్ దశలో 42 టీంలు పోటీపడగా, రాత్రికి క్వార్టర్ ఫైనల్స్ పూర్తయినట్లు తెలిపారు. రేపు సెమీఫైనల్స్, ఫైనల్స్ ముగిసిన తరువాత మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రధాన అతిథిగా హాజరై సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తారని చెప్పారు.ఈ కార్యక్రమానికి సహకరించిన స్థానిక నాయకులు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ గ్రాండ్ సక్సెస్

**- రేస్ ఈవెంట్ సంస్థను అభినందించిన జిల్లా కలెక్టర్**

**- నిర్వాహకుడు దాడి రవి కుమార్ ను సన్మానించి ,సత్కరించిన హరేందర్ ప్రసాద్**

**విశాఖపట్నం, సెప్టెంబరు 27, మేజర్‌న్యూస్:** టూరిజం శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ ఈవెంట్ ను గ్రాండ్ సక్సెస్ చేసినందుకుగాను రేస్ ఎంటర్టైన్మెంట్స్ సంస్థకు విశాఖ జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శనివారం ఉదయం సిరిపురం జంక్షన్ లో గల ఉడా చిల్డ్రన్స్ ఏరియాలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకల్లో భాగంగా రేస్ ఈవెంట్ మేనేజర్ దాడి రవికుమార్ ను సన్మానించి సత్కరించారు. ఈనెల 5, 6 ,7 తేదీలలో మూడు రోజులు పాటు సాగర తీరాన గల ఎంజీఎం పార్కులో జరిగిన ఈ వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ ను అత్యంత విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, అత్యద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి విశాఖ వాసులను అలరింపజేసినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగదీష్, జిల్లా టూరిజం ఆఫీసర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.



సూర్య

ఆదివారం 28 సెప్టెంబర్ 2025

# మండల పరిషత్ శుభ్రం చేసిన ఉద్యోగులు



**రావికమతం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిషత్ ఉద్యోగులు మండల పరిషత్ కార్యాలయంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. వాస్తవానికి సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యలు చేయాలని కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛభారత్ మిషన్ పేర్కొంటుంది. అయితే గడచిన పది రోజులుగా మండలంలో ప్రభుత్వ అధికారులు, అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు మాత్రమే సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. శనివారం మండల పరిషత్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎండిఓ మహేష్, రావికమతం పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ప్రాంగణంలో ఎనిమిది జాయింట్ కమిటీల తొలి సమావేశం



**నర్సీపట్నం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో శనివారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సారథ్యంలో శాసన మండలి చైర్మన్ కొయ్య మోషన్ రాజు , ఎనిమిది జాయింట్ కమిటీల తొలి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఈ కమిటీలు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు జిల్లాలలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని చర్చించి పరిష్కార మార్గాలను సూచించాలని చెప్పారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటనలు చేపట్టాలని తెలిపారు. ఈ కమిటీ వ్యవస్థ అనేది చట్టసభలకు ఒక ఆయువుపట్టు లాంటిదన్నారు. అసెంబ్లీ సభాసమావేశాలు సంవత్సరం పొడవునా జరపటం సాధ్యం కాని పని అని, ఈ కమిటీలు సభ పనిభారాన్ని పంచుకుంటాయన్నారు. ఈ కమిటీలు సంవత్సరం పొడవునా పనిచేస్తాయని, ఈ కమిటీలన్నీ శాసనసభ మరియు మండలి లోని ప్రాతినిధ్యాన్ని ప్రతిబింబిస్తూ ప్రభుత్వ పాలనను సమీక్షించి ప్రజలకు న్యాయం జరిగేలా చేయడంలో కీలకంగా ఉంటాయని అన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు వంటి వర్గాల సంక్షేమానికి మనం తీసుకొనే చర్యలు నైతిక బాధ్యత మాత్రమే కాదు రాజ్యాంగబద్ధమైన విధి అని పేర్కొన్నారు. అదేవిధంగా వెనుకబడిన, అసూచిత, మైనారిటీ వర్గాల అభివృద్ధిలో మరియు వీరి సమస్యలు పరిష్కరించటంలో ఈ కమిటీల ప్రాధాన్యత అపారమైనదని అన్నారు. కమిటీల ఏర్పాటుతో ప్రజల సమస్యలు మరింత సమర్థవంతంగా చర్చించబడతాయని, ప్రజాస్వామ్య స్థిరత్వానికి తోడ్పడతాయని స్పీకర్ అన్నారు.

## మెయిన్ పరీక్షల కోసం ఉచిత

# వసతి సౌకర్యంతో కూడిన శిక్షణ కార్యక్రమం

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** మెయిన్ సరీక్షల కోసం ఉచిత వసతి సౌకర్యంతో కూడిన శిక్షణ కార్యక్రమం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఇంచార్జి జిల్లా కోఆర్డినేటర్ ఎన్. రామకృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేము శాఖ పరిధిలోని డా.బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఐ బి పి ఎస్ లో క్లర్క్ ప్రొబేషనరీ ఆఫీసర్కు , ఆర్ ఆర్ బి లో ఆఫీసర్ స్కేల్ II & III, ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలకు , ఎస్ ఎస్ సి (SSC) లో సి జి ఎల్ టియర్-11 వంటి పోటీ పరీక్షల టైర్ -II లేదా మెయిన్ సరీక్షల కోసం ఉచిత నసతి సౌకర్యంతో కూడిన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుచున్నదని అయన తెలిపారు.

దరఖాస్తు చేసుకొనుటకు అర్హతలు అభ్యర్థులు తప్పనిసరిగా గ్రాడ్యుయేట్ డిగ్రీ కలిగి ఉండాలని, సంబంధిత పరీక్షల టైర్-I/ప్రిలిమినరీ పరీక్ష రాసి ఉండాలని(ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారు కూడా అర్హులు), కుటుంబ వార్షికాదాయం 6,00,000 లోపు ఉండాలి (ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు).

ఉచిత వసతి సౌకర్యంతో కూడిన రెసిడెన్షియల్ శిక్షణ 60 రోజులు పాటు తిరుపతి మరియు విశాఖపట్నం స్టడీ సర్కిల్స్ నందు ప్రతి కేంద్రం లో 80 మంది చొప్పున మ్యాథమెటికల్ ఎబిలిటీస్, రీజనింగ్ (వర్బల్ నాన్ వర్బల్), ఇంగ్లీష్ కమ్యూనికేషన్, డెస్క్రిప్టివ్ ఇంగ్లీష్ ఐబీపీఎస్ వపి వోమెయిన్స్ మాత్రమే), జనరల్ అవేర్నెస్, కంప్యూటర్ ప్రొఫిషెన్సీ స్టాటిస్టిక్స్ ఎకానమిక్స్ డాటా ఇంటర్ప్రిటేషన్ సబ్జెక్టులలో కోచింగ్ అందించటం జరుగుతుందన్నారు. దరఖాస్తులు ఆన్లైన్ లో సెప్టెంబర్ 24వ తేది నుండి అక్టోబర్ 10వ తేది వరకు స్వీకరించడం జరుగుతుందని, స్క్రీనింగ్ టెస్ట్ అక్టోబర్ 12 తేదిన నిర్వహించి, శిక్షణ అక్టోబర్ 22వ తేది నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ కుల, ఆదాయం, విద్యార్హత సర్టిఫికెట్లు, ఫోటో, టియర్-1 పరీక్ష వివరాలతో కూడిన దరఖాస్తులను https://apstdc.apcfss.in నందు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు. సందేహాల నివృత్తికి డా.బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్, జిల్లా కోఆర్డినేటర్, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ అనకాపల్లి కార్యాలయాన్ని లేదా మొబైల్ 9440280275 / 7995562114 లకు సంప్రదించవచ్చునని తెలిపారు.

## అణగారిన కులాలను ఆదుకోండి...

**- శాసనసభలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..**



**నరసన్నపేట, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన అణగారిన కులానికి చెందిన ఏనేటి కొండ కులం గతంలో ఎస్టీ జాబితాలో ఉండేదని, తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన పొరపాటు వల్ల వారికి ఇప్పటికీ ఎస్టి కుల ధ్రువీకరణ మంజూరు కావడం లేదని, పేద కొండ జాతి కులానికి చెందిన వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శాసనసభలో శనివారం విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం జిల్లాకే పరిమితమైన మరో కులం పొందర కూరాకుల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే వీరికి కుల ధ్రువీకరణలో ఉన్న ఇబ్బందులను తొలగించి బీసీ కుల ధ్రువీకరణ మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీవనోపాధికై పలు ప్రాంతాలకు ఇప్పటికే వలస బాట పట్టిన వీరు సామాజికముగా అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని, వీరికి ప్రభుత్వం పెద్ద మనసుతో బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరారు..

# పురపాలక సంఘం అభివృద్దే అయ్యన్న ధ్యేయం

**- స్పీకర్ కు అన్ని వార్డులు సమానమే**

**: కౌన్సిలర్ చింతకాయల పద్మావతి**



**నర్సీపట్నం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘం సమావేశ మందిరంలో శనివారం జరిగిన మున్సిపల్ సాధారణ

సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో చింతకాయల పద్మావతి మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 18 నెలలలోనే 21 కోట్ల రూపాయలు పురపాలక సంఘానికి అభివృద్ధికి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆమె అన్నారు. త్వరలో ఇంకా నిధులు తీసుకొస్తున్నారని గత చరిత్రలో ఎప్పుడు కనివిని ఎరగని రీతిలో పురపాలక సంఘం అభివృద్ధి పథంలో నడుస్తుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు అన్ని వార్డులు సమానమేనని ఆమె అన్నారు. వార్డు కౌన్సిలర్లు అడగకముందే అభివృద్ధి చేస్తున్నామని ఇంకా ఏమైనా



పనులు చేయవలసి వస్తే తెలియజేస్తే ఖచ్చితంగా అభివృద్ధికి సహకరిస్తామని పద్మావతి అన్నారు. 18 వ వార్డు కౌన్సిలర్ శెట్టి విజయంబ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కౌన్సిలర్లకు విలువ లేకుండా పోయిందని కమిషనర్ కాంట్రాక్టులు కుమ్మక్కై పనులు చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన కౌన్సిలర్లకు కనీసం మాటవరసకు కూడా ఏమీ తెలియపరచట్లేదు అని మున్సిపల్ అధికారులపై ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ వార్డుల్లో చెత్త సమస్య పెరిగిపోయిందని కుక్కలు బెడద పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శానిటరీ ఇన్స్పెక్టర్ను నిలదీశారు. టిడిపి కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు అభివృద్ధిపై మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు పురపాలక సంఘం అభివృద్ధికి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తూ నిధులు తీసుకురావడంలో అద్భుతంగా పనిచేస్తున్నారని ఆయనకు అన్ని వార్డులు సమానమే అని అన్నారు. ఎక్కడ వివక్ష చూపలేదని తెలిపారు. జనసేన కౌన్సిలర్ సౌజన్య మాట్లాడుతూ పురపాలక సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని కమిషనర్ పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్లు కమిషనర్ సురేంద్ర ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని కౌన్సిలర్లకు ఏ విషయం తెలియజేలేదని పలువురు కౌన్సిలర్లు ఆవేదన చెందారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు




**పద్మనాభం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాకాలంలో ఎక్కువగా ఈ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రేవిడిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని కావున అందరూ కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే చికిత్స చేయించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతులందరూ కూడా సెప్టెంబర్ 30 లోపు ఈ క్రాప్ ద్వారా పంట నమోదు చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎంతో అవసరమైన ట్రాక్టర్ మరియు వాటి యొక్క విడిభాగాలపై జీఎస్టీని 12% నుండి 5%వరకు తగ్గించడం జరిగిందని, ఈ అవకాశాన్ని రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఈ సమావేశంలో గతంలో ఎంపీడీవో గా పనిచేసినటువంటి ఎం విజయ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేసినటువంటి మీనా కుమారి ఇద్దరూ కూడా ప్రమోషన్ మీద వెళ్లడంతో, ఈరోజు వారిరువురిని ఈ సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వి నగేష్, పరిపాలన అధికారి జి జయ ఉమా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్మినా రామస్వామి నాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నవ్య ఆధ్వర్యంలో ఉచిత బి ఎం డి పరీక్షలు

## ప్రారంభించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ అధికారి గోపాలరావు



**నర్సీపట్నం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లయన్స్ క్లబ్ నవ్య ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర హాస్పిటల్ లో ఎముకల పటుత్వ (బి ఎం డి) పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ప్రముఖ వైద్యులు అధికారి గోపాలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వలన మన ఆరోగ్యం బలహీన పడుతుందని, ముఖ్యంగా ఎముకల బలహీన పడడం వలన త్వరగా విరిగి పోవుటకు అవకాశం ఉందన్నారు. ఎముకల పటుత్వాన్ని బిఎండి పరీక్ష ద్వారా తెలుసుకోవడం వలన ముందుగా మేల్కొని ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవడం ద్వారా, ముఖ్యంగా నువ్వులు , పాలకూర, పాలు ,గుడ్లు తదితర కాల్షియం ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఈ సమస్య నుండి బయటపడవచ్చు అన్నారు. ఇటువంటి ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించిన లయన్స్ క్లబ్ నవ్య వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక లయన్స్ క్లబ్ నవ్య అధ్యక్షులు కర్రి రామ్ గోపాల్, సెక్రెటరీ బేతిరెడ్డి విజయకుమార్, ట్రెజరర్ నక్కా సుధీర్ బాబు, క్లబ్ సీనియర్ సభ్యులు వెలగా నారాయణరావు, వికాస్ సతీష్ , గొలుసు శ్రీనివాసరావు , కాకర్ల శివ సత్యనారాయణ , సీరం. కిరణ్ కుమార్, కట్టమూరి నరేష్, ఎం డి పి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన 20 దళిత కుటుంబాలు



**నర్సీపట్నం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** నాతవరం మండలం లింగంపేట పంచాయతీ బుచ్చంపేట గ్రామానికి చెందిన బొడ్డు శేఖర్ ఆధ్వర్యంలో దళితవాడకు చెందిన 20 దళిత కుటుంబాలు జనసేన పార్టీలో శనివారం చేరాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర వీరందరికీ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ ఉండాలని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన వారికి గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, మండల పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, వర్రే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# "అవినీతి రహిత సమాజం కోసం నేను సైతం "

## - విద్యార్థులు,ఉద్యోగులకు అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలి - సీపీ..శంఖబ్రత బాగ్చీ







**విశాఖపట్నం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** అవినీతి రహిత సమాజం కోసం విజిలెన్స్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సెయింట్ ఆన్స్ ఉమెన్స్ కాలేజీ వారి ఆహ్వానం మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ముఖ్య అతిథిగా హజరైరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ ఉమెన్స్ కాలేజీ లో చదువుచున్న విద్యార్థినిలకు మరియు ఉద్యోగులకు అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలని దానికి సంబంధించి ప్రతి ఒక్కరూ తనకు తానుగా నిజాయితీతో మెలుగుతూ తమ చుట్టూ ఉన్న అవినీతి అధికారుల గురించి సంబంధిత శాఖలకు సమాచారం ఇచ్చి తద్వారా దేశాభివృద్ధికి పాటు పడాలని అన్నారు.చిన్నతనం నుండే క్రమశిక్షణ తో చదువుకుంటే దేశ అభివృద్ధి కి బాటవేస్తామని తెలిపారు.నేను చాలా కష్టపడి చదువుకొని ఒక డాక్టరు అయ్యాను అప్పుడు ప్రజలకు సేవలదించను.. మరెంత ప్రజలకు సేవలు అందించాలని ఇండియన్ పోలీసు సర్వీస్ కు వచ్చామని విద్యార్థులకు చెప్పారు.ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన తో మేల్కొవాలని హితువు పలికారు.ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ ఉమెన్స్ కాలేజీ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గున్నారు.

# పశు సంవర్ధక శాఖ డిఆర్డిఏ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం



**పరవాడ, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో పశు సంవర్ధక శాఖ పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ మరియు వెలుగు డి ఆర్ డి ఎ శాఖ సంయుక్త సమావేశం నిర్వహించారు.పరవాడ మండలంలోని పశుసంవర్ధక శాఖ, వెలుగు-డి ఆర్ డి ఎ శాఖ, గ్రామ సంస్థ సహాయకులు వివోఏ లు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మరియు ఎఫ్ పి ఓ ప్రతినిధులు సమక్షంలో కన్వర్జెన్స్ సమావేశంలో డా.రామకృష్ణ కీర్తి మాట్లాడుతూ ఒక్క పాడి పశు వుతో జీవనోపాధి సాగిస్తున్న రైతులకు రెండవ పశువు కొనుగోలు పై అవగాహన కల్పించారు. పాల ఉత్పత్తి నిరంతరంగా కొనసాగించేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులు రెండవ పాడి పశువును కొనుగోలు చేయడాన్ని ప్రోత్సహిస్తోంది అని దీని ద్వారా రైతుల ఆదాయం మరింత పెరిగి, వారి జీవన స్థాయిలో మరింత ఎదుగుదలను మెరుగుదల వస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం పశు సంవర్ధక శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్న 4 నెలల వయసు పైబడిన అన్ని పశువులకు వాక్సినేషన్ కార్యక్రమం సెప్టెంబరు నెల 15వ తారీఖు నుండి అక్టోబర్ నెల 30వ తారీఖు వరకు జరుగుతున్నది అని మండలంలోని పాడి రైతులందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవలసినది గా డా.రామకృష్ణ కీర్తి విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశానికి వాడచీపురుపల్లి వెటర్నరీ డాక్టర్ సురేష్ కుమార్ , లంకలపాలెం వెటర్నరీ డాక్టర్ డా .అనూష, పశుసంవర్ధక శాఖ సిబ్బంది,సహాయకులు, వెలుగు శాఖ ఏపీఎం రంగారావు మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు.

# గుడ్డిప లో స్వస్థ నారి - స్వశక్తి పరివార్ వైద్య శిబిరం



**రావికమతం, సెప్టెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో గుడ్డిప గ్రామంలో శనివారం స్వస్థనారి - స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్యం శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన రోగులకు వైద్య సహాయం అందజేశారు. సర్పంచ్ గణేశ్వరావు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వివిధ రకాల రోగాలు ప్రభలే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించడం ఆహ్వానించ తగినదే అన్నారు.